



తెలుగు జాతీయ దినపత్రిక


# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 296 పేజీలు : 10+4 వెల : 8.00






శనివారం బెంగళూరులో తేజస్ యుద్ధవిమానంలో విహరించిన ప్రధాని మోడీ

# తేజస్ యుద్ధ విమానంలో ప్రధాని

**బెంగళూరు,నవంబరు 25:** బెంగుళూరులో ప్రధాని నరేంద్ర మోడీ ఇవాళ తేజస్ యుద్ధ విమానంలో విహరించారు. బెంగుళూరులో హెచ్ఏఎల్ సెంటర్‌కు ఇవాళ ప్రధాని వెళ్లారు. అక్కడ తయారీ అవుతున్న యుద్ధ విమానాలు, హెలీకాప్టర్ల గురించి తెలుసుకున్నారు. తేజస్‌తయారీకేంద్రాన్ని కూడా అయన విజిట్ చేశారు.పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో డెవలప్ చేసిన తేజస్‌లో ఆయన ట్రిప్ వేశారు. బెంగళూరులో ఉన్న హెచ్ఎఎల్ కంపెనీని ఆయన విజిట్ చేశారు.
రకరకాల ఫైటర్ జెట్ల తయారీ గురించి తెలుసుకున్నారు.యుద్ధ విమానాల ఉత్పత్తి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తేజస్ తయారీ గురించి కూడా తెలుసుకున్నారు. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ .. తేజస్ యుద్ధ విమానాలను తయారు చేస్తున్నది. లైట్ కంబాట్ వాటికి గుర్తింపు ఉన్నది. అమెరికాకు చెందిన జీఈ ఏరోస్పేస్ సంస్థతో హిందూసాన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది తేజస్ విమానాలకు చెందిన మాక్3 ఇంజిన్లను హెచ్ఏఎల్ ఉత్పత్తి ఒప్పందం కుదుర్చుకున్నది తేజస్ వినాలకు చెందిన మాక్-3 ఇంజిన్లను హెచ్ఏఎల్ ఉత్పత్తి చేస్తోంది. తేజస్ యుద్ధ విమానంలో సక్సెస్ ఫుల్‌గా ఎగిరినట్లు ప్రధాని మోడీ తెలిపారు.

# ఐటి దాడుల కలకలం

≫ ఎత్తున పత్రాలను ఐటి అధికారులు జప్తు చేశారు. కోహినూర్ గ్రూప్‌తో పాటు కింగ్స్ గ్రూపు అధిపతి షా నవాజ్ ఇంటితో పాటు కార్యాలయాలలోనూ ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. కింగ్స్ గ్రూప్ సంస్థకు చెందిన లావాదేవీల కు సంబంధించిన పత్రాలను కూడా ఐటి అ ధికారులు జప్తు చేశారు. ఐటి అధికారుల సోదాల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా వుండేందుకు పోలీసులు బందోబసు చేబట్టారు.

**మంత్రి మల్లారెడ్డి, తాండూరు ఎంఎల్ఎ రోహిత్ రెడ్డి ఇంట్లోనూ ఐటి సోదాలు**

ఇదిలావుండగా రాష్ట్రంలో వరుసగా సోదాలు నిర్వహిస్తున్న ఐటి అధికారులు శనివారం నాడు మంత్రి మల్లారెడ్డితో పాటు తాండూరు ఎంఎల్ఏ పైలట్ రోహిత్ రెడ్డిల ఇళ్లు, కార్యాలయాలపైనా దాడులు నిర్వహించారు. ఆరు నెలల క్రితం మంత్రి మల్లారెడ్డి ఇంటితో పాటు ఆయనకు చెందిన విద్యా సంస్థలపైనా ఐటి అధికారులు కొన్ని రోజుల పాటు సోదాలు నిర్వహించి పెద్ద ఎత్తున పత్రాలను జప్తు చేయడం తెలిసిందే. అప్పట్లో మల్లారెడ్డితో పాటు ఆయన కుటుంబీకులను కూడా ఐటి అధికారులు వి చారించారు. అప్పటి దాడుల వ్యవహారం ఇంకా ముగియక ముందే మరోసారి తాజాగా దాడులు కలకలం రేపాయి.

# 'స్కాము'ల పార్టీలు మళ్లీ వద్దు

≫ గిరిజన వర్సిటీ హామీలను కేంద్రం నెరవేర్చిందని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం రాగానే బీసీ వ్యక్తిని సిఎం చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రివర్గంలో బిసిలకు అత్యధికంగా మంత్రి పదవులకు ఇచ్చామని చెప్పారు. దళిత వ్యక్తిని సిఎం చేస్తానన్న కెసిఆర్... హామీ ఏమైందని ప్రధాని మోడీ ప్రశ్నించారు. బిసి,దళితులకు బిఆర్ఎస్,కాంగ్రెస్‌లు ఏమీ చేయలేదని విమర్శించారు. తెలంగాణలో మాదిగ సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందని, మాదిగల వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉందని, మాదిగల వర్గీకరణ కోసం కమిటీ వేశామన్నారు. ప్రాజెక్టుల పేరుతో బిఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని, బిఆర్ఎస్ నేతలకు డబ్బు కావాలంటే కొత్తగా ప్రాజెక్టులు నిర్మిస్తారని వ్యాఖ్యానించారు. రైతులకు అదనపు ఆదాయం వచేనచలా బిజెపి కృషి చేస్తోందని, రైతులకు రూ.300కే యూరియా బస్తా సరఫరా చేస్తున్నామని మోడీ ప్రేర్కొన్నారు. తెలంగాణలో యువత వ్యతిరేక ప్రభుత్వం వచ్చినందుకు బాధ పడుతున్నామని, ఏళ్ల తరబడి టిఎస్‌పిఎస్సీ ఉద్యోగులకు సిద్ధమవుతున్న యువతను బిఆర్ఎస్ సర్కార్ మోసం చేసిందని ఆరోపించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్,బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ నిరాశ నిస్పృహల్లో ఉన్నారని, నిరాశ నిస్పృహల్లో ఉన్నందునే రెండు చోట్ల పోటీ చేస్తున్నారని,అందుకే కామారెడ్డిలో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని కామారెడ్డి ఓటర్లను కోరారు.

**'బిజెపితోనే అన్ని వర్గాలకు సమన్యాయం'**

తర్వాత సాయంత్రం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభకు ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ హాజరై ప్రసంగించారు.తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, బిసి సిఎం కావాలంటే ప్రజలందరు కలిసి బిజెపిని గెలిపించాలని ఆయన కోరారు. బిజెపితోనె అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం దొరుకుతుందన్నారు. సకల జనుల సౌభాగ్య తెలంగాణే బిజెపి లక్ష్యమన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని...బహిరంగంగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటారు కాని రెండు పార్టీలు ఒక్కటేనని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బహిరంగంగా ఒకరిపై ఒకరు విమర్శిలు చేసుకుంటున్నప్పటికి ఈ రెండు పార్టీలకు చెందిన నాయకులు ఒక పార్టీలో నుంచి మరోక పార్టీలోకి మారుతుంటారని... ఈ రెండు పార్టీలు కూడ వేలాది కోట్ల అవినీతీ, అక్రమాల్లో కూరుకపోయారని..ఈ ఎన్నికల్ల ఈ రెండు పార్టీల నాయకులను ఘోరంగా ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. అవినీతిలో కూరుకపోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్ ఈ రెండు పార్టీలను కూడ ఈ ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని ఆయన తెలంగాణ ప్రజలను కోరారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం మహిళాబిల్లు విషయంలో మాట నిలబెట్టుకున్నామన్నారు.దళితున్ని సిఎం చేస్తానని హామీ ఇచ్చిన కెసిఆర్ ఎందుకు చేయాలేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో మాదిగ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని...ఎస్సిల వర్గీకరణ కోసం ఇచ్చిన హామి మేరకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆయన చెప్పారు. ప్రపంచంలో ఏదేశంలో లేని విదంగా భారత దేశంలో రైతులకు ఎరువులపై సబ్సిడి ఇస్తున్నామని.. యూరియాను రూ.300లకే అందిస్తున్నామని వివరించారు. ప్రతి ఏడాది 20లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్‌ను కొంటున్నామని చెప్పారు.బిజెపి మహిళా సంక్షేమం కోసం బేటి బచావ్-బేటి పడావ్, నారీ శక్తి వంటి అనేక పథకాలు తీసుకవచ్చిందన్నారు. రాష్ట్రంలో దేశంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సభకు ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాద్‌నగర్, రాజేంద్రనాగర్ నియోజకవర్గాల నుండి పార్టీ శ్రేణులు, మహిళలు భారీగా హాజరయ్యారు.

# వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

≫ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్ధతుగా నిర్వహించిన విజయభేరి సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశ సమగ్రాభివృద్ధికి ఎంతగానో దోహద పడిందని, ఇందిరమ్మ రాజ్యంలో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు సంతోషకరమైన జీవితాన్ని పొందారని ఆయన కొనియాడారు. స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలనలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రజారంజక పాలన అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చకపోగా నియంతపాలనతో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల నడ్డి విరిచిందని ఆరోపించారు. సంక్షేమాభివృద్ధికి పెద్దపీట వేసే కాంగ్రెస్ పార్టీ నాణ్యమైన ప్రాజెక్టులు నిర్మించి వ్యవసాయ రంగానికి అండగా నిలిచిందని కొనియాడారు. ఇందిరమ్మ పాలనలో దళితులకు భూ పంపిణీ, బ్యాంకుల జాతీయకరణ, వ్యవసాయ రుణాలవంటి సాహోసేపతమైన సంక్షేమ పథకాలను చేపట్టిందని ఖర్గే వివరించారు.



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ చౌరస్తాలో చాయి తాగుతూ యువతీ యువకులతో ముచ్చటిస్తున్న దృశ్యం

# తొలగిస్తాం

≫ భర్తీ చేయలేదన్నారు.
రైతు రుణమాఫీ పూర్తచేయలేదు, నిరుద్యోగ భృతి అమలు చేయలేదన్నారు. ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి హామి అమలు చేయలేదన్నారు. ప్రతి జిల్లాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి హామి అమలు కాలేదన్నారు. మిషన్ కాకతీయ రూ.వేల కోట్లు ఖర్చుచేసినా పనులు పూర్తి కాలేదన్నారు. దళితబంధులోనూ అవినీతి జరిగిందని చెప్పరు, పేపర్ లీకేజ్ ఎట్లా జరిగిందో అందరికి తెలుసునన్నారు. యువత, దళితులు, వెనుబడిన వర్గాలు చాలా అసంతృప్తిగా ఉన్నారన్నారు. సిటీలు ఎక్కడా కనిపించవు, సిటీ పేరుతో కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ భూములను కబ్జా చేసుకుంది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం చెప్పింది చేసింది. రామమందిరమైనా, ట్రిపుల్ తలాక్ అయినా ఆర్టికల్ 370 ఏదైనా మేం పూర్తిచేశాం. ఏ పార్టీ తాను ఇచ్చిన హామీలను పూర్తి చేస్తుంది. అనేదానిపై ప్రజల్ల విశ్వసనీయత పెరుగుతుంది. కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతి బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోంది. మత రాజకీయాలకు పాల్పడుతూ రాజ్యాంగ విరుద్ధంగా మతపరమైన రిజర్వేషన్లు ఇస్తుందన్నారు.

# రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తే చర్యలు

≫ ర్తనా నియమావళికి విరుద్ధమని తెలిపింది. రాజ్యాంగం ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛ ఉన్నప్పటికీ పరిమితులు ఉన్నాయని సిఇసి వెల్లడించింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ప్రసంగాలు ఉండాలని సీఈసీ స్పష్టం చేసింది. గత నెల 30న కెసిఆర్ నిజామాబాద్ జిల్లా బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సభలో... దుబ్బాక అభ్యర్థిపై కత్తిపోట్ల ఘటనపై ప్రతిపక్ష పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.
పరుషమైన పదాలను ఉపయోగించడమే కాకుండా.. రెచ్చగొట్టేలా మాట్లాడారని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగంపై... కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఇసికి ఫిర్యాదు చేశారు. దీనిపై నివేదిక పంపాల్సిందిగా తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి(సీఈవో) వికాస్‌రాజ్... నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌కు లేఖ పంపారు. ఆయన ఇచ్చిన వాస్తవ నివేదిక ఆధారంగా... కేంద్ర ఎన్నికల సంఘం కెసిఆర్‌కు అడ్వయిజరీ లేఖను జారీ చేసింది.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:25/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 348795
2nd Prize Rs.7000/- 84274
3rd Prize Rs.3500/-
06855 15460 23152 23676 39803
59643 61661 67905 75762 93451
4th Prize Rs.200/-
1983 1990 5764 5869 7150 7202 7659
7827 8845 9952
5th Prize Rs.100/-
0311 0329 1187 1898 2786 2844 6287
8127 8730 9854
6th Prize Rs.50/-
0121 1550 3131 4969 6317 7431 9010
0172 1895 3317 5070 6322 7986 9066
0243 1994 3380 5075 6522 8065 9134
0462 2033 3429 5093 6547 8182 9165
0604 2084 3569 5270 6647 8254 9248
0803 2151 3601 5336 6663 8346 9369
0809 2164 3754 5703 6717 8380 9438
0890 2165 3775 5711 6765 8493 9532
0930 2268 3806 5734 6901 8587 9534
0951 2415 4025 5770 6989 8651 9556
1100 2427 4061 5967 7024 8681
1118 2501 4504 6017 7154 8697
1395 2588 4625 6057 7253 8751
1498 2596 4760 6082 7321 8917
1510 2988 4841 6173 7393 8965

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 939416
2nd Prize Rs.7000/- 39210
3rd Prize Rs.3500/-
06986 21766 25580 28794 42454
48881 58630 67979 76762 91933
4th Prize Rs.200/-
1317 1859 2122 2888 3281 3723 4159
4874 5619 7203
5th Prize Rs.100/-
0363 1099 1155 1315 1882 3375 6630
7999 9034 9494
6th Prize Rs.50/-
0269 1962 3555 4541 6107 7316 9003
0448 2082 3620 4610 6312 7549 9058
0603 2182 3652 4651 6326 7831 9083
0736 2504 3720 5149 6351 7850 9189
0858 2516 3784 5223 6365 7899 9341
0908 2556 3787 5298 6421 8119 9634
1044 2810 3843 5420 6715 8551 9639
1069 2934 3887 5430 6754 8582 9778
1142 2969 4021 5559 6909 8624 9813
1179 3012 4041 5725 7029 8717 9843
1213 3104 4042 5784 7038 8787
1335 3150 4349 5915 7117 8837
1477 3491 4354 5939 7127 8856
1819 3534 4452 5970 7177 8919
1892 3541 4457 5991 7306 8946

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:25/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 755632
2nd Prize Rs.7000/- 38645
3rd Prize Rs.3500/-
00496 11459 26163 42221 45145
46082 51257 56458 66048 66567
4th Prize Rs.200/-
0703 1062 1343 1368 1851 2975 3890
4274 4500 8532
5th Prize Rs.100/-
0293 1450 3971 4214 5155 5196 5364
5518 6784 8222
6th Prize Rs.50/-
0069 1961 3476 4763 6316 7586 9418
0176 2098 3579 4924 6355 7765 9450
0209 2131 3594 5081 6568 8146 9472
0367 2425 3603 5130 6643 8236 9508
0595 2591 3644 5302 6660 8319 9538
0757 2602 3695 5316 6810 8399 9576
0856 2680 3768 5456 6842 8575 9621
0978 2900 3879 5684 7124 8603 9654
1126 2998 3978 5772 7157 8749 9832
1305 3126 4029 5809 7199 8836 9900
1484 3187 4073 5897 7259 9086
1513 3290 4175 6118 7274 9087
1664 3398 4257 6237 7468 9112
1744 3408 4288 6274 7503 9170
1882 3430 4737 6311 7580 9220

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 172873
2nd Prize Rs.7000/- 96830
3rd Prize Rs.3500/-
01797 18763 22437 23127 40177
40858 48466 57104 70249 91325
4th Prize Rs.200/-
0141 2173 3580 4382 4530 6025 7098
8468 8959 9215
5th Prize Rs.100/-
2517 2548 2797 3734 4264 5242 7404
7910 9274 9439
6th Prize Rs.50/-
0004 1192 3066 4225 5176 6986 8844
0063 1253 3128 4458 5183 7144 8867
0111 1489 3187 4518 5568 7186 9003
0187 1679 3239 4520 5598 7518 9023
0274 1943 3370 4670 5723 7631 9170
0367 2005 3576 4688 5742 7710 9559
0401 2103 3581 4707 5828 7712 9769
0468 2270 3714 4758 5891 7793 9805
0514 2282 3765 4816 6019 7950 9809
0529 2297 3772 4858 6330 7978 9991
0640 2317 3894 4962 6336 8059
0674 2490 3907 5009 6469 8477
0697 2551 3993 5021 6672 8578
0925 2779 4036 5091 6709 8618
1002 2818 4154 5122 6749 8730

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:25/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 681114
2nd Prize Rs.7000/- 59203
3rd Prize Rs.3500/-
06478 13034 14491 17869 46441
73408 74293 75482 82896 97549
4th Prize Rs.200/-
0009 0292 0428 0449 1728 3205 4805
7047 8189 8777
5th Prize Rs.100/-
2858 3192 3250 5991 6294 6585 6749
7242 8149 8239
6th Prize Rs.50/-
0146 1833 3544 5265 7249 8399 9502
0202 1896 3720 5346 7407 8473 9545
0210 2002 3794 5384 7422 8499 9575
0340 2025 3813 5396 7431 8578 9576
0560 2258 4085 5466 7484 8584 9663
0646 2281 4146 5652 7505 8590 9776
0726 2499 4218 5722 7596 8603 9816
0748 2730 4657 5738 7637 8604 9839
0808 3007 4895 6139 7833 8843 9848
0932 3037 4905 6161 8090 8912 9960
1175 3139 4917 6190 8113 9033
1274 3281 5022 6296 8163 9264
1410 3347 5160 6443 8168 9434
1791 3362 5212 7224 8176 9472
1806 3504 5248 7237 8276 9498

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 527850
2nd Prize Rs.7000/- 42629
3rd Prize Rs.3500/-
04730 05223 17366 27462 34875
35066 50142 70948 87889 92460
4th Prize Rs.200/-
0049 0315 3076 3867 5639 5995 6352
9130 9698 9883
5th Prize Rs.100/-
0506 0978 1125 1807 2942 3394 4197
7505 7824 8521
6th Prize Rs.50/-
0186 2721 4329 5039 6027 7837 9311
0324 2765 4355 5230 6373 7881 9408
0391 2781 4375 5333 6584 7893 9421
0646 2805 4386 5359 6642 8039 9434
0701 3088 4397 5401 6648 8106 9637
0771 3158 4446 5437 7112 8136 9691
0791 3516 4457 5462 7299 8143 9721
1134 3767 4482 5489 7421 8332 9801
1267 3806 4551 5580 7469 8426 9910
1353 3985 4560 5643 7528 8444 9941
1372 3999 4575 5749 7587 8475
1374 4059 4602 5767 7693 8570
1395 4229 4719 5805 7711 9071
2188 4235 4955 5971 7729 9159
2216 4268 4979 6005 7755 9270

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:25/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 463259
2nd Prize Rs.7000/- 15943
3rd Prize Rs.3500/-
02452 07680 13666 19331 37649
45557 53159 76583 78118 78810
4th Prize Rs.200/-
0238 1304 1502 2274 4521 7030 8185
8516 9145 9349
5th Prize Rs.100/-
0312 2023 2080 2846 3534 4091 5994
7205 7347 9074
6th Prize Rs.50/-
0105 1578 2705 4035 5530 7582 9056
0478 1603 2729 4173 5663 7739 9097
0547 1650 2836 4276 5710 7771 9107
0604 1788 2982 4318 5777 8147 9130
0678 1814 2992 4535 6037 8535 9194
0711 1837 3296 4717 6263 8560 9315
0807 1839 3370 4812 6294 8682 9324
0871 1880 3443 4813 6316 8690 9384
0920 1900 3479 4871 6642 8739 9386
1024 1932 3483 4938 6807 8754 9655
1103 1980 3605 5012 7100 8767
1114 2447 3678 5078 7271 8785
1246 2519 3714 5100 7315 8805
1434 2530 3932 5194 7346 8993
1577 2687 3936 5281 7576 8997

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 262794
2nd Prize Rs.7000/- 70443
3rd Prize Rs.3500/-
01839 12141 17354 22106 47107
50783 55186 70897 90408 94536
4th Prize Rs.200/-
0460 1177 1504 2197 3727 3786 5773
5850 8120 8622
5th Prize Rs.100/-
1028 2636 3653 8266 8648 8804 8938
9129 9781 9912
6th Prize Rs.50/-
0007 1569 3122 4119 5678 7358 8863
0201 1611 3173 4201 5704 7442 8865
0436 1613 3269 4212 5742 7530 8876
0447 1864 3314 4257 5854 7563 8893
0577 2161 3370 4501 5864 7710 9071
0649 2215 3384 4583 5992 7714 9108
0688 2338 3434 4625 6301 7828 9244
0742 2508 3440 4678 6341 7842 9271
0803 2535 3455 5051 6393 7851 9465
0866 2567 3458 5054 6522 7857 9768
1007 2583 3463 5093 6587 7859
1068 2593 3612 5123 6886 8149
1313 2746 3714 5359 6887 8199
1467 2972 3718 5539 7082 8295
1478 3100 3993 5634 7313 8439

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:25/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 726303
2nd Prize Rs.7000/- 67412
3rd Prize Rs.3500/-
00214 23037 27876 40286 41414
50268 67242 74704 88373 95833
4th Prize Rs.200/-
0554 1634 1686 1747 2608 7824 7974
8364 8644 9848
5th Prize Rs.100/-
0631 0755 1676 1687 2308 3575 4002
7352 7658 9335
6th Prize Rs.50/-
0040 2046 3738 4749 6263 7898 9050
0209 2399 3830 4762 6403 7950 9165
0348 2550 3890 4805 6618 7970 9405
0381 2588 4067 4896 6622 8132 9468
0385 2694 4074 4916 7052 8139 9485
0415 2703 4083 5013 7096 8355 9600
0669 2705 4260 5062 7203 8394 9616
0821 2710 4276 5599 7463 8418 9748
0876 3123 4280 5671 7476 8452 9778
1031 3146 4358 5694 7580 8574 9790
1388 3156 4368 5716 7628 8615
1568 3296 4523 5794 7778 8658
1684 3622 4612 5953 7805 8667
1950 3623 4689 6080 7851 8752
1956 3627 4690 6145 7861 8968

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 235538
2nd Prize Rs.7000/- 83991
3rd Prize Rs.3500/-
07092 19506 23552 33405 39398
48216 71128 85637 90729 94084
4th Prize Rs.200/-
0435 0501 1363 1472 5128 6004 6520
6935 7686 8611
5th Prize Rs.100/-
0128 3218 3707 3920 6021 6113 6499
6961 7148 7344
6th Prize Rs.50/-
0040 1309 2504 4273 6195 7381 8377
0082 1479 2787 4507 6323 7392 8546
0105 1589 2812 4698 6445 7509 8570
0199 1659 2887 4729 6635 7524 8962
0302 1700 2896 4766 6766 7574 9419
0337 1716 2907 4822 6767 7611 9475
0584 1851 3069 4832 6897 7656 9550
0866 1859 3450 4872 6978 7733 9685
1077 1872 3549 5082 7169 7801 9889
1166 1935 3628 5470 7212 7983 9900
1170 1968 3690 5675 7230 8077
1244 2008 3840 5729 7280 8086
1252 2182 4019 5869 7307 8229
1281 2322 4030 5905 7309 8331
1289 2412 4067 6051 7366 8367

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:25/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 241428
2nd Prize Rs.7000/- 96134
3rd Prize Rs.3500/-
17378 17872 28570 39453 39640
52223 63283 74850 85158 96804
4th Prize Rs.200/-
0670 0705 0715 1389 1904 3626 5819
6502 8879 9186
5th Prize Rs.100/-
0777 0816 2383 3154 6768 7574 8006
8301 8366 8931
6th Prize Rs.50/-
0044 1446 2824 4366 5352 7034 9125
0064 1469 2909 4479 5907 7134 9149
0175 1639 3015 4603 6007 7178 9181
0306 1703 3213 4614 6077 7213 9299
0307 1745 3275 4637 6098 7270 9354
0349 1890 3358 4772 6256 7783 9477
0421 1910 3393 4786 6340 8043 9505
0501 2039 3414 4854 6348 8365 9687
0743 2164 3584 5049 6561 8389 9885
0832 2277 3896 5057 6591 8518 9943
0896 2288 3902 5114 6724 8650
1042 2338 3994 5136 6758 8665
1044 2352 4117 5153 6769 8819
1072 2782 4200 5203 6811 8933
1372 2802 4209 5316 6894 9123

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 638459
2nd Prize Rs.7000/- 73497
3rd Prize Rs.3500/-
16797 27645 38713 49512 51257
62825 84180 84787 95347 95897
4th Prize Rs.200/-
2913 3294 3898 3927 4320 4818 5854
5986 7598 7892
5th Prize Rs.100/-
2685 3468 5062 5885 6564 6760 9290
9453 9718 9798
6th Prize Rs.50/-
0017 1667 3212 4931 6357 8146 9163
0370 1717 3273 4944 6493 8180 9241
0585 1788 3302 4996 6693 8209 9452
0614 1902 3353 5187 6750 8268 9494
0617 1906 3427 5273 6756 8488 9547
0674 1985 3440 5391 6763 8492 9697
0721 2089 3701 5414 6980 8560 9783
0810 2528 3855 5585 7033 8726 9828
0835 2684 4144 5638 7317 8847 9864
1021 2686 4328 5780 7322 8864 9885
1037 2690 4440 5926 7368 8919
1131 2847 4483 6136 7602 8953
1271 2874 4718 6168 7990 9048
1431 3071 4798 6200 8033 9071
1661 3096 4928 6353 8108 9154

# కాంగ్రెస్ రావాలి

≫ ఆకాంక్షలు నేటికీ నెరవేరలేదని అన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్న చత్తీస్‌ఘడ్‌లో రైతురుణమాఫీ చేసామని,రూ.500లబోనస్‌తో ధాన్యాన్ని కొనుగోలుచేస్తున్నామన్నారు.యువతకు ఉపాధికల్పనలో దేశంలో అగ్రభాగాన ఉన్నదన్నారు. అలాగే కర్నాటకలో అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలుచేసేందుకు తక్షణచర్యలు చేపట్టామన్నారు. పదేళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలన్నా, ప్రభుత్వ ఆదాయం ప్రజలకు పారదర్శకంగా పంపిణీ జరగాలన్నా కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధి ప్రకటించిన విధంగా 6గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పాటుచేసిన వెంటనే అమలుచేస్తామన్నారు. తెలంగాణాలో బిఆర్ఎస్‌కు మద్దతునిస్తున్నామని ఎంఐఎం ప్రకటించిందని, అలాగే బిజెపి బిఆర్ఎస్‌లు కలిసే ఉన్నాయని, బిఆర్ఎస్,బిజెపి.ఎంఐఎంపార్టీలు ఒక్కటేనని వీరంత ఒకవైపునుంటే కాంగ్రెస్‌పార్టీ ఒకవైపు ఉండి ప్రజలముందుకు వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గొప్పవారని, ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రజలకోసం పనిచేయడమే కాంగ్రెస్‌కు గాంధీజినుండి నేటివరకు తెలిసినఅనుసరిస్తున్న సిద్దాంతమన్నారు. కెసిఆర్,బిజెపి నరేంద్రమోడీలు తాము ప్రజలకంటే అతీతులమని అనుకుంటున్నారని విమర్శించారు. పదేళ్ళుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్‌ను గెలిపించాలని, తెలంగాణాలో మార్పుకావాలి కాంగ్రెస్‌రావాలని ఆమె ప్రజల్ని కోరారు. బిఆర్ఎస్ పాలనలో ఎవరికీ ఉద్యోగాలు రాలేదని సిఎం కెసిఆర్ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే కేసీఆర్‌ను ఇంటికి పంపించాలని, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం మహిళలు, యువత, రైతులు ఇతర వర్గాల శ్రమతో వచ్చిందన్నారు.

# తెలంగాణమే నాసొంత ఇల్లు

≫ ల్యాండ్ సాండ్‌వైన్‌మాఫియా పెరిగింది, వాటిద్వారా వచ్చే డబ్బులు కెసిఆర్ ఇంటికి చేరుతున్నాయి. హైదరాబాద్‌లో పరిశ్రమలు నెహ్రూకాలంలో వచ్చాయి, నా పార్లమెంట్ సభ్యత్వంరద్దు చేశారు, నన్ను ప్రభుత్వ ఇంటి నుంచి గెంటివేశారు అని ఆవేదనతో ప్రజలకు ఫిర్యాదుచేసుకున్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వంకు కెసిఆర్ అన్నివిధాలుగా సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అక్కడ మోడీ, ఇక్కడ కేసిఆర్ ఒక్కటే అనివ్యాఖ్యలు చేశారు. ట్రాష్టంలో కెసిఆర్ కారుకు పంచర్ అయ్యిందన్నారు. రాష్ట్రంలో దొరల పాలనకొనసాగుతోంది. కాళేశ్వరం పేరుతో పెద్ద కుంభకోణం చేశారనిమండి పడ్డారు.ధరణి పోర్టల్ పేరుతో ఎమ్మెల్యేలకు భూములు అప్పగించారని రాహుల్ ఆరోపించారు.దొరకలు ప్రజలకు మధ్య యుద్ధం జరుగుతోందని కాళేశ్వరం లక్ష కోట్ల కుంభకోణం జరిగిందని అన్నారు,. పేదల కోసం కాంగ్రెస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. మళ్ళీ అధికారంవస్తే భూమలు ఏవి కూడా మిగలకుండా గుంజుకుంటారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఐటి సిటి చేసింది కాంగ్రెస్ మెట్రో కాంగ్రెస్ హయాంలో వచ్చింది కెసిఆర్ మంత్రులు దోపిడిదారులు.లిక్కర్ మాఫియా,భూదందా కెసిఆర్ కుటుంబం ఉదందని దుయ్యబట్టారు. దళిత బంధు ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్ దారిమళ్లించారని ఆరోపించారు.
కారుటైర్‌కు కాంగ్రెస్ పంచర్ చేసిందని అయితే ఢిల్లీ నుంచి మోడి వచ్చిపంచర్‌ను అతుకుతున్నారని ఏమీ లాభంలేదని కారు టైరులో గాలి మొత్తానికి మొత్తం తీసేశామని రాహుల్ తెలిపారు. బిజెపి ఏ బిల్లు పెట్టినా కెసిఆర్ మద్దతు ఇస్తారని ఆయన తెలిపారు. మూడు బిల్లులు తన కళ్ళార చూశానని చెప్పారు. మొదటి క్యాబినెట్‌లో ఆరు గ్యారెంటీలు అమలు చేసే తీర్మానంచేస్తామని తెలిపారు.

**'కాంగ్రెస్ రాగానే 6 గ్యారంటీలు అమలు'**

కాంగ్రెస్ తుఫాన్‌లో కెసిఆర్ కొట్టుకుపోవడం ఖాయమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. వేములవాడలో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు మద్దతుగా రాహుల్ గాంధీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ సర్కారు ప్రజల కలలను నాశనం చేసిందని, విద్యార్థుల భవిష్యత్‌ను పక్కన పెట్టి కుటుంబ భవిష్యత్‌ను చూసుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్య వికాసం, ఆరు గ్యారెంటీలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని మేనిఫెస్ట విడుదల చేశామని అన్నారు. పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతి డబ్బులను బయటకు తీసి ప్రజలకు పంచుతామని అన్నారు. నరేంద్ర మోడీ, కెసిఆర్ ఇద్దరూ ఒకటేనని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ అవినీతిలో ఇద్దరు భాగస్వామ్యులనే అన్నారు. మోదీ ప్రభుత్వం తన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేసిందని, నా ఇంటిని కూడా ఖాళీ చేసేందుకు పూనుకుందని మండిపడ్డారు. దేశ సంపదను ప్రధాని మోడీ తన స్నేహితులకు దోచి పెడుతున్నారని ఆరోపించారు.
అధికారంలోకి వచ్చాక రెండు లక్షల కొలువులు ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని రాహుల్ గాంధీ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదలకు హామీ ప్రకారం ఇల్లు కట్టించలేదని, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో, మిషన్ భగీరథలో కుంభ కోణాలు జరిగాయని ఆరోపించారు. రైతుల భూముల దోపిడీకి పాల్పడ్డారని, దేశంలోనే ఎక్కువ నిరుద్యోగం తెలంగాణలో ఉందని అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని.. ఇంత జరుగుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల రుణ మాఫీ 24గంటల్లోపు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, శుక్లపక్షం
చతుర్దశి మ.3.53, భరణి మ.2.05,
వ.రా.1.50-3.24,
దు.సా.4.01-4.46
శుభసమయం ఉ.7.00-7.40 అనురాధ కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** విజయానికి ఐకమత్యమే పునాదని బలంగా నమ్ముతారు. ఖర్చులు అదుపులో ఉంటాయి.

**వృషభం:** టాక్స్ చెల్లింపు అధికారులతో జాగ్రత్తలు అవసరం. నూతన వస్తువుల కొనుగోలు.

**మిథునం:** స్వల్పకాలిక ప్రయోజనాలు సాధించడానికి మంచిరోజు. ఇంటిలోని పోరు విసుగుపుట్టిస్తుంది.

**కర్కాటకం:** సెంటిమెంట్ వస్తుభద్రతపట్ల జాగ్రత్త వహించండి. ఏకపక్షనిర్ణయాలు లాభించవు.

**సింహం:** ఆలోచనలు మెరుగైనవే అయినప్పటికీ పనులలో జాప్యం ఏర్పడుతుంది. ధనలాభ సూచన.

**కన్య:** నిష్కారణమైన అసూయా,ద్వేషాలకు కారణం అంతుపట్టదు. ధనలాభ సూచన.

**తుల:** రహస్య సమాచారం వెలుగుచూస్తుంది. పక్షపాత ధోరణి అవలంబించే వారికి దూరంగా ఉంటారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుకుంటారు. మెరుగైన పనితీరును కనబరుస్తారు.

**ధనుస్సు:** మీకన్నా తక్కువ శ్రమతో అధికంగా లాభపడుతున్న వారిని గమనిస్తారు. కారణాలు అన్వేషిస్తారు.

**మకరం:** రాజకీయ నాయకులతో సఖ్యత ఏర్పడుతుంది. అలౌకిక విషయాల పట్ల ఆసక్తిని చూపుతారు.

**కుంభం:** గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకునే ప్రయత్నాలు చేస్తారు.

**మీనం:** ఆత్మీయ వర్గం యొక్క సూచనలను పరిగణలోనికి తీసుకుంటారు. ధనలాభ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
26-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 296 పేజీలు : 10+4 వెల : 8.00

**మంత్రి కెటిఆర్‌కు ఇసి నోటీసులు** 7లో

**రాజస్థాన్ ఎన్నికల్లో 68.70% పోలింగ్**



**బిజెపి, బిఆర్ఎస్‌ను తరిమి కొడదాం**
**నల్ల చట్టాలతో మోసగిస్తున్న మోడీ**
**బోధన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**

# తెలంగాణమే నా సొంత ఇల్లు

**హైదరాబాద్ / వేములవాడ, నవంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణ నా సొంత ఇల్లు కెసిఆర్ బిఆర్ఎస్‌ను, బిజెపిని తరిమికొట్టాలని అఖిలభారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ పిలుపునిచ్చారు. శనివారం బోధన్‌లో ఎన్నికల విజయభేరి ఎన్నికల ప్రచార బహిరంగసభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నల్లచట్టాలు చేసిరైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గ్యాస్ ధరను 12వందలకు మోడీ పెంచారు. తెలంగాణలో ప్రజల పాలన కనిపించడంలేదు కుటుంబ, అవినీతి పాలన వల్ల రాష్ట్రం నష్టపోయింది అని రాహుల్ విమర్శించారు. దొరలపాలనఅంతంచేసిప్రజాపాలన తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ≫2

## వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

### ఎఐసిసి చైర్మన్ మల్లికార్జున ఖర్గే



**ఆమనగల్లు, నవంబరు 25 ప్రభాతవార్త:** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అసమర్ధ పాలనతో అప్పుల రాష్ట్రంగా మార్చారని ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జునఖర్గే విమర్శించారు. మిగులు రాష్ట్రాన్ని 5,70లక్షల వేలకోట్ల అప్పులుచేసి ప్రతి ఒక్కరిపై రూ.1.40లక్షల అప్పు చేశారని ఆయన ఘాటుగా విమర్శించారు. ఆమనగల్లు ≫2



**బిసి సిఎం కావాలంటే బిజెపినే గెలిపించండి**
**రైతులకు ఎవరూ ఇవ్వని సబ్సిడీలు ఇస్తున్నాం**
**యేటా 20 లక్షల మె.ట. బాయిల్డ్ రైస్ కొంటున్నాం**
**కామారెడ్డి, మహేశ్వరం సభల్లో ప్రధాని మోడీ**

# 'స్కాము'ల పార్టీలు మళ్లీ వద్దు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,కామారెడ్డి, తుక్కుగూడ, నవంబరు 25:** బిఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిసోయారని, ఆ పార్టీ పాలన నుంచి ప్రజలు స్వేచ్ఛను కోరుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. గులాబీ పార్టీ పాలనలో తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అలాగే 7 దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్ నుంచి ప్రజల విముక్తి కోరుకుంటున్నారని, అందుకే ఈ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం రాబోతుందని జోస్యం చెప్పారు. శనివారం ఉదయం కామారెడ్డి జిల్లా కేంద్రంలోజరిగిన బిజెపి విజయ సంకల్ప సభలో మోదీ పాల్గొని ప్రసంగించారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను బిజెపి మేనిఫెస్టో ప్రతిబింబిస్తోందని, బిజెపి ఏదైతే చెబుతుందో వాటిని తప్పకుండా నెరవేర్చి తీరుతుందని చెప్పారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు ఇచ్చామని, అలాగే రాష్ట్రానికి ఇచ్చిన పసుపుబోర్డు, ≫2



శనివారం కామారెడ్డిలో జరిగిన ప్రధాని బహిరంగసభకు హాజరైన జనసందోహం

## కాంగ్రెస్ వస్తే కరవొస్తది 7లో

**ప్రియాంక సొంత రాష్ట్రంలో గెలిచింది రెండు సీట్లే**
**-పాలకుర్తి రోడ్‌షోలో మంత్రి హరీష్**



## బిసి రాజ్యాధికారం బిజెపితోనే సాధ్యం

**తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు కావాలి** 7లో
**తాండూర్ బహిరంగ సభలో పవన్**



## హంగ్ ఏర్పడితే కాంగ్రెస్‌కే మద్దతు 7లో

**దేశవ్యాప్తంగా బిజెపి ఓటమే లక్ష్యం**
**మీడియాతో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి**








## రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తే చర్యలు

**సికెం కెసిఆర్‌కు సిఇసి వార్నింగ్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 25:** బిఆర్ఎస్ అధినేత, ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు... కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. బాధ్యతాయుతమైన పదవితో పాటు పార్టీకి స్టార్ క్యాంపెయినర్‌గా ఉండి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని... వాటినితీవ్రంగా పరిగణిస్తా అంటూ సిఇసి సిఇసి అడ్వయిజరీ హెచ్చరించింది. ఈ లేఖను రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయానికి పంపించి... సిఎం కెసిఆర్‌కు అందజేయాలని సూచించింది. ప్రజలను రెచ్చగొట్టేలా చేసే ప్రసంగాలను... కేంద్ర ఎన్నికల సంఘం చాలా తీవ్రంగా పరిగణిస్తుందని సిఇసి అడ్వయిజరీ స్పష్టంచేసింది. అలామాట్లాడిన వ్యక్తుల పార్టీల అనుమతులు... రద్దు చేసే అధికారం ఎన్నికల సంఘానికి ఉందని పేర్కొంది. ప్రస్తుతానికి సీరియస్‌గా తీసుకోవడం లేదని, ఆ వ్యాఖ్యలు ఎన్నికల ప్రవ ≫2

## కాంగ్రెస్‌లోకి మండవ

**హైదరాబాద్.నవంబరు 25,ప్రభాతవార్త:** బోధన్ కాంగ్రెస్ విజయభేరి సభలో సీనియర్ నేత మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరావు రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో శనివారం చేరారు. మండవ వెంకటేశ్వరావు చేరికతో నిజామాబాద్ కాంగ్రెస్ శ్రేణులలో జోష్ పెరిగింది. 2019లో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయాన మండవ ఇంటికి వెళ్లి బిఆర్ఎస్‌లో ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో చేరిన మండవకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు.



శనివారం కామారెడ్డి రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్

# అసైన్డ్ భూములకు పట్టాలిస్తాం

**కామారెడ్డి జిల్లాకు గోదారి నీళ్లు తెచ్చి రైతుల కాళ్లు కడుగుతాం**
**పొలాలకు సమృద్ధిగా నీరు కెసిఆర్‌తోనే సాధ్యం**
**కామారెడ్డి, నిజామాబాద్ అర్బన్‌లో మంత్రి కెటిఆర్ రోడ్‌షోలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 25:** కామారెడ్డి, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాలలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శనివారం నాడు రోడ్‌షోలు నిర్వహించారు. కామారెడ్డి నుంచి ముఖ్యమంత్రి కెసిఆర్ పోటీ చేస్తున్నారంటే కలిసొచ్చే కాలానికి నడిసొచ్చే కుమారుడు పుట్టినట్టే అని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌తోకలిసి... బిక్కనూరులో మంత్రి కెటిఆర్ ఎన్నికల ప్రచారం చేశారు. సిఎం ≫7

# ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తాం

**పెట్రోలు, డీజిల్‌పై వ్యాట్‌ను తగ్గిస్తాం**



**గత పదేళ్లలో దివాలా తీసిన తెలంగాణ**
**మీ ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది**
**మీడియాతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా**

**హైదరాబాద్, నవంబరు 25 ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లిం రిజర్వేషన్లను తొలగిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. శనివారం నగరంలో ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మత పరమైన రిజర్వేషన్లకు బిజెపికి వ్యతిరేకం అన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాగానే బిసి ముఖ్యమంత్రిని చేస్తామన్నారు. పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గిస్తామన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు వారం రోజుల్లో జరగనున్నాయని, ఈ ఎన్నికలు తెలంగాణాకు అత్యంత కీలకం అన్నారు. సుదీర్ఘపోరాటం తరువాత సాధించుకున్న తెలంగాణ ఆత్మగౌరవం, సుభిక్ష తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, అమరవీరుల ఆకాంక్షలకు భిన్నంగా పాలన కొనసాగుతుందన్నారు. సుధీర్ఘపోరాటాలు చేసి 1200 మంది యువత బలిదానాల తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. స్వరాష్ట్రంలో ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. రాష్ట్రంలో యువత, పేదలు, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశనలో ఉన్నారని తెలిపారు. గత పదిసంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం దివాళా తీసిందన్నారు. 30 నవంబరున జరిగే ఎన్నికల్లో బిజెపికి భారీ మెజారిటీ ఇవ్వాలని తెలంగాణప్రజలను కోరుతున్నాను. మీ నిర్ణయం ప్రభుత్వం, మీ ఎమ్మెల్యే కోసమే కాదు, మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును, దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. చైతన్యవంతమైన తెలంగాణ ఓటర్లు, బిజెపికి, మోడి గారికి అండగా ఉంటారని పూర్తి విశ్వాసముంది. బిఆర్ఎస్ పార్టీ అవినీతి తప్ప, ప్రజలకు బిఆర్ఎఎస్ సర్కారుచేసిందేమి లేదన్నారు.
మియాపూర్ భూకుంభకోణం, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, ఔటర్ రింగ్ రోడ్డు, టోల్ మద్యం, కుంభకోణం, గ్రానైట్ కుంభకోణం వంటివాటిలో కెసిఆర్ ప్రభుత్వం కూరుకుపోయిందన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు, డబుల్ బెడరూం, దళిత బంధు పథకాల్లో చేతివాటి ప్రదర్శించారు. ఏ పార్టీపై విశ్వసనీయత అయినా ఆ పార్టీ ఇచ్చే మేనిఫెస్టో అమలుపై ఆధారపడి ఉంటుంది.ఇచ్చిన ఏ హామిని కెసిఆర్ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ఫిల్మ్ సిటీ, ఫార్మాసిటీ, టెక్స్‌టైల్ సిటీ, ఎడ్యుకేషన్ సిటీ వంటి హామీలన్ని ఉత్తుత్తివే అని తేలిపోయిందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కేజి టూ పిజి విద్యను గాలికొదిలేశారు. ఉద్యోగాలు ≫2

# మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి

**కెసిఆర్ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు దొరికాయి**
**కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీగా ఉద్యోగాలు కల్పిస్తాం**
**రోడ్డు షోలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ**




శనివారం ఖమ్మం రోడ్డుషోలో మాట్లాడుతున్న ప్రియాంక గాంధీ, భట్టి, తుమ్మల

**ఖమ్మం/మధిర, నవంబరు 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారం ఖమ్మంజిల్లాలో జోష్‌నింపింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జిల్లాలోని ఖమ్మం, పాలేరు, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ప్రియాంక గాంధీ రోడ్ షోలు నిర్వహించారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్‌స్టేడియానికి చేరుకున్న ఆమె అక్కడ నుండే రోడ్ షో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంగా ప్రజల మద్దతుతో ఇందిరమ్మ ప్రజారాజ్యాన్ని ఏర్పాటుచేయనున్నామని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గొప్పవారని, ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రజలకోసం పనిచేయడమే కాంగ్రెస్‌కు గాంధీజి నుండి నేటివరకు తెలిసిన అనుసరిస్తున్న సిద్ధాంతమన్నారు.దేశ ఐక్యతకోసం రాహూల్‌గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో తెలంగాణాలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు భట్టివిక్రమార్క సుధీర్ఘపాదయాత్రచేయడం అభినందనీయమన్నారు. తెలంగాణాలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని ప్రజలకు పంచకుండా పాలకులే పంచుకునేందుకు పదేళ్లకాలంగా పనిచేస్తున్నదన్నారు.
బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనిలో అవినీతి ఉన్నదన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో పేద మధ్యతరగతి ప్రజలు కష్టాలు పడుతున్నారన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదని, పండించిన పంటకు గిట్టుబాటుధర కల్పించలేదని, నిరుద్యోగ యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పించలేదని విమర్శించారు. రాష్ట్రం ఏర్పాటుకోసం ఎవరైతే ఆత్మబలిదానాలు చేసారో ఆ ≫2

# రాష్ట్రంలో ఐటి దాడుల కలకలం

**రెండు వ్యాపార సంస్థల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు**
**మరి కొందరి ఇళ్లలోనూ తనిఖీలు జరిపిన ఐటి**

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ ఐటి దాడులు మరింత కలకలం రేపుతున్నాయి. ఇప్పటి వర కు రాజకీయ ప్రముఖులను, రియల్ ఎస్టేట్, ఫార్మా రంగ దిగ్గజాలను టార్గెట్ చేసిన ఐటి అధికారులు తాజాగా పాతబస్తీలోని రెండు వ్యాపార సంస్థలపై దాడులు చేశారు. శనివారం ఉదయం పాతబస్తీలోని ప్రముఖ సంస్థలుగా పేరొందిన కోహినూర్ గ్రూప్, కింగ్స్ గ్రూప్‌లను ఐటి అధికారులు టార్గెట్ చేశారు. ఈ రెండు సంస్థలకు పాత బస్తీలో ఫంక్షన్ హాల్స్‌తో పాటు హోటళ్లు, పలు వ్యాపారాలు వున్నాయి. ఈ రెండు సంస్థలు పాతబస్తీ కేంద్రంగా రాజకీయం చేసే ఓ రాజకీయ పార్టీకి అసెంబ్లీ ఎన్ని కలకు సంబంధించి భారీగా నిధులు సమకూర్చినట్లు వార్తలు రావడంతో ఐటి అధికారులు దాడులు చేశారని తెలిసింది. కోహినూర్ గ్రూప్ ఎండి మజీద్ ఖాన్ ఇళ్లతో పాటు కార్యాలయాలలో విస్తృతంగా తనిఖీలు చేబట్టి పెద్ద ≫2

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో మద్యం ఏరులై పారుతున్నది. మంచినీళ్లు దొరకని గ్రామం ఏదైనా ఉందేమోకానీ, మద్యం దొరకని గ్రామం లేదంటే అతిశయోక్తి కాదు. పాలకుల అసమర్థత, అవినీతి ఆశ్రితపక్షపాతంతో మద్యం రక్కసి అదుపు తప్పిపోతున్నది. దీంతో విపరీతంగా మద్యం సేవించి ఆ మత్తులో సొంత కుటుంబ సభ్యులనే విచక్షణారహితంగా హత్య చేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మరి కొందరు మద్యంమత్తులో ఏమీ తెలియని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతుండటం, మద్యానికి డబ్బులు ఇవ్వడంలేదన్న ఆగ్రహంతో కన్నవారిని కడతేరుస్తున్న సంఘటనలూ వెలుగు చూస్తున్నాయి. ఏకంగా కొందరు రాజకీయ నాయకులే మద్యంవ్యాపారంలో భాగస్వాములు కావడంతో చాలా ప్రాంతాలలో అధికారులు చేతులెత్తేసే పరిస్థితి నెలకొన్నది. ఆంధ్రప్రదేశ్‌లో దశలవారీ మద్య నిషేధాన్ని అమలు చేస్తామని ప్రకటించిన ఆ రాష్ట్రప్రభుత్వం ఈ విషయాన్నే పూర్తిగా మరచిపోయింది. అక్కడి ప్రభుత్వం మద్యం ఆదాయాన్ని పెంచుకునేందుకు అన్ని రకాల ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నది. ఆ రాష్ట్రంలో చీప్‌లిక్కర్ విక్రయాలు సైతం విచ్చలవిడిగా సాగుతున్నాయనీ, దీనికి పరోక్షంలో అక్కడి రాజకీయనాయకులు సహకరిస్తున్నారనే ప్రచారమూ లేకపోలేదు. ఇక తెలంగాణలో మద్యం విక్రయాలే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుగా మారాయి. చీప్ లిక్కర్ కూడా బహిరంగ మార్కెట్‌లో విచ్చలవిడిగా లభిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవేకాకుండా బెల్టుషాపులు కూడా మద్యం ప్రియులకు అధికారిక అడ్డాలుగా మారాయి. ఒకనాడు మద్యం వ్యాపారులంటేనే ఎంతో చులకన భావం ఉన్న సమాజంలో ప్రస్తుతం వారిని రాజకీయ నాయకులు పక్కన కూర్చోబెట్టుకునేంతగా పరిస్థితులు మారాయి. ప్రస్తుతం ఏ ఎన్నికవచ్చినా ఏ పార్టీ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో మద్య నిషేధం అంశాన్ని కనీసం ప్రస్తావన తేవడానికి కూడా జంకేంతగా మద్యం, రాజకీయ బంధం పెనవేసుకుపోయాయనడంలో ఆశ్చర్యం లేదు.

# మరుగున పడిన మద్య నిషేధం నినాదం

**వేదాంతాచారి**

ఏ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగినా ప్రధాన రాజకీయ పార్టీలన్నీ మేనిఫెస్టోను ప్రకటిస్తాయి. మేనిఫెస్టో రూపకల్పనకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలను అందులో చేరుస్తాయి. సీనియర్ రాజకీయ నాయకులు, నిపుణులు, మేధావులతో ప్రత్యేకంగాకమిటీలు ఏర్పాటుచేసి వారిచ్చిన సూచనలు, సలహాలతో మేనిఫెస్టోకు తుది రూపం ఇస్తాయి. ఎన్నికలలో గెలిచి తమ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రజలకు తెలియజేస్తాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు జరిగే ప్రతీసమయంలోనూ మద్యనిషేధం అంశంప్రధాన అంశంగా మారేది. అయితే, తెలంగాణ అసెంబ్లీకి ఈనెల 30న జరుగనున్న ఎన్నికలకు సంబంధించి అసలు ఈఅంశం ప్రస్తావనే లేకపోవడం గమనార్హం. గతంలో కేవలం మద్యపాన నిషేధం అంశం ప్రాతిపదికగానే పలురాజకీయ పార్టీలురాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భాలు సైతం ఉన్నాయి. ముఖ్యంగా మహిళా ఓటర్లు మద్యపానం నిషేధం అంశాన్ని ఏ పార్టీ ఎన్నికల అజెండాగా మారిస్తే ఆ పార్టీకి ఓట్లు వేస్తారని రాజకీయ నాయకులు బలంగా నమ్ముతారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ, బీజేపీలు మేనిఫెస్టోలను ఇప్పటికే ప్రకటించాయి. అయితే, ఈ పార్టీలన్నీ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మేనిఫెస్టోలో అధిక ప్రాధాన్యత ఇచ్చి మద్యపాన నిషేధం అంశాన్ని విస్మరించడంపై సర్వత్రా చర్చజరుగుతోంది. ఈ మూడుపార్టీలు కూడా ఇప్పటికే మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఎన్నికలు వచ్చాయంటే అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోల రూపకల్పనపై దృష్టి సారిస్తాయి. ఎందుకంటే మేనిఫెస్టోలే ఆయా రాజకీయ పార్టీలకు విజయ సోపానాలు. ఏ పార్టీ ఏఎన్నికల్లో ఏ హామీ ఇచ్చింది? వాటితో తమకు కలిగే ప్రయోజనం ఏంటి ? వాటిని ఎలా అమలు చేస్తుంది? అనే అంశాలను ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకునే ముందు లోతుగా ఆలోచిస్తారు. అందుకే ఆయా రాజకీయ పార్టీలు తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటనకు ముందు సుదీర్ఘ కసరత్తు చేస్తాయి. విశేష రాజకీయ అనుభవం కలిగిన రాజకీయ నేత లేదా మేధావితో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తాయి. అధికారంలో ఉన్న పార్టీ గత ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను ఏ విధంగా అమలు చేసిందీ ప్రజలకు వివరించడంతోపాటు కొత్తగా అమలుచేయబోయే అంశాలను ప్రకటిస్తుంది. అలాగే, ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీ గత మ్యానిఫెస్టోలో ప్రజలకు ఎలాంటి హామీలు ఇచ్చింది ? వాటిని ఎంత మేర



అమలు చేసింది? అమలు చేయని హామీలు ఎంటి? వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాయి. తెలంగాణ ప్రభుత్వానికి మద్యం అమ్మకాలు ప్రధాన ఆదాయ వనరుగా మారాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్లలో మద్యం అమ్మకాల ద్వారా ఏకంగా రూ.2 లక్షల కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరినట్లు లెక్కలు చెబుతున్నాయి. అందులోనూ గత ఆగస్టులోనే రికార్డుస్థాయిలో తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం సమకూరినట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ 2021 సంవత్సరం నుంచి మద్యం అమ్మకాల ద్వారా వస్తున్న ఆదాయం ప్రతీయేటా రూ.30వేల కోట్ల మార్కు దాటుతోంది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్నవైన్సులు, బార్లతో పాటు కొత్తవి ఏర్పాటు చేయడం, గ్రామాల్లో బెల్టు షాపులను చూసీ చూడనట్లు వదిలేయడం, అధికారులకు టార్గెట్లు పెట్టి మరీ అమ్మించడం, మద్యం ధరలు పెంచడంతోసర్కారుకు ఆదాయం వెల్లువలా వస్తోంది. గత ఏడు సంవత్సరాల్లో మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయంతో పోలిస్తే ఈ రెండేళ్లలో ఆ ఆదాయం సుమారు రెండింతలు పెరిగింది. అదిమూడొంతులకు చేరినా ఆశ్చర్యపోనవసరం లేదు. తెలంగాణవ్యాప్తంగా 2620మద్యం షాపులతోపాటు వెయ్యికిపైగా బార్లు, క్లబ్బులు, టూరిజం హోటళ్లు ఉన్నాయి. వాటిలో మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి. ఆదాయం మూడింతలైందని లెక్కలు చెప్తున్నాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో రూ.14,184 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సర్కారుకు కూడా అదే స్థాయిలో ఆదాయం సమకూరింది. 2.72 కోట్ల ఐఎంఎల్ లిక్కర్ కేస్‌లు, 3.36 కోట్ల బీర్‌కేస్‌లు అమ్ముడుకాగా గత ఏడాది 3.51కోట్ల లిక్కర్ కేస్‌లు, 4.78 కోట్ల బీర్‌కేస్‌లు అమ్ముడయ్యాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు రూ.35 వేలకోట్ల ఆదాయం వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలోరోజుకు సుమారుగా రూ.110కోట్ల మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు అధికారులు చెప్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం ఐదు నెలల్లోనే రూ.15,346 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరగడం విశేషం. మరోవైపు, రాష్ట్రంలో కొత్త వైన్స్, బార్లకు తెలంగాణ ప్రభుత్వం భారీగా అనుమతులు ఇస్తోంది. గత ఏడాదిన్నర కాలంలో మరో 604వైన్స్ షాపులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అంతకుముందే కొత్తగా 159 బార్లను నడిపేందుకు అనుమతులు జారీచేసింది. దీంతోపాటు మద్యం దుకాణాల వేళలను సైతంపెంచిన కారణంగా ప్రభుత్వ ఖజానాకు ప్రతీయేటా భారీగా ఆదాయం సమకూరుతోంది. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత 1947అక్టోబర్ ఒకటో తేదీనుంచి అప్పటి మదరాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అనాడే దీనినివిజయవంతంగా అమలు చేశారు. మద్యపానం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించి చెప్పడంలోనూ మరోపక్క అక్రమంగా మద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూ ఆనాటిప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహారించింది. కానీ, 1960 ప్రాంతంలో రాజకీయ జోక్యం పెరగడంతో మద్య నిషేధాన్ని అమలు చేయడం కష్టతరంగా మారింది. సారా తయారీదారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నిషేధానికి తూట్లు పొడవటం ప్రారంభించారు. మద్యనిషేధం వల్ల రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ఆదాయాన్ని కోల్పోతుందనీ, దానిని ఎత్తివేయాలనే వాదనను లేవదీశారు. అయితే, అప్పటికే తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం అక్కడ ఆదాయం ఆనాటికే రూ.59 కోట్ల వరకు ఉండటం ఒకే రాష్ట్రంలో ఒకదగ్గర నిషేధం మరొక చోట నిషేధం లేకపోవడం వంటి కారణాలతో తర్జనభర్జనల అనంతరం 1969లో మద్యనిషేధానికి మంగళం పాడారు. దీంతో ఆదాయం ఆనాడే రూ.100 కోట్లకు చేరుకున్నది. దీంతో ప్రభుత్వానికి అతిసులభమైన ఆదాయ మార్గంగా మద్యం పరిణమించింది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైంది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచి పనులు చేసినా ఎంత డబ్బు వెదజల్లినా సారాపంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి మద్యం ఎదిగిపోయింది. 1990లో ఆనాటి గవర్నర్ మరి కొందరు ప్రజాస్వామ్య వాదులు ముఖ్యంగా మహిళలు మద్యానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. ఉద్యమ తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి కీ.శే. విజయ భాస్కరరెడ్డి 1994 ఏప్రిల్ 1నుంచి సారాను నిషేధించి పాక్షికంగా మద్యనిషేధాన్ని విధించారు. కానీ అప్పటికే రూ.600 కోట్ల ఆదాయం మద్యనిషేధం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతుందని కొందరు అధికారులు గగ్గోలుపెట్టారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉంటూ అధికార పీఠం అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగుదేశం నేత స్వర్గీయ ఎన్టీ రామారావు పాక్షిక మద్య నిషేధంతో ఆశించిన ఫలితాలు రావనీ, సంపూర్ణ మద్యనిషేధమే సరైన పరిష్కారమని పిలుపునిచ్చారు. ఆ ఎన్నికల్లో సంపూర్ణ మద్యనిషేధం నినాదం తెలుగు దేశం పార్టీకి ఎంతగానో ఉపయోగపడింది. తెలంగాణలో మద్యపానానికి అలవాటు పడుతున్న వారిసంఖ్య రోజు రోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశం. అందులోనూ ఎన్నికల సీజన్ వచ్చిందంటే మందు బాబులకు పండుగే. గత ఏడాది జరిగిన మునుగోడు ఉపఎన్నిక ఇందుకు ఉదాహరణ. గత ఏడాది సెప్టెంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖకు మద్యం విక్రయాల ద్వారా రూ.2700 కోట్లు సమకూరగా, ఒక్క అక్టోబర్ నెలలోనే ఈ అమ్మకాలు ఏకంగా రూ.3037 కోట్లకు చేరుకున్నాయి. ఇందులో ఒక్క మునుగోడులోనే ఏకంగా రూ.300 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయన్నది వాస్తవం. దీన్నిబట్టి చూస్తే ఇక ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల్లో ఎన్ని వేల కోట్ల మద్యం విక్రయాలు జరుగుతాయో ఊహించుకోవచ్చు. ●

# సొరంగ విషాదం!

ఉత్తరాఖండ్

**ఎ.వి.వి ప్రసాద్**

వారు నిజంగానే మృత్యుంజయులు. ఊహించని విధంగా ప్రమాదంలో చిక్కుకొన్నారు. రెండువారాల పాటు ఏక్షణంలో ఏం జరుగుతుందో తెలియని ప్రాణభయంతో అల్లాడారు. చివరికి తమను బయటకు తెచ్చేందుకు అధికారులు అనుక్షణం ప్రయత్నిస్తున్నారని తెలుసుకొని తెప్పరిల్లారు. సొరంగం నుంచి బయటకు వెళ్లేందుకు మార్గం ఏర్పడిందన్న విషయం తెలియగానే మళ్లీ ఊపిరి పీల్చుకొన్నారు. కొన ఊపిరితో రోజులు నెట్టుకొస్తున్న ఆ 41మంది కార్మికులకు ప్రతిక్షణం యమగండంలా గడిచింది. మొన్న శుక్రవారం ఉదయానికే వారు బయటకు రావలసి ఉంది. కానీ చివరిక్షణంలో తలెత్తిన అవాంతరాలవల్ల మళ్లీ కొంచెం ఆలస్యమైంది కానీ చివరికి మంచి ఫలితమే లభించే అవకాశం ఉంది. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో దీపావళిరోజు ఆదివారం తెల్లవారుజామున నిర్మాణంలో ఉన్న ఓ సొరంగం హఠాత్తుగా కూలిపోవడంతో దానిలో పని చేస్తున్న 41మంది కూలీలు అందులో చిక్కుకుపోయారు. వారిలో వివిధ రాష్ట్రాలకు చెందిన వారున్నారు. ఆ టన్నెల్‌లో 270మీటర్ల లోపల, 30మీటర్ల పరిధిలో వారంతా చిక్కుకుపోయారని అధికారులకు తెలిసింది కానీ, వారిని ఎలా బయటకు రప్పించాలో 48గంటల తర్వాత కానీ అర్థం కాలేదు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందామని అనుకొంటున్న దశలో కూడా, సొరంగంలో ఉన్న కార్మికులు ఏ పరిస్థితిలో ఉన్నారో, అసలు ఉన్నారో లేదో కూడా కనుగొనలేని దుస్థితి. లోపల చిక్కుకొన్న కూలీలకు ఆహారం, ఆక్సిజన్ అందించడానికి కూడా చాలా సమయమేపట్టింది. అదృష్టంకొద్దీ వారందరు కొనఊపిరితో ఉన్నా ఆక్సిజన్‌ను అందుకోగలిగారు. అదొక భయంకరమైన పరి స్థితి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్), అగ్నిమాపక దళం, 108ఎమర్జెన్సీ, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, ఇండో- టిబెటన్ బోర్డర్ పోలీసులు, ఇంకా వివిధ విభాగాల అధికారులు ఇతర సిబ్బంది హుటాహుటిన రక్షణ కార్యక్రమాలు ప్రారంభించారుగానీ, ఆ సంస్థలు వాటి సిబ్బంది మధ్య తగిన సమన్వయం లోపించడంతో సొరంగంలోని కార్మికుల పరిస్థితి తెలియడానికే మూడురోజులు పైగా పట్టింది. ఉత్తర కాశీలోని యమునోత్రి జాతీయరహదారి కింద ఈ సొరంగం తవ్వుతున్నారు. సిల్క్యారాలో నాలుగున్నర కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ సొరంగం హఠాత్తుగా కుప్పకూలడంతో దాదాపు 150 మీటర్ల భాగంలో పనిచేస్తున్న కార్మికులు ఆ శిథిలాల కింద చిక్కుపడిపోయారు. కుప్పకూలిన శిథిలాల కింద ఎక్కడ ఎంతమంది కార్మికులు చిక్కుపడ్డారో కూడా తొలుత తెలియరాలేదు. వెడల్పయిన స్టీలుపైప్‌లను లోపలికి పంపి నెమ్మదిగా ఆ కార్మికులందరిని బయటకు తేవాలని తొలుత భావించిన అధికారులకు ఆ తర్వాత మరో 48 గంటలకు గాని అదిఎంత కష్టమైనదో అర్థంకాలేదు.



పైప్‌లైన్ వేసిన సొరంగం

శిథిలాలను తొలగించి కార్మికులను బయటకు రప్పించాలని అధికారులు తొలుత అనుకొన్న ప్రణాళిక వల్ల తగిన ప్రయోజనం చేకూరకపోవచ్చని అర్థమవడంతో పైపులను పంపాలనే నిర్ణయానికి వచ్చారు. డ్రిల్లింగ్‌పనులు జరుగుతుండగా టన్నెల్‌లో మరికొంత భాగం విరిగిపడడంతో కార్మికులు పూర్తిగా కదలలేని పరిస్థితి ఏర్పడింది. మట్టి పెళ్లలు పడడంతో కొందరు గాయపడినట్లు కూడా తెలిసింది. బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన వలస కార్మికులు వారిలో ఉండడంతో ఆయా రాష్ట్రాల నుంచి సొరంగ ప్రాంతానికి వచ్చేవారి సంఖ్య కూడా పెరిగింది. దానితో సహాయ కార్యక్రమాలకు కొంతమేర అంతరాయం వాటిల్లింది. సొరంగంలో చిక్కుకుపోయిన వారిలో గబ్బర్ సింగ్‌నేగి అనేసూపర్‌వైజర్ కూడా ఉండడం తో అతడు కొంచెం తెలివిగా ప్రవర్తించి పైన ఉన్నఅధికారులతో కాంటాక్టు కావడానికి ప్రయత్నించడంతో వారంతా సజీవంగా ఉన్నారనే విషయం తెలిసింది. ఆ విషయం తెలియడానికి కూడా ఐదురోజులు సమయం పట్టింది. కేంద్రమంత్రివికెసింగ్ సొరంగం వద్దనే కూర్చొని నిరంతరం సహాయ చర్యలను పర్యవేక్షించడం ప్రారంభించాక పనులుస్పీడందుకొన్నాయి. సొరంగ శిథిలాల్లో 57 మీటర్ల పొడవునా పైప్‌లు వేయాలనే ప్రయత్నంలో గతశుక్రవారం (24, నవంబరు) సాయంత్రానికి అంతా సజావుగానే సాగుతున్నదని భావించారు గాని చివరలో మళ్లీఆటంకాలు ఎదురయ్యాయి. పైప్‌ను వేసే మార్గంలో ఏవో కొన్ని ఇనుప పట్టీలు అడ్డుతగలడంతో పనులు నిలిచిపోయాయి. కొన్నిగంటల పాటు శ్రమించి ఆ ఇనుప పట్టీలను తొలగించిన తర్వాత మళ్లీ డ్రిల్లింగ్ ప్రారంభించారు కానీ అటువంటి అవాంతరాలే మళ్లీ ఎదురయ్యాయి. మరో 12మీటర్లు పైప్‌లు ముందుకు వెళ్తే కార్మికులు వాటి ద్వారా బయటకు రావొచ్చని అంతాభవించారు. కానీ అదే చివరికి చాలా ఆలస్యమైంది. కొండపై నుంచి కిందకు తవ్వకం చేపట్టడం ద్వారా కార్మికులను బయటకు తేవొచ్చని ఒక దశలో భావించారుగానీ, శిథిలాలు వారిపై పడితే ముప్పుశాతం పెరగవచ్చని భావించి పైప్‌లైన్ మార్గాన్నే అనుసరించారు. 25టన్నుల బరువైన భారీడ్రిల్లింగ్ యంత్రం వేదికకు పగుళ్లఏర్పడడం కూడా అధికారులను కొంత భయపెట్టింది. ఆలస్యమైనా, అన్ని అవాంతరాలను దాటుకొని ముందుకు రావడం అందరిలో సంతోషం కలిగించింది. ఇంతటి భారీ నిర్మాణాలు జరిపినప్పుడు ఎన్నోజాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. అయితే ఈ సొరంగ నిర్మాణంలో కొన్ని నిబంధనలు పక్కనపెట్టారనీ, అందుకే మధ్యలోనే కూలిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్మికులు సజీవంగా ఉన్నారు గనుక, సహాయ కార్యక్రమాలు సఫలమవుతున్నాయి గనుక పరవాలేదు కానీ, లేకుంటే ఎందరి ఆర్తనాదాలు మిన్నంటి ఉండేవో మరి! ప్రభుత్వాలు అధికారులు నిబంధనలు ఉల్లంఘించకుండా నిర్మాణాలు చేపట్టాలి. ప్రాజెక్టు కంటె ప్రజల ప్రాణాలు ముఖ్యమనే విషయం గ్రహించాలి. ●

# కాల్పులు.. విరమణ!

పాలస్తీనా

**గన్ని మోహన్**

నిర్విరామంగా సాగుతున్న బాంబుల మోతకు తాత్కాలికంగానైనా తెరపడింది. గాజాలో ఇజ్రాయెల్ సృష్టిస్తున్న బీభత్సం సామాన్యమైనది కాదు. 43 రోజులుగా కొనసాగుతున్న విధ్వంసంలో గాజాపట్టణం దాదాపు నేలమట్టమైంది. ఆస్పత్రులు, విద్యాసంస్థలు, వాణిజ్యసంస్థలు, కార్యాలయాలు చాలా వరకు పేకమేడల్లా కూలిపోయాయి. చిన్నపిల్లలు, మహిళలుసహా మూడువేల మందిపైనే మరణించారు. ఇంత జరిగిన తర్వాత ఇజ్రాయెల్ కనికరించి ఓ'నాలుగు రోజులు కాల్పుల విరమణ' ప్రకటించింది. గాజాలో జరిగిన భారీ నష్టానికి సానుభూతిగా కాదు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడిపించుకొనడానికే. తమవద్ద ఉన్న బందీలను విడతలవారీగా విడుదల చేయడానికి హమాస్ ఎట్టకేలకు అంగీకరించింది. అలాగే ఇజ్రాయెల్ కూడా తమవద్ద ఉన్న పాలస్తీనా ఖైదీలను విడుదల చేయడానికి అంగీకరించింది. అయితే ఈ ఒప్పందం కుదరడానికి అంతర్జాతీయంగా చాలా ప్రయత్నాలు జరిగాయి. ఎంత విధ్వంసం జరిగినా సరే, కాల్పుల విరమణకు అంగీకరించబోమని ప్రకటించిన ఇజ్రాయెల్ చివరకు మనసు మార్చుకొని గత శుక్రవారం (24, నవంబరు)నుంచి నాలుగు రోజుల కాల్పుల విరమణకు అంగీకరించింది. మొదటిరోజున ఇజ్రాయెల్ ప్రభుత్వం 24 మంది మహిళా ఖైదీలు, 15 మంది బాలఖైదీలు మొత్తం 39 మందిని వెస్ట్‌బ్యాంక్ సరిహద్దులోని రమల్లాలో ఉన్న ఓజైలుకు తరలించింది. తరువాత వారిని రెడ్‌క్రాఫ్ సొసైటీకి అప్పగించారు. అటు హమాస్‌కూడా తమ చెరలో బందీలుగా ఉన్న 13 మంది ఇజ్రాయెలీ మహిళలు, చిన్నారులు, థాయ్‌లాండ్‌కు చెందిన 10 మంది, ఒక ఫిలిప్పైన్స్ జాతీయురాలిని సరిహద్దు మీదుగా ఇజ్రాయెల్ అధికారులకు అప్పగించింది. కాల్పుల విరమణ అమల్లోకి రావడంతో దక్షిణ గాజాలో ఉన్న వేలాది నిర్వాసితులు ఉత్తర ప్రాంతానికి పరుగులు తీశారు. అయితే వారిపై మళ్లీ కాల్పులు జరగడంతో ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఇదొక అపశ్రుతి. గాజాకు చెందిన పౌరులు ఏ ప్రాంతం నుంచి ఎక్కడకు వెళ్తున్నా ఎటువంటి పరిస్థితిలోను కాల్పులు జరగరాదని ఒప్పందంలో స్పష్టంగా ఉంది కానీ ఇది మొదటి ఉల్లంఘన. ఆ కాల్పులు తాముజరపలేదని ఇజ్రాయెల్ అంటుండడంతో అ దుశ్చర్య ఎవరిదనేది తేలవలసిఉంది. రెండో రోజుకూడా అదేవిధంగా కొందరి విడుదల పరస్పరం జరిగింది. ఒప్పందం ప్రకారం ఇది నాలుగు రోజులు మాత్రమే. ఇజ్రాయెల్-హమాస్‌మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 150మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేయవలసి ఉంది. అలాగే హమాస్ తమవద్ద బందీలుగా ఉన్న 240మందిలోని 50 మంది మహిళలను, చిన్నారలను విడుదల చేయవలసి ఉంది.



విధ్వంసకాండ

అయితే ఇజ్రాయెల్ జైళ్లలో కొన్నిసంవత్సరాలుగా మగ్గుతున్న పాలస్తీనా ఖైదీలు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. వారి భవితవ్యమే మిటో తెలియదు. వారిని కూడా విడుదల చేయాలని హమాస్ కోరింది కాని ఇజ్రాయెల్ ఎలాంటి స్పష్టమైన హామీని ఇవ్వలేదనే తెలుస్తోంది. అలాగే హమాస్ కూడా తనవద్ద ఉన్న 240 మంది బందీలను పూర్తిగా విడుదల చేయాలని ఇజ్రాయెల్ కోరింది. దానిపై హమాస్ కూడా ఎలాంటి స్పష్టమైన హామీని ఇవ్వలేదనే తెలుస్తోంది. ఇలాంటి అస్పష్ట విధానంతో కాల్పుల విరమణ మొదలయినట్లుగా కనిపిస్తుంది. అదనంగా బందీలను విడుదల చేస్తే, ప్రతి పది మందికి ఒకరోజు చొప్పున కాల్పుల విరమణ పొడిగిస్తామంటూ ఇజ్రాయెల్ చెప్పిందని కొందరు అధికారులు చెబుతున్నారు గానీ, దానిపై కూడా స్పష్టత లేదు. కాల్పుల విరమణ సమయంలోనే గాజాలోకి ఇంధనం, మానవతాసాయాన్ని అందించడానికి కూడా ఇజ్రాయెల్ అనుమతించింది. అయితే ఏ స్థాయిలో అనే అంశంపై కూడా స్పష్టతరాలేదు. మొదటి రోజున దాదాపు 200ట్రక్కుల సాయం గాజాకు అందిందని అధికారులు చెబుతున్నారు కానీ అటువైపు నుంచి సమాచారం లభించలేదు. కాల్పుల విరమణ సమయంలో ఉభయ ప్రాంతాలనుంచి ఎలాంటి రాకెట్ దాడులుజరగరాదనీ, దక్షిణ గాజాగగనతలంలో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఎగురకూడదనీ ఒప్పందంలో పేర్కొన్నారు కానీ ఉల్లంఘనలు జరిగినట్లే తెలుస్తోంది. ఉత్తర గాజాలోనూ రోజుకు ఆరుగంటలపాటు యుద్ధవిమానాలు సంచరించకూడదని ఒప్పందంచేసుకున్నట్లు హమాస్ వెల్లడించింది కానీ ఇజ్రాయెల్ అధికారులు చేసిన ప్రకటనలో ఆ ప్రస్తావన లేకపోవడం గమనించవలసిన అంశం. ఒప్పందంలో చాలావిషయాలపై స్పష్టత లేదనే పలువురు విశ్లేషకులు కూడా భావిస్తున్నారు. ఇలాంటిఅస్పష్ట షరతులతో కాల్పుల విరమణ పాటిస్తే అది సజావుగా సాగుతుందా?అన్నదీ సందేహమే. ఈ కాల్పుల విరమణ వల్ల ఉభయవర్గాలు కొత్త వ్యూహాలు రూపొందించుకోవడానికి సమయం దొరుకుతుందనీ, కొందరు బందీలను, ఖైదీలను విడుదల చేసినంతమాత్రాన అసలు సమస్య పరిష్కారం కాదనీ వారు పేర్కొంటున్నారు. ఇక్కడ గమనించవలసిన మరోవిషయం సంధికాలంలో ఇజ్రాయెల్ దళాలు గాజాలో ఎక్కడివిఅక్కడేఉన్నాయి. అంటే ఏ నిముషంలోనైనా మళ్లీకాల్పులు ప్రారంభించవచ్చని దానితో స్పష్టమవుతోంది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అదేవిషయాన్ని పరోక్షంగాచెప్పారుకూడా. కొందరు బందీలు విడుదలకాగానే మిగిలిన వారిని కూడా రప్పించాలనే డిమాండ్ ఇజ్రాయెల్‌లో వినిపించింది. ప్రభుత్వం ఆవిధంగా కోరితే పదిమందిబందీలకు ఒకరోజు చొప్పునకాల్పుల విరమణను పొడిగించవలసి ఉంటుంది గనుక అందుకు ప్రభుత్వం సిద్ధపడుతుందా! అన్నది చూడాలి. మొత్తం బందీలను అందరిని తొలుత విడిపించుకోవడం చాలా అవసరం. ఖతార్, అమెరికా, ఈజిప్ట్ చొరవతో కుదిరిన ఈ ఒప్పందం మరింత పకడ్బందీగా, రెండు ప్రాంతాలకు సమాన ప్రయోజనాలు కలిగే విధంగా జరిగి ఉంటే మరింత మంచి ఫలితాలు కనిపించేవి. ●

# పటిష్టమైన రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యం!



**సుంకవల్లి సత్తిరాజు**

భారతదేశం జనాభా విషయంలో స్వల్ప స్థాయిలో చైనానుఅధిగమించి, ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా అవతరించింది. ఐదవ ఆర్థికవ్యవస్థగా రూపాంతరం చెందింది. భారతదేశంలో 22 గుర్తించబడిన భాషలున్నాయి. 1600లకుపైగా గుర్తించని లిపి లేని భాషలున్నాయని తెలుస్తున్నది. 'పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' నివేదిక భారతదేశంలో 780 భాషలున్నాయని అంచనా. సుమారు 8మతాలు తమ అస్థిత్వం కొనసాగిస్తున్నాయి. 28 రాష్ట్రాలు, 8కేంద్రపాలిత ప్రాంతాలున్నాయి. భారతదేశం విభిన్న నాగరికతలకు ప్రతిరూపం. అనేకమైన భాషలతో సంస్కృతులతో, మతాలతో విరాజిల్లుతున్న భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. ఈ కారణంగానే భారత్‌ను ఒక ఉపఖండంగా పిలుస్తారు. అనేకమైన వైరుధ్యాల కలయికగా శాంతి, సహనం, సౌభ్రాతృత్వంతో మనుగడ సాగిస్తున్న భారతదేశం పరాయి పాలకుల ఏలుబడిలో శతాబ్దాల తరబడి మగ్గిపోయింది. ముఖ్యంగా తెల్లదొరల వలస పాలనలో దేశంలోని ప్రజల మధ్య అనేక విబేధాలు వచ్చి ఈనాటికీ ఆ విబేధాలకు చెందిన అవశేష జాఢ్యాల అవలక్షణాలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. రాజకీయాల అవలక్షణాలను పెంపి పోషిస్తున్నాయి. ఇలాంటి పరిణామాలకు అడ్డుకట్ట వేయవలసిన తరుణం ఆసన్నమైనది. బ్రిటిషువారుదేశం వదలిపోయే నాటికి దేశ ప్రజలు కులాలవారీగా, మతాల వారీగా చీలిపోయారు. పాకిస్థాన్ మత ప్రాతిపదికన విడిపోయింది. దేశ విభజన అనేక పరిణామాలకు దారితీసింది. ఎన్నో రకాల వైరుధ్యాలతో కూడిన భారతదేశాన్ని ఒక్కటిగా చేసి, దేశ సమైక్యత సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణకు, పటిష్టమైన యంత్రాంగం అవసరమైనది. అందుకోసం విశేషమైన కృషి జరిగింది. ఎన్నో రకాల వైరుధ్యాలు అగుపించే దేశాన్ని కాపాడేందుకు ఒక పటిష్టమైన రాజ్యాంగం అవసరం. అలాంటి రాజ్యాంగ రచన కోసం రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ స్వాతంత్ర్యానికి పూర్వమే పురుడుపోసుకుంది. దేశ ప్రజల మధ్య ఎలాంటి విబేధాలు లేకుండా ఏకతాటిపై నడపడానికి రాజ్యాంగం అవసరమని ఎంతో మంది మేధావులు సూచించిన ఫలితంగానే 1946 డిసెంబరు 6వ తేదీన రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ రచనకోసం ఎంతోమంది ప్రముఖులు అవిశ్రాంతంగా కృషి చేశారు. వీరిలో అంబేద్కర్ పాత్ర అత్యంత కీలమైనది. బ్రిటన్, అమెరికా, రష్యా, కెనడా, ఐర్లాండ్, జర్మనీ లాంటి సుమారు 60 దేశాలకుపైగా రాజ్యాంగాలను పరిశీలించి, తీవ్ర కసరత్తు జరిపిన రాజ్యాంగసభ ఆయా దేశాల రాజ్యాంగాలలోని కొన్ని ముఖ్యమైన అంశాలను మన రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. భారత ప్రజల విశాల ప్రయోజనాల కోసం జరిగిన సుదీర్ఘ కసరత్తు ఫలితమే భారత రాజ్యాంగ ఆవిర్భావం. స్వాతంత్ర్యానంతరం ఎన్నో కుల, మత, ప్రాంత, భాషా, సంస్కృతులతో నిండిన భారత దేశాన్ని పటిష్టంగా నడపడానికి శక్తివంతమైన రాజ్యాంగం తయారు చేయబడింది. పలువురు భారతీయ మేధావులు సభ్యులుగా గల రాజ్యాంగ రచనలో కీలకపాత్ర వహించిన అంబేద్కర్ చరిత్రలో సువర్ణాధ్యాయం లిఖించుకున్నారు. ఆయన ఆలోచనలకు ప్రతిరూపమే భారతరాజ్యాంగం 165రోజుల సమావేశాల్లో విస్తృత మేథోమధనం జరిపి రెండు సంవత్సరాల 11 నెలల 18రోజుల నిర్విరామకృషి తర్వాత 114రోజులు శ్రమించి, చేతి రాతతో 22 అంగుళాల పొడువు, 11 అంగుళాల వెడల్పు కలిగిన అతిపెద్ద భారత లిఖిత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదం పొందింది. రాజ్యాంగం ఆమోదించిన నవంబర్ 26వ తేదిని రాజ్యాంగ దినోత్సవంగా పరిగణిస్తున్నాం. 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశం ఆవిష్కరించబడింది. హిందీ, ఆంగ్ల భాషల్లోరాయబడ్డ భారత రాజ్యాంగ లిఖిత ప్రతులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్యసురక్షితంగా ఉంచబడ్డాయి. భారత రాజ్యాంగంలో కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థ భారతదేశాన్ని ముందుకు నడిపించడానికి ఏర్పాటుచేయబడ్డ పటిష్టమైన యంత్రాంగాలు. ఇందులో ఏ వ్యవస్థ పనిచేయకపోయినా ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుంది. ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకమవుతుంది.




భారత ప్రజాస్వామ్య మనుగడకు ఈ మూడు వ్యవస్థలు మూడు స్థంభాల వంటివి. భారత పౌరులకు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు ఇవ్వబడ్డాయి. దేశంపట్ల ప్రజలకున్న బాధ్యతలను గుర్తుచేసి, కార్యోన్ముఖులను చేయడానికి 1976 సంవత్సరంలో పౌరులకు ప్రాథమిక బాధ్యతలు కూడా అప్పగించడం జరిగింది. ఈ యేడాది నవంబర్ 26వ తేదీన 74వ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఇతర దేశాల రాజ్యాంగాలకంటే భారత దేశ రాజ్యాంగం అతివిశిష్టమైనది. మనదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనది. రాజ్యాంగంలో పొందుపరచబడ్డ నియమ నిబంధనలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రాలు పరిపాలన సాగించాలి. దేశ భద్రత దృష్ట్యా కేంద్రానికి ఎక్కువ అధికార బాధ్యతలు అప్పగించబడ్డాయి. కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ సజావుగా జరగడానికి విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. దేశంలో పరిపాలన సజావుగా సాగడానికి విభిన్నమైన వ్యవస్థలున్నాయి. న్యాయవ్యవస్థ, పరిపాలనా యంత్రాంగం, కార్యనిర్వాహక వ్యవస్థలు పారదర్శకంగా పనిచేయడానికి తగిన యంత్రాంగం రాజ్యాంగంలోనే పొందుపరచబడింది. స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన వ్యవస్థలు కూడా ప్రభుత్వ తప్పిదాలను, పాలనాపరమైన లోపాలను ఎత్తిచూపడానికి, పర్యవేక్షించడానికి మందలించడానికి కూడా విస్తృతమైన ఏర్పాట్లు మన రాజ్యాంగం కల్పించింది. స్థానికసంస్థలకు కూడా రాజ్యాంగం ద్వారా ఎన్నో అధికారాలు కట్టబెట్టడం జరిగింది. భారతదేశం గ్రామాలతో కూడిన విశాలమైన దేశం. గ్రామాలు బాగుంటేనే దేశం సర్వతోముకాభివృద్ధి చెందుతుందనే గాంధీ ఆశించిన గ్రామస్వరాజ్యం నెరవేరలేదు. ఎవరికి వారు అధికారాలను తమ గుప్పిట్లో పెట్టుకుని అధికార వికేంద్రీకరణకు మొగ్గుచూపకపోవడం వలన గ్రామాలు ఇంకా కనీస మౌలిక సదుపాయాలు వెనుకబడి ఉన్నాయి. గ్రామపరిపాలన పార్టీలకతీతంగా జరగాలి. దురదృష్టవశాత్తు గ్రామీణ వాతావరణం కూడా రాజకీయాల పుణ్యమా అని కలుషితమైపోయింది. కొన్ని స్థానికసంస్థల ఎన్నికలు పార్టీలకతీతంగా జరిగినా గ్రామాల్లో రాజకీయ రణరంగంమాత్రం తప్పడం లేదు. పంచాయతీలతో పాటు, మండల, జిల్లాపరిషత్, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు కూడా పార్టీలకతీతంగా ఎన్నికలు జరగాలి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు మినహా మిగిలిన అన్ని వ్యవస్థలు రాజకీయాలకతీతమైన పాలనా యంత్రాంగం కలిగి ఉండాలి. ప్రభుత్వాల జోక్యం పనికిరాదు. స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థల్లో ప్రభుత్వాల ప్రమేయం ఉండకూడదు. ప్రభుత్వరంగంలోని వివిధ కార్పొరేషన్లను రాజకీయాలకతీతంగా దూరంగా ఉంచాలి. కేవలం వీటిపై ప్రభుత్వాలకు పర్యవేక్షణ ఉండాలే తప్ప అజమాయిషీ మాత్రం ఉండకూడదు. వీటిలో జరిగే అవకతవకలను ఎత్తిచూపడానికి చట్టబద్ధమైన అధికారాలతో కూడిన స్వతంత్ర పర్యవేక్షణా సంస్థ ఉండాలి. ఇక మనదేశంలో ఎన్నికలు అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిపోయాయి. ఈ పరిస్థితులు మారాలి. మితిమీరిన ఎన్నికల వ్యయం తగ్గించాలి. సాంకేతిక పరిజ్ఞానం వెల్లివిరిసిన ఈ ఆధునిక యుగంలో కూడా రాజకీయ పార్టీల ప్రచారానికి మైకులహోరు, ప్రచారజోరు అవసరమా? దీనివలన ప్రజలకు అసౌకర్యం కలగడం లేదా? ప్రచార పటోటపాలకు అయ్యే ఖర్చంతా అంతిమంగా ప్రజల నెత్తిపై పడకతప్పదు. ఈ నేపథ్యంలో ఎవరు గెలిచినా, ఓడినా అంతిమ బాధితులు ప్రజలేనన్న సత్యంఅవగతం కావాలి. ప్రజలకు రాజ్యాంగం అనేక ప్రాథమిక హక్కులు, ప్రాథమిక బాధ్యతలు ఇవ్వడంజరిగింది. కాలానుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులు, చేర్పులు చేసుకుంటూ ముందుకుసాగుతున్నాం. ఎన్ని రాజ్యాంగ సవరణలు జరిగినా అవి పాలకుల సౌలభ్యానికే తప్పపాలితుల సౌకర్యానికి కాదన్నభావన ప్రజల్లో గూడుకట్టుకుపోయింది. ప్రజా సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతున్నాయి. దశాబ్దాలతరబడి చట్టబద్ధమైన వ్యవస్థలు నిర్వీర్యమవుతూనే ఉన్నాయి. స్వయం ప్రతిపత్తిగల సంస్థలన్నీ కుప్పకూలిపోతూనే ఉన్నాయి. స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థలను పటిష్టం చేయాలి. వాటికి నిష్పాక్షికంగా పనిచేసే పరిస్థితులుకల్పించాలి. భారతదేశం స్వాతంత్ర్యం తర్వాత అనేకరంగాల్లో అభివృద్ధిచెందింది. అయినా ఇంకా ఎన్నోసమస్యలు దేశంలో అలాగే ఉన్నాయి. పేదరికం పోవాలంటే ఆర్థికఅంతరాలను అరికట్టాలి. ఉపాధి అవకాశాలపెంపువలన మాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రజల అవసరాలు తీరుతాయి. నిరంతరం రాజకీయ వ్యవహారాల్లోనే తల మునకలు కావడం అభివృద్ధికి విఘాతం. అలాగే రాజకీయ పార్టీలఎన్నికల వాగ్దానాలపై ఎన్నికల సంఘందృష్టి సారించాలి. ఎన్నికలవరకే రాజకీయాలుండాలి. ఎన్నికల అనంతరం రాజకీయభావజాలం వదిలేసి ప్రజాశ్రేయస్సే పరమావధిగా పనిచేయాలి. వ్యవస్థలమధ్య ఏర్పడే వివాదాలను రాజ్యాంగపరిధిలో పరిష్కరించుకోవాలి. రాజ్యాంగం పటిష్టంగా అమలు జరిగినప్పుడే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యం. ●

# 75 డ్రోన్లతో ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద దాడి!



**కీవ్, నవంబరు 25:** ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. ఆ దేశంపై ఏకంగా 75 డ్రోన్లను ప్రయోగించింది. 2022 ఫిబ్రవరిలో సైనిక చర్య మొదలు మాస్కో జరిపిన అతిపెద్ద డ్రోన్ దాడి ఇదేనని ఉక్రెయిన్ బలగాలు వెల్లడించాయి. దేశ రాజధాని 'కీవ్' ప్రధాన లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు ఉక్రెయిన్ వాయుసేన కమాండర్ మైకోలా ఒలేష్‌చుక్ తెలిపారు. మొత్తం 75 ఇరానియన్ ఆత్మాహుతి డ్రోన్లలో 71 డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థ ధ్వంసం చేసినట్లు చెప్పారు. కీవ్ తోపాటు సుమీ, డ్నిప్రోపెట్రోవ్స్క్, జపోరియా, మైకోలైవ్ తదితర ప్రాంతాలపైనా రష్యా సేనలు డ్రోన్ దాడులు జరిపాయన్నారు. కీవ్‌పైకి ప్రయోగించిన 60కిపైగా డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థ కూల్చేసినట్లు నగర పాలనాయంత్రాంగం తెలిపింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 4 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు ఈ డ్రోన్లు వెల్లువెత్తినట్లు అధికారులు చెప్పారు. ఫలితంగా 77 నివాస భవనాలు, 120 కార్యాలయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు వెల్లడించారు. డ్రోన్ల ద్వారా కీవ్‌పై రష్యా జరిపిన అతిపెద్ద దాడి ఇదేనని పేర్కొన్నారు. ఈ దాడుల్లో దాదాపు ఐదుగురు పౌరులు గాయపడినట్లు కీవ్ మేయర్ విటాలి క్లిట్స్కో చెప్పారు. బాధితుల్లో 11 యేళ్ల బాలిక కూడా ఉన్నట్లు ఆయన తెలిపారు.

1932-33లో ఉక్రెయిన్‌లో లక్షలాది మంది మరణానికి కారణమైన కరవు విషాదాన్ని గుర్తుచేసుకునే 'హోలోదోమోర్ సంస్మరణ దినం' రోజునే ఈ దాడి జరిగింది. 'మన సైనికులు చాలావరకు డ్రోన్లను కూల్చివేశారు. కానీ, కొన్ని ప్రయత్నాలు విఫలయ్యాయి' అని అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. గగతలం రక్షణను మరింత పటిష్టంచేసి, మరిన్ని లక్ష్యాలను నేలకూల్చుతామని చెప్పారు. అంతకుముందు రష్యా ఆక్రమిత క్రిమియా ద్వీపకల్పంపై ఉక్రెయిన్ సైతండ్రోన్లతో దాడి చేసింది. గత 21నెలల్లో ఉక్రెయిన్ చేపట్టిన అతిపెద్ద డ్రోన్ దాడుల్లో ఇదొకటని మాస్కో పేర్కొంది.

# యుద్ధ లక్ష్యాల్లో ఇదీ ఒకటి: నెతన్యాహు

**జెరూసలెం,నవంబరు 25 :** హమాస్ చెరనుంచి బందీల విడుదలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నూతన్యాహు స్పందించారు. ఇజ్రాయెల్ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం హమాస్ మొదటి విడతలో 24మంది బందీలకు విముక్తి కల్పించింది. బందీల విడులపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఎక్స్ వేదికగా స్పందించారు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న పౌరులను తిరిగి తీసుకురావడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. యుద్ధ లక్ష్యాల్లో ఇది కూడా ఒకటన్నారు. ఇక మొదటి దశలో విడుదలైన బందీల వెంట ఐడీఎఫ్ దళాలు ఉన్నాయి. ప్రస్తుతం విడుదలైన వారు చికిత్స పొందుతున్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఆస్పత్రుల వద్ద వారిని కుటుంబాలకు అప్పగిస్తామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. మరోవైపు తమ పౌరుల విడుదలపై చర్చలు జరిపిన ఇజ్రాయెల్‌కు థాయ్‌లాండ్ ప్రభుత్వం ధన్యవాదాలు తెలిపింది. హమాష్ మెరుపు దాడిలో మరణించాడని భావించిన తన ప్రియుడు



బతికే ఉన్నాడని తెలిసి థాయ్‌లాండ్‌కు చెందిన ఓ యువతి ఆనందం వ్యక్తం చేసింది. థాయ్‌లాండ్‌కు చెందిన విచాయ్ అనే యువకుడు పనిపై ఇజ్రాయెల్‌కు వచ్చాడు. అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులపై దాడి చేయడం తోపాటు 240 మందిని బందీలుగా మార్చుకున్నారు. వీరిలో విచాయ్ కూడా ఉన్నారు. థాయ్‌లాండ్‌లో ఉంటున్న అతడి ప్రేయసి కిట్టియా తుయెంగ్సాంగ్‌కు హమాస్ దాడిలో విచాయ్ చనిపోయాడని సమాచారం అందింది. అయితే ఇటీవల హమాస్ విడుదల చేసిన బందీల్లో అతనూ ఉండడంతో ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇజ్రాయెల్ -హమాస్ మధ్య ఒప్పందం ప్రకారం నాలుగు రోజుల్లో హమాస్ 50 మంది బందీలను, అందుకు బదులుగా ఇజ్రాయెల్ 150మంది పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టాల్సి ఉంది. ఒప్పందంలో లేకపోయినప్పటికీ 10మంది థాయ్‌లాండ్ పౌరులకు, ఓ ఫిలిప్పీన్ దేశస్థుడికి హమాస్ విముక్తి ప్రసాదించింది. ఇజ్రాయెల్ కూడా 39 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. ఇప్పటికే మానవతా సాయం కూడా గాజాలోకి ప్రవేశించడం ప్రారంభమైంది.

# కాంగ్రెస్ విక్టరీ ఖాయం ఓటు వేసిన సిఎం

**జైపూర్, నవంబర్ 25:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ అన్నారు. రాష్ట్రంలోని 199 అసెంబ్లీ స్థానాలకు శనివారం ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలుకావడంతో సర్దార్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సిఎం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇది మోడీజీ ఎన్నికలు కాదని తాము ఇక్కడి వాళ్లమని, ఇక్కడే ఉంటామని, అభివృద్ధి గురించే మాట్లాడతామని చెప్పారు. మోడీ ప్రసంగంలో ఏ మాత్రం పసలేదని కొట్టి పారేశారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ మరోసారి గెలుస్తుందని, బిజెపి నేతలు ఈరోజు తర్వాత మళ్లీ కనిపించరని, ఫలితాల అనంతరం మళ్లీ అయిదేళ్ల తర్వాత వాళ్లు కనిపిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏడు ఎన్నికల వాగ్దానాలు ప్రజల్లోకి దూసుకెళ్లాయని చెప్పారు. బిజెపి చాలా నెర్వస్‌తో ఉందని, కాంగ్రెస్ మెజారిటీ సాధిస్తుందని అశోక్ గెహ్లాట్ తనయుడు వైభవ్ గెహ్లాట్ తెలిపారు. సర్దార్‌పూర్‌లో ఓటు వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత అయిదేళ్లు ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పని చేసిందని, రెడ్ డైరీ ఆరోపణలపై మాట్లాడుతూ అవన్నీ కట్టుకథలని, అది ఫ్యాబ్రికేటెడ్ డైరీ అని అభివర్ణించారు.

దీని గురించి ఆ దేవుడికే తెలు సునన్నారు. రాజస్థాన్‌లోని మొత్తం 200 స్థానా లకుగాను 199 స్థానాల్లో శనివారం పోలింగ్ జరుగుతోంది. సాయంత్రం 6గంటలతో పోలింగ్ ముగుస్తోంది. కాంగ్రెస్‌అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కూనర్ ఇటీవల మరణించడంతో కరణ్‌పూర్ నియోజకవర్గం ఎన్నికలు వాయిదా పడ్డాయి. డిసెంబర్ 3నరాజస్థాన్ అసెంబ్లీ ఫలితాలు వెలువడతాయి.



## ప్రధాని మోడీ పర్యటనలో భద్రతా వైఫల్యం

# బటిండా ఎస్‌పిపై సస్పెన్షన్ వేటు

**ఛండీగఢ్, నవంబరు 25:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2022 జనవరి 5న పంజాబ్‌లో జరిపిన పర్యటన భద్రతా లోపంపై బటిండా ఎస్‌పి గుర్వీందర్‌సింగ్ సంఘాను సస్పెండ్ చేశారు. పంజాబ్ హోంమంత్రిత్వశాఖ శనివారం ఈ విషయం తెలిపింది. ఫిరోజ్‌పూర్‌లో ఎస్పీ ఆపరేషన్స్ కోసం నియమించిన గుర్విందర్‌సింగ్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరోపణలపై ఈ చర్య తీసుకున్నట్టు పేర్కొంది.

**భద్రతా వైఫల్యం ఇలా..** ప్రధానమంత్రి 2022 జనవరి 5న ఫిరోజ్‌పూర్ నుంచి హుస్సైనివాలా వెళ్తుండగా భద్రతా లోపం తలెత్తింది. ఉదయం 5 గంటలకు బటిండా చేరిన ప్రధాని అక్కడి నుంచి హుస్సైనివాలలోని జాతీయ అమరవీరుల స్మారకం వద్దకు హెలికాప్టర్‌లో వెళ్లాల్సి ఉంది. వాతావరణం అనుకూలించకపోవడంతో రోడ్డు మార్గంలో మోడీ ప్రయాణించారు. అమరవీరుల స్మారకానికి 30 కి.మీ. దూరంలో ఒక ఫ్లైఓవర్ దగ్గరకు ఆయన కాన్వాయ్ వచ్చేసరికి కొందరు ఆందోళనకారులు రోడ్డును దిగ్బంధం చేశారు. దీంతో ఫ్లై ఓవర్‌పైని ప్రధాని 15 నుంచి 20 నిమిషాలపాటు ఉండిపోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆయన ముందుగా అనుకున్న కార్యక్రమానికి, ర్యాలీకి హాజరుకాకుండానే పంజాబ్ నుంచి వెనక్కి తిరిగి వచ్చేశారు. 2022 జనవరిలో కాంగ్రెస్ నేత చరణ్‌సింగ్‌సింగ్ చన్ని పంజాబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ప్రధాని పర్యటనలో జరిగిన భద్రతా వైఫల్యంపై పలువురు రాష్ట్ర అధికారులను సుప్రీంకోర్టు నియామక కమిటీ తప్పుపట్టింది. 22 నెలల తర్వాత దీనిపై పంజాబ్ సర్కార్ చర్య తీసుకుంటూ బటిండా ఎస్‌పిని సస్పెండ్ చేసింది.



# మళ్లీ ఆగిపోయిన ఉత్తరాఖండ్ టన్నెల్ ఆపరేషన్

**డెహ్రాడూన్, నవంబర్ 25:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలోని సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులు ఇప్పట్లో బయటికి వచ్చే ఛాన్స్ కనిపించడంలేదు. దీంతో కేవలం లోపల చిక్కుకున్న వారికి పైప్‌లైన్ ద్వారా అధికారులు ఆహారం, ఆక్సిజన్ పంపిణీ చేస్తున్నారు. నిన్న సొరంగం నుంచి 41మందిని బయటకు తీసుకువస్తున్నామని హడావుడి చేసిన ప్రభుత్వం చివరికి సైలెంట్ అయ్యారు. తాజాగా సీనియర్ అధికారులు మీడియాతో మాట్లాడుతూ సొరంగంలో చిక్కుకున్న నిర్మాణ కార్మికుల దగ్గరకు వెళ్లేందుకు కేవలం 10 నుంచి 12 మీటర్ల డ్రిల్లింగ్ మాత్రమే మిగిలి ఉందన్నారు. కానీ గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ తదుపరి అయిదు మీటర్లలో ఎలాంటి ముఖ్యమైన లోహ అడ్డంకులను గుర్తించలేదని వారు పేర్కొన్నారు. కూలిపోయిన సొరంగం కింద చిక్కుకున్న 41 మంది కార్మికులను చేరుకోవడానికి సొరంగం పై భాగంలో నేడు బోర్ చేయడానికి మరొక డ్రిల్లింగ్ యంత్రాన్ని సైట్‌కు తీసుకొచ్చారు. ఇక, సొరంగంలోకి డ్రిల్లింగ్ మెషిన్ వెళ్లినప్పుడు ఉక్కు పైపు ఆరు మీటర్ల విభాగాలు కలిసి వెల్డింగ్ చేయ నున్నారు. అలాగే, ఇరుకైన సొరంగ మార్గంలోకి వీటిని పంపించనున్నారు.

స్టీల్ చ్యూట్ ఏర్పాటు తర్వాత కొత్తగా తవ్విన సొరంగం ద్వారా కార్మికులను సేఫ్‌గా తీసుకువచ్చేందుకు చక్రాల స్ట్రెచర్ లను వాడాలని చూస్తున్నారు. డ్రిల్లింగ్ మెషిన్ చెక్కిన మార్గం ద్వారా డ్రిల్ బిట్‌ను వెనక్కి తీసు కుంటున్నట్లు నిన్నసాయంత్రం రెస్క్యూ ఆపరేషన్ సిబ్బంది తెలిపింది. రెండు రోజుల్లో ఎదురైన రెండు ఎదురు దెబ్బలు చాలా రోజులుగా సొరం గం వెలుపల వేచి చూస్తున్న కార్మికుల బం ధువుల్లో మరింత ఆందోళన పెంచుతున్నది.

# దర్యాప్తు చేయకుండానే నిందలా?: నిజ్జర్ కేసులో కెనడాపై భారత్ ఆగ్రహం



**న్యూఢిల్లీ,నవంబరు 25:**నిజ్జర్ హత్యకేసు దర్యాప్తునకు సహకరించాలని భారత్‌ను కెనడా అడుగుతోంది. దీనిపై భారత దౌత్యవేత్త మీడియాతో మాట్లాడారు. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యవెనుక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ కేసు విషయంలో కెనడా తీరుపై భారత దౌత్యవేత్త సంజయ్ కుమార్ వర్మ ఫైర్ అయ్యారు. దర్యాప్తు కొలిక్కిరాకముందే భారత్‌ను దోషిని చేశారంటూ మండిపడ్డారు. ఈ మేరకు ఓ మీడియా ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రూడో చేసి ఆరోపణల గురించి ప్రశ్నించగా.. ఇక్కడ కొన్ని విషయాలను గమనించాలి హత్యకేసులో దర్యాప్తు ఒక కొలిక్కి రాకముందే భారత్ ను దోషిగా నిర్ధారణ చేశారు. ఇదేనా చట్ట పాలనా..? అని సంజయ్ కుమార్ వర్మ అన్నారు. 'భారత్ ను విచారణకు సహక రించమని అడుగుతున్నారు. క్రిమినల్ టర్మినాలజీ గమనిస్తే.. ఎవరినైనా విచారణకు సహకరించమని అడిగితే, వారు అప్పటికే దోషి అని అర్థం అని వ్యాఖ్యానించారు. అలాగే ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని ఇప్పటికే తాము ఏ లం వ రా ం ల్ల కెనడాను అడిగామని గుర్తు చేశారు. వాటిని పరిశీలించడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇదివరకు కూడా సంజయ్ వర్మ కెనడా ఉన్నతాధికా రులను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జూన్‌లో నిజ్జర్ హత్య తర్వాత కెనడా పోలీసులు చేపట్టిన ద ర్యా వ ప్తు న ం ప్రభావితం చేసేలా ఆ దేశ అత్యున్నత స్థాయిలో అధికారులు బహిరంగ ప్రకట నలు చేశారని ఆరోపించారు. 'కేసు దర్యాప్తు మొత్తాన్ని తారు మారు చేశారు. ఈ హత్యలో భారత్ ఏజెంట్ల హస్తం ఉన్నట్లు చె ప్పా ల ని కెనడాలోని అత్యున్నత స్థాయి అధికారులు నుంచి సూచనలు జారీ అయ్యాయి' అని ఎ. ా ట ం గా స్పందించారు.

## దేశం వీడుతున్న శరణార్థులను సైతం వదలని పాకిస్థాన్

# ఎగ్జిట్ ఛార్జీల విధింపు



**ఇస్లామాబాద్, నవంబరు 25:** ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ కొత్త ఆదాయ మార్గాన్ని ఎంచుకున్నట్టు కనిపిస్తోంది. పాక్‌ను వీడుతున్న అఫ్గానిస్థాన్ శరణార్థుల నుంచి ఎగ్జిట్ ఛార్జీలను వసూలు చేయాలని నిర్ణయం తీసుకుందని మీడియా కథనాలు వెల్లడించాయి. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతోంది. పాశ్చా త్య దేశాలు, ఐరాస పాక్ చర్యలను ఖండించాయి. 2021లో అఫ్గానిస్థాన్‌లో పౌర ప్రభుత్వాన్ని కూలదోసి, తాలిబన్లు అధికారం చేపట్టిన సంగతి విదితమే. వారి మునుపటి అచారక పాలనలో అనుభవిస్తున్న కష్టాలతో బెంబేలెత్తిన అఫ్గాన్ వాసులు పొట్ట చేతపట్టుకొని పలు దేశాలకు శరణార్థులుగా వలస వెళ్లారు. 2023 వరకు 64.3 లక్షల మంది శరణార్థులుండగా.. వారిలో 34.3 లక్షల మంది ఇరాన్‌ను ఆశ్రయం కోరారు. 21.3 లక్షల మంది పాకిస్థాన్‌కు వెళ్లారు.

అయితే పాక్ ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతోన్న నేపథ్యంలో సరైన అనుమతులు లేకుండా పాకిస్థాన్‌లో నివసిస్తోన్న అఫ్గానీయులను వారి స్వదేశానికి పంపించేస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 1వ తేదీ నాటికే దేశం విడిచిపోవాలని ఆదేశించిన పాక్ అధికారులు ఇంకా ఇక్కడే ఉన్నవారిపై ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం గడువు ముగిసిన నేపథ్యంలో స్థానిక పోలీసులు ఇంటింటి తనిఖీలు చేపడుతున్నారు. ఇంకా ఇక్కడే అక్రమంగా నివసిస్తోన్న వారికి ప్రత్యేక కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో పాక్ అనూహ్య చర్యలు ప్రారంభించింది. పునరావాస పథకాల ద్వారా పాశ్చాత్య దేశాలకు వెళ్లేందుకు ఎదురుచూస్తున్న వారు పాక్‌ను వీడేందుకు 830 డాలర్లు (సుమారుగా రూ. 69వేలు) చెల్లించేలా విధానాన్ని తీసుకువచ్చింది. ఒక్కో వ్యక్తి ఈ మొత్తాన్ని కట్టాల్సి ఉంటుంది. మొదట అసలు ఆ మొత్తాన్ని 10 వేల డాలర్లు అనుకున్నారట.

అయితే తర్వాత దాన్ని 830 డాలర్లకు తగ్గించారట. అయితే ఈ చర్యను పలు దేశాలు ఖండిస్తున్నాయి. పాక్ ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ శరణార్థుల నుంచి డబ్బు వసూలు చేయడం ఎబ్బెట్టుగా ఉందని వ్యాఖ్యానించాయి. అయితే ఈ విధానాన్ని మార్చుకునే ఉద్దేశం ఏదీ లేదని పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించడం గమనార్హం.

भारतीय विदेश व्यापार संस्थान
मानित विश्वविद्यालय
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్
(విశ్వవిద్యాలయంగా పరిగణించబడింది)

AACSB ACCREDITED

పూర్తికాలం MBA 2024-26 ప్రోగ్రామ్‌లకు ప్రవేశం ప్రకటిస్తోంది

భారతీయ విదేశ వ్యాపార సంస్థ (IIFT), భారతప్రభుత్వ వర్తక మరియు పరిశ్రమ మంత్రిత్వశాఖచే 1963లో స్థాపించబడి, భారత దేశం యొక్క బయట వ్యాపార రంగానికి నైపుణ్య కల్పనకు దేశంలో పేరెన్నిక పొందిన అగ్ర వ్యాపార విద్యాలయాలలో, ప్రముఖమైనది. ఈ సంస్థ విశ్వవిద్యాలయంగా పరిగణింపబడింది మరియు AACSB చే గుర్తింపు పొందింది.

ఢిల్లీ మరియు కోల్‌కటా క్యాంపస్‌ల వద్ద 2 సంవత్సరాల MBA (అంతర్జాతీయ వ్యాపారం) 2024-26 ప్రోగ్రాం, ఢిల్లీ క్యాంపస్ వద్ద మరియు 2 సంవత్సరాల MBA (బిజినెస్ ఎనలిటిక్స్) 2024-26 ప్రోగ్రాంకు క్రింద వివరాల ప్రకారం IIFT ప్రవేశానికి, ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం ఆహ్వానిస్తోంది.

| | |
|---|---|
| ప్రవేశం ద్వారా : | MBA (IB) ప్రోగ్రాం : CAT 2023 స్కోర్ మరియు ఇతర నిర్వచింపబడిన పారామీటరులు<br>MBA(BA) ప్రోగ్రాం : CAT 2023 లేదా చెల్లుబాటు గల GMAT స్కోర్ మరియు ఇతర నిర్వచింపబడిన పారామీటరులు<br>GD మరియు PI ల కొరకు ఎంపికైన అభ్యర్థుల జాబితా నుండి పిలువబడతారు. |
| రిజర్వేషన్‌లు | రిజర్వేషన్<br>భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం SC/ST/PwD/OBC(NCL)/EWS/కాశ్మీరీ వలసదారుల కొరకు విదేశీ జాతీయులు మరియు ప్రవాస భారతీయులకు కూడ MBA (IB) 2024–26 ప్రోగ్రాంలో సీట్లు రిజర్వ్ చేయబడినవి మరియు GMAT స్కోర్ మరియు ఇంటర్వ్యూ పై ఆధారపడి ప్రవేశం పరిగణించబడుతుంది. |
| ఆన్‌లైన్ దరఖాస్తుల దాఖలు యొక్క తేదీ | 25-10-2023 నుండి 06-12-2023కు<br>15-01-2024 నుండి 15-03-2024కు (ప్రవాస భారతీయులు మరియు విదేశీ జాతీయుల కొరకు) |
| దరఖాస్తు ఫీజు | రూ.3000/- (రూ.1500/-SC/ST/PwD/ట్రాన్స్ జెండర్‌లకు)<br>(US$ 200 లేదా రూ.15000/- విదేశీ జాతీయులు/NRIలకు) |

పైన పేర్కొన్న ప్రోగ్రామ్(లు) కొరకు IIFT, అభ్యర్థుల ఎంపికైన జాబితా/ఎంపికకు CAT 2023 స్కోర్ వినియోగిస్తుంది. ఎంపిక విధానంలో లేదా ప్రోగ్రాం నిర్వహణలో IIMs కు ఎటువంటి పాత్ర లేదు.

అర్హతలు, ప్రవేశం కల్పించనున్న అభ్యర్థుల సంఖ్య, ముఖ్యమైన తేదీలు, ప్రవేశ పద్ధతి వగైరా వంటి ఇతర వివరాలు IIFT యొక్క వెబ్‌సైట్ www.iift.ac.in పైన వున్న ముఖ్య వివరాల పట్టికలో పేర్కొనబడినవి. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనవచ్చును మరియు ఆఖరి తేదీలోపుగా దరఖాస్తుకు వర్తించే ఫీజు చెల్లించవలెను.

అభ్యర్థులకు ఏదైనా స్పష్టతలు అవసరమయితే, అడ్మిషన్ సెల్ 011-39147213/9773698083ను సంప్రదించవచ్చును లేదా IIFT వద్ద admissions@iift.edu కు రాయండి.

గౌరవ్ గులాటి, రిజిస్ట్రార్ (I/C)

cbc 05103/12/0018/2324

ప్రధాన ఎన్నికల అధికారి
తెలంగాణ

ఓటు
V.O.T.E

తెలంగాణ శాసనసభ ఎన్నికలు
పోలింగ్ తేది: 30 నవంబర్, 2023



ప్రియదర్శి, సినీ యాక్టర్

మీ పోలింగ్ కేంద్రం వివరాలు తెలుసా ?

వివరాలకు స్కాన్ చేయండి
Voter Helpline App
electoralsearch.eci.gov.in

www.ceotelangana.nic.in లోని "Voter Sahaya Mithra" చాట్‌బాట్ ద్వారా తెలుసుకోండి

పోలింగ్ కేంద్రాల వద్ద మీ యొక్క గుర్తింపుకు పత్రాలు

ఎపిక్ కార్డు లేని ఓటర్లు ఈ క్రింది తెలిపిన ఏదైనా గుర్తింపు పత్రాన్ని తీసుకెళ్లవచ్చు.

1 ఓటరు గుర్తింపు కార్డు
2 ఆధార్ కార్డు
3 MNREGA జాబ్ కార్డ్
4 పాస్‌బుక్ బ్యాంక్ / పోస్టాఫీస్ వారు ఫోటోతో జారీచేసినవి
5 హెల్త్ ఇన్స్యూరెన్స్ స్మార్ట్ కార్డు
6 డ్రైవింగ్ లైసెన్స్
7 పాన్‌కార్డు
8 స్మార్ట్ కార్డు కార్మిక మంత్రిత్వ శాఖ పథకం ద్వారా జారీచేయబడినది
9 పాస్‌పోర్ట్
10 ఫోటో కలిగిన పెన్షన్ డాక్యుమెంట్
11 సర్వీస్ ఐడి కార్డు
12 MPs/MLAs/MLCs లకు జారీచేయబడిన అధికారిక గుర్తింపు కార్డు
13 యునిక్ డిసెబిలిటీ ఐడి

గమనిక : ఓటరు సమాచార స్లిప్ మరియు e-EPIC పోలింగ్ స్టేషన్‌లో గుర్తింపు ప్రూఫ్‌గా ఉపయోగించబడదు. అవి మార్గదర్శకత్వం కోసం మాత్రమే. పోలింగ్ బూత్‌లోకి సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు.

కాల్ 1950 టోల్‌ఫ్రీ

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి

## తెలంగాణను కెసిఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారు
## కాంగ్రెస్, బిఆర్ఎస్ అజెండా ఒక్కటే : యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్


వేదికపై అభివాదం చేస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు

**వేములవాడ, ప్రభాతవార్త:** డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణలో బుల్లెట్ ట్రైన్ వేగంలా అభివృద్ధి జరుగుతుందని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా యోగి వేములవాడలో పర్యటించారు. వేములవాడలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బిజెపి అభ్యర్థి వికాస్ రావుకు మద్ధతుగా ప్రసంగించారు. యోగి సభాస్థలికి చేరుకోగానే యువకులు కేరింతలతో సభాప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ రాజేశ్వరస్వామిని తలుచుకుంటూ వేములవాడ రావడం గొప్ప అనుభూతిగా ఉందని అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కెసిఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు. ముస్లిం ఓట్ల కోసం కెసిఆర్ ఎంఐఎంతో కలిసి నడుస్తున్నారని మాట్లాటడారు. బిఆర్ఎస్ కాంగ్రెస్‌తో కలిసి తెలంగాణ ప్రజలను దోచుకుంటుందని అన్నారు. 60 యేళ్లుగా నీళ్లు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ప్రజలను అన్ని పార్టీలు మోసం చేశాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే భ్రష్టాచార్ పార్టీ అని విమర్శించారు. 2017వ సంవత్సరం కంటే ముందు ఉత్తర ప్రదేశ్‌లో రైతుల ఆత్మహత్యలు జరిగేవని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ రాగానే ఆత్మహత్యలు లేవని అన్నారు. యూపిలో రెండు కోట్ల మంది రైతులకు కిసాన్ పథకం ద్వారా అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. నరేంద్ర మోడీ నిద్రిత వ్ంలో నయా భారత్ పేరుతో దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని అన్నారు. దేశంలోని ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భారత దేశంలో ఎవరిపై దాడులకు దిగేది లేదని, అలాగని దాడులు చేస్తే వదిలేది లేదని అన్నారు. కరోనా టైంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా అయోధ్యలో రామాంజనేయ ఆలయ నిర్మాణం జరిగేదా అని అన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫమలైందని అన్నారు. వేములవాడ వికాసం కోసం బిజెపి అభ్యర్థి వికాస్ రావును గెలిపించాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో వికాస్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకొని అయోధ్య రామ మందిరం ప్రారంభానికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి వికాస్ రావు, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 28 ఒక్క రోజునే 'రైతు బంధు' పంపిణీ

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 28వ తేదీన సాయంత్రం వరకూ రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో డిబిటి పద్ధతిన నిధులు జమ చేయనుంది. రైతు బంధు సొమ్మును శనివారం నుండి ఇవ్వాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నా ఈ నెల 25, 26, 27 తేదీల్లో మూడు రోజుల పాటు బ్యాంకులకు సెలవులు రావడంతో అందుకు అవకాశం లేకపోయింది. 25 శనివారం, 26 ఆదివారం, 27 గురునానక్ జయంతితో పాటు, కార్తీక పౌర్ణమి సందర్భంగా బ్యాంకులకు వరుసగా సెలవులు వచ్చాయి. మరోపక్క ఈ నెలాఖరున అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 29, 30 తేదీల్లో రైతు బంధు సొమ్మును విడుదల చేయవద్దని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఇక మిగిలింది 28వ తేదీన విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ రోజున సాయంత్రం వరకూ మాత్రమే బ్యాంకు ఖాతాలకు జమ చేయనుంది. దీనికి సంబంధించి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. రైతుబంధు పథకం ద్వారా యాసంగి సీజనులో 70 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఇందుకు దాదాపు 7,200 కోట్ల రూపాయల వరకూ నిధులు సమకూర్చే పనిలో ఆర్థిక శాఖ ఉంది.

**సోమవారం పొద్దుగాల**

**టింగ్‌టింగ్: మంత్రి హరీశ్‌రావు**

కాగా నర్సంపేట్ రోడ్ షోలో పాల్గొన్న ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు మాట్లాడుతూ రైతు బంధు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. తెలంగాణ రైతులకు రైతు బంధు దండుగా, రేవంతరెడ్డి అయితే బిచ్చం వేస్తున్నాడు కేసీఆర్ అని రైతులను బిచ్చగాళ్లు అని చిత్రీకరించి అవమానపరచారని విమర్శించారు, కానీ ఎన్నికల కమిషన్ పొద్దనే మీరు రైతు బంధు డబ్బులు వేసుకోవచ్చని చెప్పారని తెలిపారు. దేవుడు మన పక్షాన ఉన్నాడని, రైతులకు డబ్బులు ఇవ్వడం న్యాయమేనని దీవించిండన్నారు. ఈ రోజు శనివారం, రేపు ఆదివారం, ఎల్లుండి సోమ వారం పొద్దుగా చాయ్ తాగి టిఫిన్ తినగానే టింగ్‌టింగ్‌టింగ్ అంటూ మీ ఫోన్లు మోగుతాయని మంత్రి వెల్లడించారు.

# అర్ధరాత్రి దాకా గోయల్ ఇంట్లో సోదాలు

## డబ్బు దొరకలేదని వెళ్లిపోయిన ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్ఎస్ పార్టీ మాజీ సలహాదారు ఎ.కె గోయల్ ఇంట్లో అక్రమ నగదు వుందనే సమాచారంతో ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్ శుక్రవారం రాత్రి చేబట్టిన సోదాలు అర్ధరాత్రి రెండు గంటల వరకు కొనసాగాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన అక్రమ నగదు గోయల్ ఇం ట్లో దాచి వుంచారని కాంగ్రెస్ నాయకులు కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో దీనిపై ఎన్నికల సంఘం అధికారులు తమ స్పెషల్ స్క్వాడ్ సిబ్బందితో పా టు స్థానిక పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహాయంతో రాత్రి ఏడు గంటల సమయంలో సోదాలు చేబట్టడం తెలిసిందే. ఈ సందర్భంగా గోయల్ ఇంటి వద్ద కాంగ్రె స్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొనడం విదితమే. ఈ తరుణంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్, పి సిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి అక్కడికి రావడంతో మరింత ఉద్రిక్తత ఏర్పడింది. ఇదే సమయంలో నంబర్ ప్లేట్ లేని ఓ వాహనం గోయల్ ఇంట్లోకి వెళ్లడం, కొద్దిసేపు త రువాత బయటకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఆ వాహనాన్ని ఆపేందుకు యత్నించగా పోలీసులు లాఠీఛార్జి చేసి వారిని చెదరగొట్టారు. పోలీసుల లాఠీఛా ర్జిని అజారుద్దీన్, మల్లు రవి ఖండించడంతో పాటు గోయల్ ఇంటి వద్ద కార్యకర్తలతో కలిసి కొద్దిసేపు ఆందోళన చెబట్టారు. అయితే పోలీసులు ఆందోళన చేస్తున్న వారిని అక్కడి నుంచి బలవంతంగా వెళ్లగొట్టారు. మరోవైపు గోయల్ ఇంట్లో ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది అర్ధరాత్రి రెండు గంటల వరకు తనిఖీలు చేసింది. ఆ యన ఇంట్లోని అన్ని గదులను, బీరువాలను స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది పరిశీలించారని తెలిసింది. తనిఖీల సమయంలో మీడియా సిబ్బందితో పాటు ఇతరులను కూడా లోపలికి అనుమతించలేదు. తనిఖీలు ముగిసిన తరువాత గోయల్ ఇంట్లో ఎలాంటి డబ్బు దొరకలేదని ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్ అధికారులు పోలీసులకు సమా చారం అందించి వెనుదిరిగారు. అయితే గోయల్ ఇంట్లో ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్ అధికారులు నిర్వహించిన సోదాలు అంతా డ్రామాలా కాంగ్రెస్ నాయకులు అ భివర్ణించారు. నంబర్ ప్లేట్ లేని వాహనంలో డబ్బులను ముందుగానే తరలించి, అర్ధరాత్రి వరకు తనిఖీలు చేసినట్లు నటించి ఏమీ లభించలేదని చెప్పడం మరింత పె ద్ద నాటకమని కాంగ్రెస్ నాయకులు శనివారం గోయల్ ఇంటి వద్ద మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

# మోడీ, కెసిఆర్ వేర్వేరు కాదు

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే మారనున్న పేదల జీవితాలు
## బన్సీలాల్‌పేట్ సభలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

**హైదరాబాద్ (సికింద్రాబాద్), నవంబరు 25, ప్రభాతవార్త:** మోడీ, కెసిఆర్‌లు వేర్వేరు కాదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే విమర్శించారు. సికింద్రాబాద్ బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని సీసీనగర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు కలిసి సనత్‌నగర్‌లో ఒక మహిళపై పోరాటం చేస్తున్నాయని అన్నారు. పేదలు జీవించాలంటే సాధ్యంకాని పరిస్థితి కల్పించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా గ్యాస్ ధర రూ. 450 ఉండేదని నేడు వెయ్యి రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ ధరను తగ్గించి కేవలం రూ. 500లకే అందజేస్తామన్నారు. నేడు రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని, వాటిని తగ్గించాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావల్సిందేనని చెప్పారు. కర్నాటకలో ఇచ్చిన హామీలు అన్ని అమలు జరపుతున్నామని, తెలంగాణలో కూడా ఇచ్చిన ప్రతీ హామీని అమలు జరుపుతామన్నారు. మోదీ కేసీఆర్‌లు తోడు దొంగలని, ఒకరు కొట్టినట్లు చేస్తే మరోకరు ఏడ్చినట్లు నటిస్తారని అన్నారు. హైద్రాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ కేసీఆర్ అవినీతి పరుడని అంటున్న మోదీ, అమిత్‌షాలు కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో చాలామందిని అరెస్ట్ చేసిన ఈడీ తెలంగాణకు చెందిన వారిని ఎందుకు అరెస్ట్ చేయలేదో గమనించాలన్నారు. పేదల ఖాతాల్లో మోదీ రూ. 15 లక్షలు వేస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పారని వాటిని అమలు జరిపారాని ప్రశ్నించారు. 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. ఆప్ సర్కారుతో తెలంగాణ సీఎం కేసీఆర్ కుమ్మక్కు అయ్యారని, మద్యం స్కామ్‌లో పాలుపంచు కున్నారని, కుమార్తె కోసం కేసీఆర్ మోదీతో చేతులు కలిపారని అన్నారు. హైద్రాబాద్‌లో నేహ్రు కాలంలోనే బీహెచ్ ఇఎల్ వంటి అనేక పరిశ్రమలు వచ్చాయని, వాటిని మోదీ సర్కార్ అమ్ముకుంటోందని విమర్శించారు. కేసీఆర్, మోదీ సర్కార్‌లు ధనికులకే కొమ్ముకాస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పేదల బ్రతుకులు మారాలంటే, వారి పిల్లలకు చక్కటి విద్య, ఉద్యోగాలు కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. సనత్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమను అత్యధిక మెజారిటీతో విజయం చేకూర్చిపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యాక్రమంలో మాణిక్‌థాక్రె. మన్సూర్‌ఖాన్, బీఎం సందీప్, గురుదీప్ సప్పాల్, ప్రనవ్‌జా, అనిల్ యాదవ్, రాజ్‌కుమార్ వెంక ఇతర నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు

## అత్యధికంగా సింగారంలో 60 మిల్లీమీటర్ల నమోదు

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వర్షాలు పడనున్నాయి. రాష్ట్రంలో ఇగువ టోరోపో ఆవరణలో తూర్పు గాలులు వీస్తున్నాయని తెలిపింది. వీటి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ఈ నేపధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతల్లో తగ్గుదల చోటు చేసుకుంటుందని అంచనా వేసింది. దీని ప్రకారం కనిష్ట ఉష్ణోగ్రతలు 19 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయే అవకాశం ఉందని పేర్కొంది. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని సిద్దిపేట్ జిల్లా సింగారంలో 60 మిల్లీ మీటర్లు, ములుగు జిల్లా మేడారంలో 54 మిల్లీ మీటర్లు, నల్లగొండ జిల్లా తేల్దేవరపల్లిలో 43 మిల్లీ మీటర్లు, హన్మకొండ జిల్లా దామెర్లలో 37 మిల్లీ మీటర్లు, నల్లగొండ జిల్లా చందంపేట్‌లో 29 మిల్లీ మీటర్లు, నాగర్‌కర్నూలు జిల్లా వంకేశ్వర్‌లో 28 మిల్లీ మీటర్లు, వరంగల్ జిల్లా నల్లబెల్లిలో 27 మిల్లీ మీటర్లు, మేడిపల్లి, పాలకుర్తిలలో 23 మిల్లీ మీటర్లు చొప్పున వర్షపాతం రికార్డయింది.

# అవినీతికి పరాకాష్ట తెలంగాణ రాష్ట్రం

## కుటుంబపాలనగా మారిన కెసిఆర్ హయాం
## సికిందరాబాద్ రోడ్‌షోలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా


రోడ్‌షో సందర్భంగా వారాసిగూడలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**హైదరాబాద్ (సికిందరా బాద్), నవంబరు 25, ప్రభాత వార్త:** తెలంగాణ వచ్చినప్ప టికి పేదల బ్రతులలో ఎలాం టి మార్పులు రాలేదని, తెలంగాణ ఫలాలను కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తోందని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. ఒకవైపు నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కేసీఆర్ కుటుంబ పాలనలో కోట్లు కూడగట్టు కుంటున్నారని ఆరోపించారు. సికిందరాబాద్ నియోజకవర్గం బీజేపీ రోడ్‌షోలో భాగంగా బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణీ భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, బీజేపీ నేతలు, కార్యకర్తలో రోడ్లు కాషాయ రంగును పులుముకున్నాయి. తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే విధంగా బోనాల, కళాకారుల నృత్యాలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ. నడ్డాకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిలకలగూడ చౌరస్తా నుండి వారాసిగూడ శివాజీ విగ్రహం వరకు రోడ్‌షో నిర్వహించారు. శివాజీ విగ్రహం వద్ద నడ్డా మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ పాలన అవినీతి మయంగా మారిందన్నారు. కేవలం 38వేల కోట్లతో పూర్తి కాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు 1లక్షా 2వేల కోట్లకు చేరిందన్నారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎం గా మారిందన్నారు. నిరుద్యోగులు ఉద్యోగ అవకశాలలు లేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే కేసీఆర్ కుటుంబ సభ్యులు మాత్రం మంత్రి, ఇత పదవులను అనుభవిస్తున్నారని అన్నారు. ఏ రంగంలో కేసీఆర్ అవినీతి లేదో చెప్పాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్, విద్యా, వైద్య ఇలా ఏ రంగంలో చూసుకున్నా కేసీఆర్ అవినీతి కనిపిస్తుందని తెలిపారు. ప్రజలు ఇకనైనా కళ్లు తెరవకపోతే తెలంగాణ అవినీతి తెలంగాణగానే మిగిలిపో తుందని అన్నారు. 9 సంవత్సరాల కిందట మనచేతుల్లో ఉండే మొబైల్ మేడ్ ఇన్ చైనా అని రాసి ఉండేదని, నేడు మేకిన్ ఇండియాలో భాగంగా మొబైల్లు మేడ్ ఇన్ ఇండియా అని ఉంటున్నాయని తెలిపారు. దేశాన్ని ప్రగతిపథం వైపు నడిపించే సత్తా కేవలం బీజేపీకి మాత్రమే ఉందని చెప్పారు. బీజేపీ తెలంగాణలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు జరుపుతామని హామీ ఇచ్చారు.

# మిత్రపక్షాల ధ్యేయం బిఆర్ఎస్ ఓటమి

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్ మిత్రపక్షాలు సిపిఐ జనసమితి సమన్వయంతో బిఆర్ఎస్ ఓటమితో తెలంగాణలో ప్రజారాజ్యం స్థాపించాలని ప్రయత్నం చేస్తున్నామని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడవెంకటరెడ్డి, కిసాన్‌కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి టిజెఎస్ నాయకులు ప్రొ.విశ్వేరావు తదితరులు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు సమావేశమైనారు. అనంతరం మిత్రపక్షాల సమన్వయ కమిటీ కన్వీనర్ టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలు మా కలయిను స్వాగతిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం అంతా మాకు మద్దతు ఇస్తున్నదని తెలిపారు. మా కలయిక బిఆర్ఎస్ ఓడిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకటరెడ్డి మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ గెలుపుకోసమే పనిచేస్తున్నది అని ఆరోపించారు. కొత్తగూడెం సిపిఐ మిగితా ప్రాంతాల్లో కాంగ్రెస్ గెలిపించాలని చాడ కోరారు. దళితబంధు, బిసిబంధు మైనార్టీబంధు అన్ని బంధుచేస్తడని ఆయన ఆరోపించారు. తెలంగాణ సాధించుకున్న లక్ష్యం నెరవేరడానికి కాంగ్రెస్‌ను గెలిపించాలి. తెలంగాణ ఇద్దరు ఎంపిలలతో రాలేదు.జెఎసితో కొట్లాడితే వచ్చింది. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని చాడ వెంకటరెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబపాలన కొనసాగుతోంది. కాళేశ్వరం అద్భుతం అన్నారు కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు కూలలేదు నిరుద్యోగులను ఉద్యోగాలు ఇవ్వకుండా కెసిఆర్ నియంతవలే పాలన చేస్తున్నాడు వీటిని ప్రజలలోకి తీసుకొని వెళ్ళుతాము అనిఆయనతెలిపారు.

# దుబ్బాక అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యం

**బిజెపి అభ్యర్థి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు**


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**దుబ్బాక, (అక్బర్‌పేట భూంపల్లి), నవంబరు 25, ప్రభాతవార్త:** బిజెపి ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే దుబ్బాక నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తాన్నాని బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని అక్బర్‌పేట చౌరస్తాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యే రఘునందన్ రావు కార్నర్ మీటింగ్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ 10 యేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం మన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని బిజెపి ఎమ్మెల్యేగా నన్ను గెలిపింస్తె దుబ్బాకను మరింత అభివృద్ధి చేస్తాన్నారు. నేను గెలిచాకే దుబ్బాక నియోజకవర్గం లోని అన్ని పనులు పూర్తి చేశానన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండలంగా చేసింది నేనే అని అన్నారు. నేనే అధికారంలోకి వచ్చకే ప్రతి గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు కట్టిచానన్నారు. అసెంబ్లీలో కొట్లాడి దుబ్బాకకు నిధులు తీసుకువచ్చానన్నారు. అదే విధంగా మరోసారి అవకాశం ఇస్తే దుబ్బాకను మరింత అభివృద్ధి చేసి రాష్ట్రనికి ఆదర్శంగా తిర్చిదిదుతమన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే బిసి బిడ్డను రాష్ట్రనికి ముఖ్యమంత్రిగా మోడి ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రజలు అభివృద్ధి వైపే ఉంటారని, అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యంమన్నారు.

# జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ

- 635 కిలోల ఎండుగంజాయి స్వాధీనం
- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు, రెండు వాహనాలు

**సంగారెడ్డి టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త:** వాహనాల తనిఖీలో పెద్ద మొత్తంలో అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి రూరల్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిగి సంగారెడ్డి శివారులోని కింగ్స్ హోటల్ పరిసరాల్లో వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు బొలేరో వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి పేర్కొన్నారు. సంగారెడ్డి రూరల్ పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎస్పి కథనం ప్రకారం... శనివారం ఉదయం వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో అటుగా వస్తున్న రెండు బొలేరో వాహనాలు (టిఎస్ 08 యుజే 8769), ఎంహెచ్ 27బిఎక్స్ 7748)లలో ట్రాలీ కింది భాగంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతంలో 635 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న బీహార్ రాష్ట్రం బక్సార్ జిల్లా స్టేషన్ రోడ్డు కళ్యాణ్ పూర్‌కు చెందిన డ్రైవర్‌లు శంబునాథ్ ఉప్పలయ్య (36), మహారాష్ట్రకు చెందిన సంజయ్ పాండురంగా గోండే (30), ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన ప్రస్తుత నివాసం మెదక్ జిల్లా తూప్రాన్ మండలం కాళ్లకల గ్రామానికి చెందిన క్లీనర్ ప్రదీప్‌కుమార్ (19)లను అదుపులోకి తీసుకున్నామన్నారు. మహారాష్ట్రకు చెందిన హనుమాన్ మోహిత్, సమీర్ గవండేల ఆదేశం మేరకు ఒడిషా రాష్ట్రంలోని జన్‌భాయ్ ఏజన్సీ ప్రాంతం నుంచి ఎండు గంజాయిని త్రినాథ్ వ్యక్తి నుంచి కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్రం మీదుగా మహారాష్ట్రకు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిపారు. గంజాయిని పండించినా, అక్రమంగా రవాణా చేసినా చర్యలు తప్పవని జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి హెచ్చరించారు. అక్రమంగా తరలుతున్న గంజాయిని పట్టుకోవడంలో కీలకలంగా వ్యవహరించన ఇన్స్‌పెక్టర్ మహేష్‌గౌడ్, పిసి ఇస్మాయిల్, శంకర్‌లను ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి

## స్వేచ్ఛకు, నియంతృత్వానికి మధ్య పోరు: మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ విజయాన్ని బిజెపి అధి నాయకులు మోడీ, అమిత్‌షా, నడ్డా బిఆర్ఎస్ నాయ కులు కెసిఆర్ కలిసి కుట్రచేసినా అడ్డుకోలేరని ఇది స్వేచ్ఛకు నియంతృత్వంకు మధ్యజరిగే పోరని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ఒక ప్రకనటలో ధీమావ్యక్తం చేశారు. అటువైపు నియంతలు వున్నారు ఇటువైపఉ ప్రజానాయకులు ఉన్నారు ప్రజలు ఏపక్షంలో వుంటారో ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు స్వేచ్ఛను కోరుకుంటున్నారు.

# కెసిఆర్ పాలనలో ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం

## ఇది 16 శాతం కమీషన్ సర్కార్
## ఎఐసిసి కోశాధికారి అజయ్‌మాకెన్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంచేశాడని ఏఐసిసి కోశాధికారి అజయ్ మాకెన్ అరోపించారు. శనివారం గాంధీ భవన్‌లో ఆర్టీసి కార్మికులతో సమావేశమైనారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణను బిఆర్ఎస్ అప్పులలో ముంచింది. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై లక్షా30 వేల అప్పు వుంది. ఖాజానా ఖాళీచేసి పన్నులభారం మోపింది. డిస్కంలను 52వేల కోట్ల అప్పుతో ముంచింది. జెన్‌కోను అప్పులలో నెట్టింది. కరెంటు ఇచ్చే సోర్స్ లేకుండా చేసింది. లాభాల్లో ఉన్న సింగరేణి నష్టాల్లోకి నెట్టింది. దేశంలో 14.8 శాతం విద్యకు బడ్జెట్ కేటాయిస్తే తెలంగాణలో 7.6శాతం కేటాయించింది. పౌర సరఫరాల శాఖ ద్వారా 9వస్తువులు కాంగ్రెస్ ఇస్తే బియ్యంకు రేషన్ షాపులు పరిమితం చేసింది. నిత్యవసరాల ధరలు పెంచారు. దేశంతో పోలిస్తే ద్రవ్యో ల్బణం పెరిగింది. నిరుద్యోగం అధికంగా వుంది. సంక్షేమ పథకాలు మౌలిక వసతులు కోత విధించింది. ఇది 16 శాతం కమీషన్ సర్కార్ అని ఆయన అన్నారు. నిరుద్యోగభృతి ఇవ్వ లేదు. ఆర్టీసి కార్మికులకు పిఆర్‌సి ఇవ్వకుండా దోపిడీ చేసింది. ప్రభుత్వంలో విలీనం చేసి మళ్లీ మోసం చేయడానికే ప్రయత్నిస్తున్నది. ఆర్టీసి కార్మికులతో సమవేశంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ కూడా పాల్గొన్నారు.

# రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో 68.70 శాతం పోలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 25:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలలో భారీగా పోలింగ్ నమోదైంది. సాయంత్రం 6 గంటల వరకూ 68.70శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. 6 గంటల తర్వాత క్యూలో ఉన్నవారికి ఓటింగ్‌కు వీలు కల్పించడంతో పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది. 200 అసెంబ్లీ స్థానాలకుగానూ 199 అసెంబ్లీ స్థానాల్లో శనివారం ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలు కాగా, ఒకటి, రెండు రాళ్లు రువ్వుకున్న సంఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు.

రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో 1862 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండగా, 5 కోట్ల 29లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. కొత్తగా ఈసారి 22 లక్షల 61వేల మందికి ఓటు హక్కు లభించింది. 3లక్షల మంది ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 51,890 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2,74,000 మంది ప్రభుత్వ సిబ్బంది పోలింగ్ విధులు నిర్వహించగా, 1,71,000 మంది పోలీస్ భద్రతా సిబ్బంది మోహరించారు. ఈసారి ఎన్నికల బరిలో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, బిజెపి మాజీ ముఖ్యమంత్రి వసుంధరా రాజే, మాజీ డిప్యూటీ సిఎం సచిన్ పైలెట్, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ సింగ్, అసెంబ్లీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత సీపీ జోషి తదితర హేమాహేమీలు ఉన్నారు. డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

## మంత్రి కెటిఆర్‌కు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 25:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ ఎంపీ రణదీప్ సూర్జేవాల ఫిర్యాదు ఆధారంగా ఈసీ నోటీసులు ఇచ్చింది. టీ వర్క్స్‌లో జరిగిన స్టూడెంట్ ట్రైబ్‌లో చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొంది.

'ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని 'టీ' వర్క్స్ భేటీలో విద్యార్థులకు కెటిఆర్ హామీ ఇచ్చారు. టిఎస్‌పిఎస్సీని ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చారు. రాజకీయ కార్యకలాపాలకు ప్రభుత్వ ఆఫీస్ 'టీ' వర్క్స్‌ను వాడుకున్నారు' అని సూర్జేవాల ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదును పరిశీలించిన ఈసీ... మంత్రి కెటిఆర్ ప్రాథమిక ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లు అభిప్రాయపడింది. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల్లోగా దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసు జారీ చేసింది.

# కాంగ్రెస్ వస్తే కరవొస్తది..

## ప్రియాంక సొంత రాష్ట్రంలో రెండు సీట్లు గెలిచారు..

## ఆమె చెపితే ఓట్లు వేస్తామా..!

### పాలకుర్తి రోడ్‌షోలో మంత్రి హరీశ్‌రావు

**పాలకుర్తి, నవంబరు 25, ప్రభాతవార్త :** కరెంటు కావాలా... కాంగ్రెస్ కావాల్నా.. కరెంటు కావాలంటే దయాకర్‌రావుకు ఓటువేయాలని రాష్ట్ర వైద్యశాఖమంత్రి టి.హరీష్‌రావు అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మద్దతుగా రోడ్‌షోలో మంత్రి హరీష్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆదుకుని తలలో నాలుకలా ఉండే ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలువాలా ఓట్ల ముందట నోట్లకట్టలు పట్టుకొచ్చిన అమెరికా ఎన్నారైలు గెలువాలా అని ప్రజలను ప్రశ్నించారు. కరోనా సమయంలో దయాకర్‌రావు బాధితులకోసం పోరాడాడని, నాతో కొట్లాడి స్పెషల్ కోటాలో మందులు తెచ్చుకుని ప్రజలను కాపాడుకున్నాడని, అలాగే ప్రతీ వాడలో సీసీరోడ్లు, ఇంటింటికి మంచినీళ్లు తెప్పించారన్నారు. దయాకర్‌రావు ప్రత్యర్థి అభ్యర్థి అమెరికాలో విల్లాలు గిఫ్ట్‌గా ఇచ్చి టికెట్లు కొన్నారని కాంగ్రెస్‌వారే అంటున్నారని ఆరోపించారు. దొడ్డికొమురయ్య, చాకలి ఐలమ్మ స్ఫూర్తి నిండిన పాలకుర్తి ప్రజల ఆత్మగౌరవాన్ని ఎవరూ కొనలేరని, డబ్బులున్నాయని కాంగ్రెస్‌వారికి అహంకారం అలుముకుందని, దాంతో లీడర్లను కొంటారు కానీ ప్రజలను కొనలేరన్నారు. దయాకర్‌రావు గెలుపును నోట్లకట్టలు అడ్డుకోలేవని అన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటకలో ఐదు గ్యారంటీలు అని చెప్పి ఉన్న గోచీ ఊడపీకారని, వారిని నమ్మితే మోసపోతాంమని, పాపమంటే గోసపడుతామన్నారు. కరెంటు కావాలా... కాంగ్రెస్ కావాల్నా.. కరెంటు కావాలంటే దయాకర్‌రావుకు ఓటువేయాలన్నారు. కాంగ్రెస్ వారు ప్రతీ రైతుకు రూ.15వేలు అంటున్నారని, కేసీఆర్ మాత్రం ఎకరాకు రూ.16వేలు అంటున్నాడని, 12సార్లు రైతుబంధు ఇచ్చిన కేసీఆర్ కావల్నో 12మంది ముఖ్యమంత్రులు ఉన్న కాంగ్రెస్ గెలావాల్నో తేల్చుకోవాన్నారు. ఇలాంటి కాంగ్రెస్ చేతిలో రాష్ట్రాన్ని పెట్టి ఇబ్బందులు పడుదామా అన్నారు. గతంలో తండాలకు కరెంటు లేదు. నీళ్లు రావు, రోడ్డు లేకుండే కానీ దయాకరన్న గెలిచిన తరువాత డాంబర్ రోడ్డు, ఇంటింటికి నీళ్లు, 24గంటల కరెంటు వచ్చిందని, ముఖ్యంగా తండాలు గ్రామపంచాయతీలు అయినాయన్నారు. తండాలు గ్రామపంచాయతీలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఎల్‌హెచ్‌పీఎస్ వారు ఏళ్లతరబడి కొట్లాడారని, కానీ కేసీఆర్ దానిని నిజంచేశాడని, లంబాడీల కలను నెరవేర్చాడని, గిరిజనులకు శుభవార్త తెలుపుతూ ఈసారి దయాకర్‌రావును గెలిపిస్తే అందరికి గిరిజన బంధు అమలు చేస్తామన్నారు. దయాకర్‌రావు మంచి మనిషి, గుణమున్న వ్యక్తి అని, ఆపద వచ్చినప్పుడు సాయం చేసే వాడని అన్నారు. కాంగ్రెసోళ్లు నోట్ల కట్లతో విమానం దిగంగానే చూసి ఆగమవుతామా దయన్నను గెలిపించి ఆత్మగౌరవన్నా కాపాడుకుందాం అన్నారు. పాలకుర్తి పవర్‌ఫుల్‌గా ఉండాలంటే దయన్నను గెలిపించాలన్నారు. శుక్రవారం ప్రియాంకా గాంధీ వచ్చింది.. ఆమె సొంత రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో 403నియోజకవర్గాలు ఉంటే కేవలం రెండు మాత్రమే గెలిచిందని, కాంగ్రెస్ అక్కడ ఎన్నికల ఇన్‌చార్జి ప్రియాంకగాంధీనేనని, ఈమెను సొంత ప్రజలే ఓడించారని, అలాంటి మనిషి ఇక్కడికి వచ్చి చెపితే ఓట్లు వేస్తామా అన్నారు.

# 7 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం

## కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే తెలంగాణ అభివృద్ధి

## 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో ప్రసంగిస్తున్న మల్లికార్జున ఖర్గే

**హైదరాబాద్ (ఎల్‌బినగర్), నవంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని దొచుకో వడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెల్లవార్లు భూస్కాంలు చేస్తున్నాడని రాత్రి ఫామ్‌హౌస్‌లో పడుకుంటున్నాడని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే ఆరోపించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కిగౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడ్డిఅన్నారం డివిజన్ పిఅండ్‌టీ కాలనీలో శుక్రవారం రాత్రి స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కిగౌడ్‌తో కలిసి మల్లికార్జున కార్గే ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల మ్యానిఫెస్టోని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 గ్యారంటీలను అమలు చేస్తామని, 7 లక్షల ఉద్యోగాలం భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే కల్వకుంట్ల కుటుంబం దొపిడి దింగల్లాగా తెలంగాణను దొచుకుంటుందని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ చేయని ముఖ్యమంత్రి ధరణి పేరిట రైతులకు తీరని అన్యాయం చేశాడని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి తానే చేశానని చెప్పుకుంటున్న కేసీఆర్ లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎంత కమిషన్ తిన్నావని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దొచుకొని అవినీతి సొమ్ముతో రాజ్యమేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ హాయంలోనే నాగార్జునసాగర్ నిర్మించామని, కెనాల్సు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. అవినీతి అక్రమాలు చేసే బిఆర్ఎస్ పార్టీని తరిమికొట్టి ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే అవినీతిపరులకు అవకాశం ఇచ్చినట్లే అవుతుందన్నారు. దేశాన్ని అగ్రగామిగా నిలబెడతామని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం స్విస్ బ్యాంకులోని నల్ల డబ్బును ఎందుకు వెలికి తీయలేదని ప్రశ్నించారు. నల్లధనాన్ని బయటపెట్టి భారత ప్రజలకు బ్యాంకు ఖాతాలో డబ్బులు వేస్తామన్నారు మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆజాది కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసి స్వతంత్రాన్ని సాధించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ ప్రబుత్వం మోసం చేసిందని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి తెలంగాణ అభివృద్ధికి బాటలు వేయాలని కార్గే విజ్ఞప్తి చేశారు. స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. దీంతో ఎల్బీనగర్ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఎల్బీనగర్ నాయకులు జెక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వక్కలంక శ్రీనివాస్, శశిధర్‌రెడి తదితరులు పాల్గొన్నారు.

# హంగ్ ఏర్పడితే కాంగ్రెస్‌కే మద్దతు

## దేశవ్యాప్తంగా బిజెపి ఓటమే లక్ష్యం

## మీడియాతో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజేపిని ఓడించడమే తమ పార్టీ లక్ష్యమని సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి స్పష్టం చేశారు. రాష్ట్రంలో హంగ్ ఏర్పడితే కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇస్తామని వెల్లడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన మీట్ ది మీట్ కార్యక్రమంలో ఏచూరి మాట్లాడారు. తమ పార్టీ పోటీ చేసే స్థానాలు కాకుండా మిగతా స్థానాల్లో కాంగ్రెస్‌కే తమ పార్టీ మద్దతు ఇస్తుందని చెప్పారు. బిజేపి హయాంలో దేశం తిరోగమన విధానంలో పయనిస్తోందని ఆరోపించారు. ఎన్నికలు జరిగే 5 రాష్ట్రాలలో ఆ పార్టీ బలహీనంగా ఉందన్నారు. మధ్యప్రదేశ్‌లో మాత్రం ఆ పార్టీ కొంత బలంగా కనిపిస్తోందని, మిగతా రాష్ట్రాల్లో కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలకు సానుకూలంగా ఉంటాయని జోస్యం చెప్పారు. ఎన్నికల కమిషన్, ఈడీ, సీబిఐలు బిజెపి చేతిలో బందీ అయ్యాయని విమర్శించారు. బిజెపి అధికారంలోని వచ్చిన తర్వాత పరిపాలన చేతకాక అన్ని రంగాలలో విఫలమైందని మండిపడ్డారు. ఉత్తరాఖండ్ ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

సొరంగానికి ఎవరు అనుమతి ఇచ్చారని, టన్నెల్ ఘటనపై కేంద్రం తీరు బాధ్యతాయుతంగా లేదని నిప్పులు చెరిగారు. చాలా సందర్భాల్లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తున్నారని, కానీ ఎన్నికల కమిషన్ నోటిసులు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉండడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రం విషయానిని వస్తే సీపిఎం ఎన్నికల బరిలో ఉన్నా నష్టం లేదనేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఉందని, ఖమ్మం జిల్లాలో పోటి లేకుండా పొత్తులు అనావి అసంభవమని, అందుకే కాంగ్రెస్‌తో పొత్తులేకుండా ఒంటరిగానే పోటిలో ఉన్నామని ఏచూరి స్పష్టంచేశారు. ఇండియా కూటమిలో ఉన్నందున తమ మధ్య పొత్తు లేకపోయినా కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామన్నారు. బిజేపి వ్యతిరేక శక్తులను ఏకం చేస్తానని కేసిఆర్ మాటమార్చారని మండిపడ్డారు. పొలిటికల్ బాండ్ల పేరుతో రాజకీయ పార్టీలు చట్టబద్ధ దోపిడి చేస్తున్నాయని నిప్పులు చెరిగారు. రాజకీయ పార్టీల ఖర్చులపై పరిమితి విధించాల్సిన అవసరం ఉందన్నారు. గవర్నర్‌ల తీరుపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని సీతారాం ఏచూరి డిమాండ్ చేశారు. మీట్ ది మీడియా కార్యక్రమాన్ని ఫెడరేషన్ అధ్యక్షుడు ఎం,సోమయ్య, ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య సమన్వయం చేశారు.

## పట్టాలిస్తాం

≫కెసిఆర్ కామారెడ్డికి రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. సిఎం కెసిఆర్ భూ కబ్జాలు చేసేందుకు వస్తున్నారని వచ్చిన వ్యాఖ్యలను తిప్పికొట్టిన ఆయన... ఒక ఇంచు భూమి కూడా ఎక్కడికిపోదని హామీ ఇచ్చారు. అసైన్డ్ భూములు సాగు చేసే రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తామని, తమ పార్టీ అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములన్నింటికీ పట్టాలిస్తామని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. కామారెడ్డిలో కచ్చితంగా ఎప్పటి కప్పుడు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మరి మీరు కూడా కచ్చితంగా బిఆర్ఎస్‌కు ఓట్లేస్తారా? అని ప్రజల్ని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలు ఇచ్చే హామీలకు,ప్రలోభాలకు గురికావొద్దని సూచించారు. కామారెడ్డి బాగుపడాలంటే,పొలాలకు నీళ్లు కావాలంటే సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమని వ్యాఖ్యానించారు. కామారెడ్డి నియోజకవర్గంలోని బిఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కొడంగల్‌లో చెల్లని రేవంత్‌రెడ్డి కామారెడ్డికి వచ్చి పోటీ చేస్తే చెల్లుతుందా? అని ప్రశ్నించారు.

# బిసిల రాజ్యాధికారం బిజెపితోనే సాధ్యం

## అవినీతిరహిత తెలంగాణ కోరుకుందాం..

## నిరంకుశ పాలనను తరిమికొట్టాలి

## తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేయాలి: పవన్‌కల్యాణ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్

**తాండూరు, నవంబరు 25, ప్రభాతవార్త:** బీసీల రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం తాండూరులో జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నేమూరి శంకర్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రంలో అవినీతి రహిత పాలన కోరుకుందామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీతో పాటు జనసేన పార్టీ సేవలు ఎంతో అవసరమని అన్నారు. తనకు జన్మనిచ్చిన రాష్ట్రం ఆంధ్ర అయితే, పునర్జన్మనిచ్చింది తెలం గాణ అని అన్నారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. తె లంగాణలో బీసీ బిడ్డను సీఎంగా చూడాలని బీజేపీ కోరుకుంటుందని.. బీజేపీ ఎజెండాలో తాను ఒకడినని చెప్పుకొచ్చారు. బీసీలకు రాజ్యాధికారం దక్కాలన్నది నా చిరకాల కోరిక అన్నారు. బీసీల రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యమన్నారు. తెలంగాణలో బీజేపితో పాటు జనసేన అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, బీసీలకు సరైన గౌరవం దక్కుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడి తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చారని, ఇప్పటికే 31 రాష్ట్రాలలో బీసీలనే ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా నియమించారని గుర్తుచేశారు.

గద్దర్‌తో కలిసి సామాజిక తెలంగాన సాధించాలనుకున్నానని, గద్దర్ తన ఆశయాలు నెరవేరే క్షణం ఇపుడు సాకారం అవ్వబోతుందని అన్నారు. తెలంగాణ తన గుండెచప్పుడు అని.. అందుకే జనసేన పార్టీని తెలంగాణ కేంద్రంగా ప్రారంభించానని తెలిపారు. రౌడీలను, ఫ్యాక్షనిజాలను ఎదుర్కొంటున్న తాను తెలంగాణ ప్రజల కోసం ఎంతకైనా సిద్ధమేనని అన్నారు. అభిమాన నాయకుడు మోడీ దేశాన్ని ఆర్థిక శక్తిగా తీర్చి దిద్దుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాండూరులో బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకొని అభివృద్ధి సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, రాష్ట్ర నాయకురాలు జయశ్రీ, ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

## కర్ణాటక ప్రకటనలు, మైనంపల్లి వ్యాఖ్యలపై ఇసికి బిఆర్ఎస్ లీగల్ టీమ్ ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 25:** కర్ణాటక ప్రభుత్వం ఏర్పడిన 6 నెలలకే సర్కార్ సొమ్ముతో తెలంగాణ రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని,ప్రభుత్వ సొమ్ముతో ప్రకటనలు ఇవ్వడం కోడ్ ఉల్లంఘణకు పాల్పడినట్లేనంటూ ఎన్నికల సంఘం సీఈవో వికాస్‌రాజ్‌ను శనివారం సాయంత్రం కలిసి బిఆర్ఎస్ లీగల్ సెల్ టీమ్ ఫిర్యాదు చేసింది. మైనంపల్లి హన్మంతరావు... మంత్రి కెటిఆర్‌పై చేసిన విమర్శలపై చర్యలు తీసుకోవాలని కూడా కోరింది, ఈమేరకు లేఖలను అందించింది. రేవంత్‌రెడ్డి ప్రచారంలో మాట్లాడే భాషపై మరోసారి ఫిర్యాదు చేసింది. రేవంత్‌రెడ్డి మాట్లాడిన భాషపై 11 వీడియోలు సీఈవోకు అందజేసింది. కాంగ్రెస్ పార్టీ నిబంధనలు అతిక్రమిస్తూ కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతోందని బిఆర్ఎస్ లీగల్ టీం హెడ్ సోమా భరత్ పేర్కొన్నారు. ఆరు అంశాలపై సీఈవోకు ఫిర్యాదు చేశామన్నారు.

# ప్రభుత్వ సొమ్ముతో కెసిఆర్ ఓట్లు కొనుగోలు

## బిఆర్ఎస్‌కు లబ్ధి కలిగించేలా ఎన్నికల సంఘం ఆదేశాలు

## వివేక్‌ను అంతర్జాతీయ ఆర్థిక ఉగ్రవాదిగా చిత్రీకరిస్తున్న బిజెపి, బిఆర్ఎస్: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎన్నికల పోలింగ్‌కు మూడు రోజుల ముందు అధికార భారతరాష్ట్ర సమితి పార్టీకి లబ్ధికలిగించేలా రైతుబంధు సహాయం పంపిణీకి కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్‌లో ఆయన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ మోడీ మధ్య ఫెవికాల్ బంధం మరోసారి రైతుబంధు అనుమతి ఇవ్వడం ద్వారా బయటపడిందని ఆయన ఆరోపించారు,.నవంబర్ 15లోపు చెల్లించాలని నేను గతంలో భారత ఎన్నికల సంఘంను కోరినాను కానీ దానిని లెక్కలోకి తీసుకోలేదని రేవంత్ విమర్శించారు. ఎన్నికల ముందు రైతుబంధు వల్ల రైతులకు రూ5వేల రూపాయలు పడితే నష్టం వాటిల్లిందని డిసెంబర్‌లో అయితే రైతుకు 15వేల రైతుభరోసా వచ్చేదన్నారు. పోలింగ్‌కు సరిగ్గా నాలుగు రోజుల ముందు అనుమతి ఇవ్వడం ఏంటని ఆయన ప్రశ్నించారు. మేం వచ్చాక ఇచ్చేవిఇస్తాం రైతులు ఆందోళన చెందవద్దు అని రేవంత్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సొమ్ముతో ఓట్లు కొనాలనే కుట్ర కెసిఆర్ చేశాడు.

## 27న సతీసమేతంగా ఢిల్లీ వెళ్తున్న చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 25:** టిడిపి అధినేత చంద్రబాబు కేసులు వాదిస్తున్న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ద్ లూథ్రా ఇంట వివాహ కార్యక్రమం ఉంది. నవంబర్ 26న ఢిల్లీలో సిద్దార్ద్ లూథ్రా తనయుడి వివాహం జరగనుంది. 27వ తేదీన రిసెప్షన్ ఏర్పాటు చేశారు.

ఈ పెళ్లి రిసెప్షన్ కోసం చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి కూడా ఈ వివాహ రిసెప్షన్‌కు హాజరు కానున్నారు. చంద్రబాబు ఈనెల 28 వరకు ఢిల్లీలోనే ఉంటారని తెలుస్తోంది. కాగా, ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో చంద్రబాబు త్వరలోనే మళ్లీ ప్రజల్లోకి రానున్నారు.

## మంత్రి మల్లారెడ్డి ఎన్నికల అఫిడవిట్లపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 25, ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి ఎన్నికల అఫిడవిట్లపై సుప్రీంకోర్టులో విచారణకు స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు అయింది. మేడ్చల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా సిహెచ్ మల్లారెడ్డి నామినేషన్ దాఖలు సమయంలో ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్ వ్యవహారంలో దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. అయితే మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లి దాయర గ్రామానికి చెందిన కందాడి అంజిరెడ్డి ఈ విషయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మేడ్చల్ బిఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి ఎన్నికల అఫిడవిట్‌లో విద్యార్హతలు, వయస్సు, ఆస్తుల వివరాలను తప్పుగా నమోదు చేసి ప్రతి సారి ఓటర్లను తప్పుదోవపట్టిస్తున్నారని ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే మల్లారెడ్డి నామినేషన్ దాఖలు సమయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అంజిరెడ్డి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి ప్రజాప్రాతినిధ్య చట్టం కింద 1951లోని సెక్షన్ 125(ఎ) ప్రకారం మల్లారెడ్డిపై చర్యలు తీసుకోలేదని రిటర్నింగ్ అధికారి నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అంజిరెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన రిట్‌పిటిషన్‌ను కొట్టివేస్తూ మల్లారెడ్డిపై ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని సూచించినట్లు తెలిపారు. దీంతో అంజిరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించి స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణకు అంగీకరించి శుక్రవారం స్పెషల్ లీవ్ పిటిషన్ 26190/2023గ ఫైల్ కాగ శనివారం పిటిషన్‌పై కేసు నెంబరు ఎస్‌పిఎల్(సి)నెం. 026190/2023 నమోదు జరిగినట్లు, ఈ నెల 28, 29తేదీల్లో ఈ కేసు విచారణకు వచ్చె అవకాశం ఉందని తెలుస్తుంది.



మేడ్చల్ బిఆర్ఎస్ అభ్యర్థి సిహెచ్ మల్లారెడ్డి (ఫైల్)

# బిజెపి వస్తేనే బిసి ముఖ్యమంత్రి



శనివారం హుజూర్‌నగర్‌లో జరిగిన బిజెపి సకలజనుల విజయసంకల్ప సభలో మాట్లాడుతున్న జెపి నడ్డా

## ● పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**హుజూర్‌నగర్‌టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని సిఎం చేస్తామని బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో జరిగిన బిజెపి సకలజనుల విజయసంకల్పసభలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహకారం,పథకాలతోనే తెలంగాణలో అభివృద్ధి జరిగిందని కేంద్రం ఇస్తున్న నిధులను బిఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తూ పేదలకు కేంద్రం సంక్షేమ పథకాలు అందకుండా చేస్తుందని ఆయన విమర్శించారు. కెసిఆర్ తెచ్చిన ధరణి పోర్టల్‌లో అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ లేదని అది కెసిఆర్ కుటుంబంతోపాటు బిఆర్ఎస్ మంత్రుల ఎటిఎం విత్‌డ్రా మిషన్‌గా మారిందన్నారు. సకల జనులు పోరాడి,కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కెసిఆర్ కుటుంబ పాలనకు ఆలనగా మారిందన్నారు. తెలంగాణ ఇచ్చామంటున్న కాం గ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వడంలో ఆలస్యం చేయడంతో వేలా దిమంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్న విషయం ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాలు తెలంగాణ ప్రాం తాన్ని భ్రష్టు పట్టించారన్నారు. రైతుల వ్యవసాయాభివృద్ధి కోసం మోడీ ప్రభుత వ్వం 10 సంవత్స రాల్లో కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 6రెట్లు నిధు లు పెంచడం రైతుల మీద బిజెపికి ఉన్న ప్రేమను అభిమానాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. రైతుల కోసం కేంద్రంపెట్టిన ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో అమలు చేయకపోవడంతో రైతులకు నష్టం కలుగుతున్న విషయం తెలుసుకోవాల న్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టిస్తుంటే ఇక్కడ మాత్రం డబుల్ బెడ్ రూంల ఇండ్ల నిర్మాణం కాగితాలకే పరిమితమైందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం 6లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తే తెలంగాణలో ఉద్యోగావకాశాల నోటిఫికేషన్‌లు లేక వేసిన నోటిఫికేషన్ల ఉద్యోగాల భర్తీలో పేపర్ల లీకేజీ కుంభకోణం వల్ల నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడితే ఖాళీగాఉన్న ఉద్యోగాలను 6నెలల్లో భర్తీ చేస్తామన్నారు.అలాగే డిగ్రీ పూర్తి చేసిన యువతకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఉంటే సెప్టెంబర్ 15 తెలంగాణ విమోచనదినంగా అధికారికంగా నిర్వహిస్తామన్నారు.బిజెపి అభ్యర్థిని గెలిపించి మోడీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు మద్దతు తెలపాలన్నారు.హుజూర్‌నగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్,కాంగ్రెస్ సిండికేట్ రాజకీయాలతో హుజూర్‌నగర్‌లో దోపిడి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కేంద్ర ఐటి, కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, కర్ణాటక ఎమ్మెల్సీ రవికుమార్, ఇవి.రమేష్,బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి,చాడ శ్రీనివాసరెడ్డి, సురేష్, పోరెడ్డి కిషోర్‌రెడ్డి, అంబర్ల నరేష్,కొండా హరీష్, జనసేన కోదాడ అభ్యర్థి మేకల సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శనివారం సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి

# రాజకీయ వ్యాపారం.. దేశానికే ప్రమాదకరం

## విలువలు, సిద్ధాంతాలకు పట్టం కట్టండి

## ఖమ్మంలో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

**ఖమ్మం, ప్రభాతవార్త :** దేశంలో రాజకీయాలు కాస్త వ్యాపారమయంగా మారాయనీ, ఇది దేశ భవిష్యత్‌కు అత్యంత ప్రమాదకరమని సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హెచ్చరించారు. ఎమర్జెన్సీ కాలం కంటే తీవ్ర స్థాయిలో ప్రజాస్వామ్య విలువలపై దాడులు జరుగుతన్నాయిని ఆందోళన వ్యక్తం చేశారు. డబ్బు, మతం, కులం చుట్టూ రాజకీయాలను తిప్పుతూ బీజేపీ ముందుకు పోతున్నదని విమర్శించారు. ఎలక్ట్రోరల్ బాండ్లను లీగల్ చేయడం రాజకీయ అవినీతి అన్నారు. వేల కోట్ల రూపాయలు బీజేపీకి ఎక్కడ నుంచి వచ్చాయో తెలీదన్నారు. బ్లాక్‌మనీ కాస్తా వైట్ మనీ అవుతున్నదన్నారు. విలువలు, సిద్ధాంతాలు కాకుండా చేసిన సేవలేంటి అన్న అంశాలే నేటి ఎన్నికల్లో చర్చనీయాంశం కావడం లేదని, అంతా డబ్బు చుట్టూ తిప్పుతుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం ఎన్నికలు సిపిఎం వైఖరి అనే అంశంపై ఆ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెమినార్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన లౌకికతత్వం, ఆర్థిక వృద్ధి, సామాజికన్యాయం, ఫెడరలిజం అంశాలపై దాడి పెద్ద ఎత్తున జరుగుతున్నదని చెప్పారు. ప్రతి బీజేపీ పాలిత రాష్ట్రంలోనూ కొత్త కొత్త చట్టాలను తీసుకొస్తున్నారన్నారు. మోడీ విధానాలను ప్రశ్నించే వారిపై ఎన్ఐఏ కేసులు పెట్టి బెయిల్ కూడా రాకుండా వేధిస్తున్నారని అన్నారు. జర్నలిస్టులను జైళ్లలో పెడుతున్నారని విమర్శించారు. ఆర్థిక వృద్ధిలో రాబోయే రోజుల్లో ఐదు నుండి మూడో స్థానానికి చేరుతామని మోడీ చెబుతున్నారని, వాస్తవానికి తలసరి జీడీపీ విషయంలో చూస్తే 180 దేశాల్లో 142వ స్థానంలో ఉన్నామని వివరించారు. మోడీ ప్రభుత్వ విధానాల వల్ల దేశ సంపద సంపన్నుల పాలు అవుతున్నదన్నారు. అమెరికా సామ్రాజ్య వాదానికి మోడీ సర్కారు తలొగ్గి పనిచేస్తున్నదని విమర్శించారు. దేశంలో మహిళలు, దళితులు, గిరిజనులపై దాడులు తీవ్రమైపోయాయన్నారు. గవర్నర్ల వ్యవస్థను బీజేపీ రాజకీయంగా వాడుకుంటున్నదని విమర్శించారు. పార్లమెంట్‌లో ఏమీ చర్చ జరగట్లేదని, 11 నిమిషాల్లో 22 బిల్లులు పాస్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్‌పై ఐదుగురు జడ్జీలు తీర్పు ఇచ్చారని ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండాలని సూచిస్తే ప్రధాని, ప్రతిపక్షనేత, ప్రధాని కోరుకునే క్యాబినేట్ మంత్రి ఉంటారని మార్చారన్నారు. ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులపై ఈడీ, సీబీఐలతో దాడులు చేయిస్తూ భయపెడుతున్నదని విమర్శించారు. మేఘలయలో రెండు సీట్లు గెలిచి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఎన్నికల నిర్వహణలో మార్పులు తీసుకురావాల్సిన అవసరముందన్నారు. విలువలకు కట్టుబడిన కమ్యూనిస్టులతోనే దేశాన్ని రక్షించుకోగలుగుతామన్నారు.

# తెలంగాణలో బిజెపి అధికారం చేపడితే హైదరాబాద్‌ను భాగ్యనగరంగా మారుస్తాం

## ● యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

**హైదరాబాద్ (గోషామహల్), నవంబరు 25, ప్రభాతవార్త:** కేంద్ర,రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, యుపిలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా శనివారం రాత్రి గోషామహల్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి టి.రాజాసింగ్‌కు మద్దతుగా బేగంబజార్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రోడ్డు షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలో వస్తే హైదరాబాద్‌ను భాగ్యనగరంగా మారుస్తామన్నారు. బిసి వ్యక్తిని ముఖ్యమంత్రి చేస్తామన్నారు. గతంలో యుపిలో ఉన్న రాక్షస పాలనను తరిమికొట్టి ఏడు సంవత్సరాల నుంచి ప్రజా సంక్షేమ పరిపాలన అందిస్తున్నట్లు చెప్పారు. కుల మతాలకు అతీతకంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గోషామహల్ నియోజక వర్గంలో బిజెపికి ఓటు వేసి రాజాసింగ్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ రోడ్డుషో కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి టి.రాజాసింగ్, బిజెపి గొల్కొండ జిల్లా అధ్యక్షులు వి.పాండుయాదవ్,బేగంబజార్ కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేరచరితులు కాంగ్రెస్, బిజెపిలోనే ఎక్కువ

## వివిధ పార్టీల నేరచరిత్రను ప్రకటించిన ప్రజాస్వామ్య సంస్కరణల సంస్థ

**హైరదాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య సంస్క రణల సంస్థ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల నేరచరిత్రను ప్రకటించింది. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసంస్థ కోఆర్డీనేటర్ వికాస్ పార్టీల పరంగా అభ్యర్థుల వివరాలను వెల్లడించారు. 119 స్థానాలకు 2290 మంది పోటీ చేస్తున్నట్లు చెప్పారు. 2018 కంటే 2023లో పోటీ చేస్తున్న నేర చరిత్ర కలిగిన అభ్యర్థుల సంఖ్య పెరిగినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న వారి నేర చరిత్ర కలిగిన అభ్యర్థుల సంఖ్య తగ్గితే ..కాంగ్రేస్, బిజెపి పార్టీల నుంచి పోటీ చేస్తున్న వారి సంఖ్య పెరిగిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ నుంచి నేరచరిత్ర కలిగిన అభ్యర్థులు 72శాతం ఉంటే, తీవ్రమైన నేరాలు కలిగిన అభ్యర్థులు 51శాతం ఉన్నారన్నారు.

బిజెపి నుంచి 71శాతం ,తీవ్రమైన నేర చరిత్ర కలిగిన వారు 49శాతం ఉన్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ నుంచి 48శాతం ,తీవ్రమైన నేరం కలిగిన వారు 29శాతం ఉన్నారని పేర్కొన్నారు. బిఎస్పీనుంచి 37శాతం, తీవ్రమైన నేరాలు కలిగిన వారు 26శాతం, సిపిఎం నుంచి 63శాతం, 32శాతం పోటీలో ఉన్నారని వివరించారు.

# మసీదుల్లో లాప్‌టాప్‌లు కాజేసి టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన దొంగ

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** మసీదుల్లో ప్రార్థనలకు వచ్చే భక్తులను టార్గెట్ చేసి, వారు ఏమరపాటుగా వున్న సమయంలో ఖరీదైన లాప్‌టాప్‌లను కాజేస్తున్న ఓ దొంగను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతరి వద్ద నుంచి మూడు లక్షల రూపాయల విలువచేసే ఆరు లాప్ టాప్‌లను, ఒక సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి నరసింహారావు శనివారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని మూసారాంబాగ్‌కు చెందిన అబ్దుల్ నదీం (26) సిసిటివిల మెకానిక్, కుటుంబ పోషణకు ఈ పనిచేస్తున్నా ఇందులో ఆశించినంతగా ఆదాయం లేకపోవడంతో దొంగగా మారాడు. ఈ క్రమ ంలో ఇతను ముస్లింలు ప్రార్థనలు చేసే మసీదులను టార్గెట్ చేశాడు. మసీదుల్లో రద్దీ ఎక్కువగా వున్న సమయంలో ప్రార్థనలకు వచ్చే వారు ఎవరైన లాప్‌టాప్‌లు పక్క న వుంచి ప్రార్థనలు చేస్తున్న సమయంలో అబ్దుల్ నదీం వాటిని తెలివిగా కాజేస్తూ అక్కడి నుంచి ఉడాయించేవాడు. ఇలా ఇతను అఫ్జల్‌గంజ్, చాంద్రాయణ గుట్ట, చాదర్ ఘాట్, ఖైరతాబాద్, అబిడ్స్, ఆసిఫ్‌నగర్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో గల ఆరు మసీదుల్లో ఆరుసార్లు లాప్‌టాప్‌లను ప్రార్థనలకు వచ్చిన భక్తుల నుంచి దొంగిలించాడు. ఈ దొంగతనాలన్నీ ఇటీవలే జరగడం విశేషం. మసీదుల్లో ప్రార్థనలకు వచ్చే భక్తులకు చెందిన లాప్‌టాప్‌లు వరుసగా దొంగతనం అవుతుండడంతో దీనిపై నిగ్గు తేల్చేందుకు తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నరేష్ ఆయన సహచర సిబ్బంది, అఫ్జల్‌గంజ్ పోలీసులు ఈ ప్రాంతంలోని ఓ మసీదు వద్ద నిఘా వుంచగా శుక్రవారం రాత్రి నదీం పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద మొత్తం ఆరు లాప్‌టాప్‌లు లభించాయి. వీటిని తాను ఎక్కడెక్కడ దొంగిలించించాడో నదీం వెల్లడించడంతో పోలీసులు షాక్‌కు గురయ్యారు. ఇంతకు ముందు ఏడాది క్రితం హబీబ్‌నగర్, ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్లలో జరిగిన నేరాలలో నిందితుడుగా తేలింది. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు.



మసీదుల్లో లాప్‌టాప్‌లను దొంగిలించి అరెస్టయిన దొంగ (ముసుగు ధరించిన వ్యక్తి)తోపాటు అతని వద్ద లభించిన లాప్‌టాప్‌లను మీడియాకు చూపుతున్న పోలీసులు

# ముగిసిన నిరుద్యోగ చైతన్య బస్సుయాత్ర

**హైరదాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** పదిరోజులుగా రెండు బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా సాగిన నిరుద్యోగ చైతన్య బస్సుయాత్ర ఘనంగా ముగిసింది. ఈనెల 15న గన్‌పార్కు వద్ద ప్రొఫెసర్ డాక్టర్ రియాజ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ యాత్ర దాదాపు 90 నియోజకవర్గాల గుండా సాగి చివరి రోజు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్, సిడబ్ల్యూసి మెంబర్ అజయ్‌కుమార్, ఢిల్లీ ఎంపి అల్కాలాంబ, ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షులు కన్హయ్య కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోదండ రెడ్డి, వెంకట్ బల్మూరి తదితరులు హాజరై యాత్రలో పాల్గొన్న నిరుద్యోగులకు శాలువా కప్పి ఆహ్వానించారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని సంవత్సరంలో రెండు లక్ష ఉద్యో గాలు భర్తీ చేస్తామని, మెగా డిఎస్సీ, టిఎస్‌పిఎస్సీ ప్రక్షాళన చేసి పారదర్శక నియామకాలు జరపుతామని నిరుద్యోగ యువత కాంగ్రెస్‌కి మద్దతుగా నిలిచి గెలిపించుకోవాలన్నారు.

# ప్రచారానికి వెళ్తూ ప్రాణాలు వదిలారు

## వాహనం అదుపుతప్పి ఇద్దరు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు



ప్రమాదానికి గురైన తుఫాన్ వాహనం

**బషీరాబాద్ నవంబరు 25, ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న తుఫాన్ వాహనం ప్రమాదానికి గురై ఇద్దరు మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే బషీరాబాద్ మండలం దామర్చెడన గ్రామానికి చెందిన ప్రజలు హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. కాగా ఎన్నికల ప్రచారంలో భాగంగా అక్కడి ప్రజలను కలసి రోహిత్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరటానికి బయలుదేరినట్లు బాధితులు పేర్కొన్నారు. ఎనిమిది మందితో కలిసి వెళ్తున్న వాహనం అదుపుతప్పి అజీజ్ నగర్ సమీపంలో బోల్తా పడటంతో, డ్రైవర్ చెట్టుకింది రమేష్,లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందగా పాక్స్ డైరెక్టర్ నర్సి రెడ్డి చెట్టుకింది రవి,శ్రీనివాస్ రెడ్డికి తీవ్ర గాయలు కాగా మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వెంకటప్ప సురక్షితంగా బయట పడ్డారు. గాయలపలైన ముగ్గరికి హైదరాబాద్‌లోని ప్రీమియర్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘనటలో మృతి చెందిన లక్ష్మయ్య ,రమేష్ మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి బాధిత కుటుంబాలు పేర్కొన్నాయి. మృతుడు రమేష్‌కు భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. రోహిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి వెళ్తు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు రెడ్డి హుటాహుటిన ప్రీమియర్ ఆసుపత్రికి చేరుకున్నారు. చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ప్రమాదానికి గల కారణా లను తెలుసుకున్నారు. వైద్యానికి అయ్యే ఖర్చులు తానే భరిస్తానని హామీ ఇచ్చినట్లు బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# మూసీనదిలో మొసలి కలకలం

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), నవంబరు 25, ప్రభాతవార్త:** అత్తాపూర్ సమీపంలో ఉన్న మూసీనదిలో శనివారం మొసలి కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం.. అత్తాపూర్‌ను ఆనుకుని ఉన్న మూసీనదిలో శనివారం ఉదయం మొసలి కనిపించింది. మొసలిని చూసిన స్థానిక ప్రజలు భయాం ధోళనకు గురియ్యారు. మూసీనది పరిసర ప్రాంతాలలో పని చేస్తున్న కారిమ్రకులు, స్థానికులు మూసీనదిలో ఓ బండపై ఉన్న మొసలిని చూశారు. కొంత సేపు తర్వాత మొసలి నీటిలోకీ వెళ్లి పోయింది. ఈ విషయాన్ని స్థానిక ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారాం ఇచ్చారు. కాగా మూసీ నది పరివాహక ప్రాంతాలు వైపు ప్రజలు వెళ్ల వద్దని పోలీసులు సూచించారు.

# బిసి బిల్లుపై అన్ని పార్టీలు విధాన ప్రకటన చేయాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

**హైరదాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** అన్నిరాజకీయ పార్టీలు బిసిబిల్లుపై విధాన ప్రకటన చేయాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం కాచిగూడలో బిసిసంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్యక్షతన జరిగిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసి ప్రధాని ఉన్నసమయంలోనే బిసిబిల్లుపెట్టాలని లేకుంటే మరెప్పుడు ఆఆవకాశం దక్కదన్నారు. బిజెపి పార్టీ తెలంగాణలో బిసి ముఖ్యమంత్రి అనేది బిసిఉద్యమంలో ఒక భాగమని ఇంకోభాగం చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు సాధించడమన్నారు. కావున రాష్ట్ర పర్యటనలో ఉన్న ప్రధాని, కేంద్రమంత్రులు బిసిబిల్లుపై స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ సైతం ఒకడుగు ముందుకు వేసి బిసికులాల వారి లెక్కలు తీసి జనాభా ప్రకారం విద్యా,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటిస్తున్నప్పటికీ బిసిలకు సీట్లు, రాజ్యాధికారంలో వాటా విషయంలో స్పష్టమైన వైఖరి తెలియజేయా లన్నారు. అలాగే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ బిసిల అభివృద్ధిపై తీసుకుంటున్నచర్యలు, జనాభా లెక్కలు, చట్టసభల్లో రిజంర్వేషన్లు అంశంపై విధాన ప్రకటన చేయాలన్నారు. బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బెజవాడ ప్రణీత్‌ను నియమిస్తూ నియమక పత్రం అందజేశారు.

# మీ పార్టీకి, మీకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారు

## తెలంగాణ ఉద్యమంలో మీ స్వార్థం గురించి రాస్తే పెద్ద గ్రంథాలే సిద్ధమవుతాయి

## సిఎం కెసిఆర్‌కు మూడో లేఖ రాసిన కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ మీ కుటుంబ ఆలోచనలే సర్వస్వంగా వ్యవహరిస్తున్న మీకు, మీ పార్టీకి రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు సరైన బుద్ధి చెప్తారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు మూడో బహిరంగ లేఖ రాసారు. తెలంగాణ ఉద్యమంలో మీ స్వార్థాన్ని గురించి రాస్తే పెద్ద గ్రంథాలే సిద్ధమవుతాయన్నారు. నీళ్ల, నిధుల, నియామకాలు అన్న ఏకసూత్ర లక్ష్యం తెలంగాణ ప్రజల్లో బలంగా ఉండేది. దానిన తెలివిక, కుటిలంగా ఉపయోగించుకుని ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మీకు పారే సారథిగా ప్రకటించుకుని సబ్బండ వర్గాల ఉద్యమాన్ని స్వార్థంతో మింగేసి నాయకుడిగా నటించడం మీకే చెల్లిందన్నారు. జలదృశ్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి బిసిని, గాంధేయవాదిని వాడుకున్నారు. తరువాత బాపూజీ పరిస్థితి ఏమైందో అందరికి తెలుసుకునన్నారు. మీతో పాటు తొలి అడుగువేసిన గాదే ఇన్నయ్య, విజయరామారావు, రవీంద్రనాయక్, మేచినేని కిషన్ రావు వంటి నాయకులెందరినో విజయవంతంగా పక్కకు తప్పించడం మీకు ప్రత్యేక నైపుణ్యానానికి ఒక ఉదాహరణ మాత్రమే అన్నారు. తెలంగాణ జాతిపిగా ప్రజల గుండెల్లో ఉన్న ఆచార్యా జయశంకర్ సార్ వంటి నిఖార్సయిన తెలంగాణవాది భుజాలమీద ఎక్కి మేదావులను ముగ్గులోకి లాగారన్నారు. ఒడ ఎక్కేదాక ఓడమల్లన్న, ఒడ్డు చేరినాంక బోడ మల్లన్న అనే సామెత మీకు సరిగ్గా నప్పుతుందన్నారు. ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుల వద్ద నక్క వినయాలు ప్రదర్శించి సానుభూతి పొందేందుకు ప్రయత్నించారన్నారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మీరు సృష్టించుకున్న రాజ్యాంగంలో రాష్ట్రంలో మీరుచేస్తున్న అవినీతి, అక్రమాలు,కుటుంబ ప్రీతిని చూసి 1200 మంది అమరుల ఆత్మలు ఘెషపెట్టడం ఖాయం అన్నారు.

ధర్నాలు, దీక్షలు, వంటవార్పు, రాస్తరోకోలు, రైల్ రోకోలు, సాగరహారం, సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్ వంటి వన్ని ప్రజలు చేస్తుంటే గాలికిపోయే పిండి కృష్ణార్పణం అన్నట్లు చివర్లో మీరు మీ కుటుంబ సభ్యులే గెలిపించామన్నట్లు ఫోజులివ్వడం, వంటి వన్ని తెలంగాణ ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్ధమవుతున్నాయి. తెలుగుదేశం, కాంగ్రెస్‌ప ఖర్తీ నాయకులు ఉద్యమకారులను ఉరికించి కొడుతుంటే దిక్కుమొక్కలేని ఉద్యమాన్ని, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు, కులసంఘాలు, మేధావులు, జర్నలిస్టులు, అక్కున చేర్చుకుని తమ ఉద్యమాన్ని ముందుకు తెసుకెళ్లారు. కానీ రాష్ట్రం సాధించిన తరువాత వారందరి పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.

# త్వరలో ముదిరాజ్‌లకు మంచి రోజులు

## ● తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**కొడంగల్, నవంబరు 25, ప్రభాతవార్త:** ముదిరాజ్‌లు ఏకతాటిగా బీఆర్ఎస్ పార్టీకి ఓటేయ్యాలని తెలంగాణా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్ది పట్నం నరేందర్‌రెడ్డి గెలపు కోసం కొడంగల్ ముదిరాజ్ సంఘం ముఖ్య నాయకులు సమావేశంలో మాట్లాడారు. స్వరాష్ట్రంలో బీసీల కస్టాలు తొలగిపోతున్నాయని, త్వరలోనే ముదిరాజ్‌లకు మంచి రోజులు రానున్నాయని అన్నారు. ఈ సారి రాజకీయ పదవులు, సామాజిక న్యాయంలో పెద్దపీట వేస్తామని సీఎం కేసీఆర్ మాట ఇచ్చారని మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలతో పోల్చితే బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు మేలు చేస్తోందన్నారు. సీఎం కేసీఆర్ దూరదృష్టి వల్ల సమైక్య రాష్ట్రంలో బీసీ వర్గాలకు అన్యాయాలు ఒక్కొక్కటిగా తొలగిపోతున్నాయని తెలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను చాలావరకు పోటీలో దింపడ వల్ల ముదిరాజ్‌లకు అవకాశం ఇవ్వలేకపోయారని, ఇకపై మంచి రోజులు రానున్నాయని హామీఇచ్చారు. రాజ్యసభ, ఎమ్మెల్సీ, కార్పోరేషన్ చైర్మన్, మేయర్, జడ్పీ,మున్సిపల్ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీపీ పదవుల్లో ముదిరాజ్‌లకు తప్పనిసరిగా పెద్దపీట వేస్తామని సీఎం మాట ఇచ్చారని వెల్లడించారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని రాజకీయ పదవులతోపాటు జనాభాలో పెద్దవాటాగా ఉన్న ముదిరాజ్‌లకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ముదిరాజ్‌ల చిరకాల డిమాండ్ బీసీ-డీ నుంచి బీసీ-ఏ గ్రూపుకు బదలాయింపును కేసీఆర్ నెరవేర్చు తారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ముది రాజ్‌లు ఏకతాటిపైకి వచ్చి కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ది పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించుకోవాలని కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. సమావేశంలో కొడంగల్ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ ముఖ్య నాయకులు వేణుగోపాల్, నర్సిములు, శివకుమార్ తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్

# తృణధాన్యాలపై మరింత అవగాహన అవసరం

## ● నీతిఆయోగ్ సలహాదారులు డా.నీలం పటేల్

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 25, ప్రభాతవార్త:** తృణధాన్యాలపై ప్రజల్లో మరింత అవగాహణ అవసరమని దాని ఉపయోగాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహణ కల్పించాలని భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ సీనియర్ సలహాదారులు డా.నీలం పటేల్ పేర్కొన్నారు. తార్నాకలోని ఐసీఎంఆర్... ఎన్ఐఎన్‌లో న్యూట్రీషన్ సొసైటీ ఆఫ్ ఇండియా 55వ వార్షికోత్సవ సదస్సు శనివారం నిర్వహించారు. పోషక ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం అనే థీమ్‌తో నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన డా.నీలం పటేల్ మాట్లాడుతూ చిరుధ్యాన్యాలను పండించడం చాల సులభమని, వాటికి నీరు కూడా చాలా తక్కువ తీసుకుంటుందన్నారు. ఇప్పటికే చిరుధాన్యాల సాగు వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో అనేక ప్రోత్సహక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. రైతులు, ప్రజలు మిల్లెట్స్ గురించి చర్చించుకోవలసిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం మిల్లెట్స్ పవర్ హౌజ్‌గా దాని ప్రాముఖ్యతను గుర్తిస్తూ 2018ని మిల్లెట్ ఇయర్‌గా ప్రకటించిందన్నారు. ఇప్పటికే మిడే మిల్స్, ఐసిడిఎస్, అంగన్ వాడి కేంద్రాల్లో చిరుధాన్యాలతో కూడిన జావా లాంటి ఆహార పదార్థాలను అందిస్తున్నారని చెప్పారు. మెల్లెట్స్‌తో దీర్ఘకాలిక రోగాలైన బీపీ,డయాబెటీస్, ఓబేసిటీ,వంటి వ్యాదుల నుంచి రక్షించుకోబడుతారని చెప్పారు. అనంతరం ఎన్ఐఎన్ డైరెక్టర్, ఎన్ఎస్ఐ అధ్యక్షురాలు డా. ఆర్.హేమలత మాట్లాడుతూ పోషకాహారంపై కొత్తపరిశోధనలను ప్రమోట్ చేసేందుకు ఎన్ఎస్ఐ కృషి చేస్తుందన్నారు. సైంటిస్టులైన ఎక్స్‌పర్టలను ఈ సదస్సుకు తీసుకొస్తామన్నారు. ప్రతి సంవత్సరం ఒక థీమ్‌గా తీసుకుంటామన్నారు. పోషకాహారం, తృణధాన్యాలపై ప్రజల్లో మరింత అవగాహణ కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మిల్లెట్స్ ఆరోగ్యానికే కాకుండా రైతులకు ఖర్చులేకుండా పండించే పంట అని జంతువులకు, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఐ కార్యదర్శి డా. ఆవుల లక్ష్మయ్య, సైంటిస్టులు ఆణరా కృపాద్, శశికిరణ్, దినేష్, డా.సుబ్బారావు, డా.మహేశ్వర్‌తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 1200 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.




సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న నీతి ఆయోగ్ సలహాదారులు డా.నీలం పటేల్, అధ్యక్షురాలు డా.హేమలత




# ప్రత్యర్థి శిబిరాల్లోకి కోవర్టులు

**హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్**

ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న కొద్దీ రాజకీయ వ్యూహాలు, ఎత్తుగడలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అభ్యర్థుల కదలికలు ప్రత్యర్థులకు ఎప్పటికప్పుడు అందుతూ ఉండటంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ఎన్నికలకు ముందు, నోటిఫికేషన్ తరువాత కొందరు పార్టీలు మారి ప్రత్యర్థి శిబిరాల్లోకి వెళ్లారు. ఆయా ప్రాంతాల్లో కీలకంగా వ్యవహరించే వ్యక్తులు కావడంతో ప్రత్యర్థులు తమ బలం పెరుగుతోందని భావించారు. రాజకీయాల్లో చాలా కాలం నుంచి ఉండటంతో పార్టీ ఫిరాయింపుదారులు అభ్యర్థితో పాటు ఆయా పార్టీల్లోని నేతలతో సన్నిహితంగా మెలగడం ప్రారంభించారు. అయితే ఎన్నికలు సమీపించే కొద్దీ వీరు పూర్వాశ్రమంలోని నేతలకు మళ్లీ టచ్‌లోకి వెళ్లారు. కొందరైతే ఉద్దేశ్యపూర్వకంగానే తమ నాయకుడికి మేలు చేయడానికి ప్రత్యర్థి శిబిరంలోకి వెళ్లారు. ప్రస్తుతం వీరు అక్కడి విషయాలను ఎప్పటికప్పుడు తమ పాత నాయకుడికి చేర్చడంలో బిజీగా ఉన్నారు. దీనితో ప్రత్యర్థులు వ్యవహరిస్తున్న వ్యూహం, ఎవరెవరిని కలుస్తున్నారు. కలిసిన వారు ఏమని చెబుతున్నారన్న విషయాలు తెలిసిపోతున్నాయి. ఇదే సమయంలో డబ్బుల లావాదేవీలకు సంబంధించిన వివరాలు కూడా తెలిసిపోతున్నాయి. ఉత్తర తెలంగాణలో ఒక నేత కుల సంఘం పెద్దలను కలిసి సంఘానికి, వారికి మేలు చేస్తానని చెప్పి కొంత నగదు చెల్లించడానికి సిద్ధపడ్డాడు. అయితే కొన్ని గంటల్లోనే ఈ విషయం ప్రత్యర్థి శిబిరానికి చేరింది. దీంతో వారు సదరు కుల సంఘంతో టచ్‌లోకి వచ్చారు. ఆయన ఇచ్చిన దానికంటే ఎక్కువ ఇవ్వడమే కాకుండా మీ సంఘానికి ఒక కమ్యూనిటీ హాలు కూడా కట్టిస్తానని, అవసరమైతే తన నిధులు జోడించి ఆధునికంగా భవన నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. దీనితో తమను ముందు కలిసిన నాయకుడి కంటే తరువాత తమతో సంప్రదించిన అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని నిర్ణయానికి వచ్చారు. తాను మాట్లాడి వచ్చిన కొన్ని గంటల్లోనే వచ్చిన ఈ మార్పును చూసి ఆశ్చర్యపోవడం ఆ అభ్యర్థి వంతు అయ్యింది. ఇలాంటి ఘటనలు వివిధ నియోజకవర్గాల్లో జరుగుతున్నాయి. ముఖ్యంగా అభ్యర్థులు నగదును ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. పోలీసుల కంట పడకుండా వెళ్లడానికి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే అనూహ్యంగా నగదు తీసుకువెళుతున్న వాహనం అరగంట కూడా పయనించకముందే పోలీసులు పట్టుకుని నగదును స్వాధీనం చేసుకుంటున్నారు. తమ వ్యూహాలు ముందుగానే బయటకు వెళుతుండటంతో ఎవరితో ఏం మాట్లాడాలో తెలియక అభ్యర్థులు , పార్టీ నేతలు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారు కోవర్టులుగా మారారా లేక పార్టీలోనే చాలా కాలంగా ఉంటూ అభ్యర్థి వైఖరి నచ్చక తమ సమాచారాన్ని బయటకు పంపుతున్నారా అన్న విషయం తేటతెల్లంకాకపోవడం సమస్యగా మారింది. ఏ ఒక్కరినీ అనుమానించి నిలదీసినా పర్యవసానం ప్రతికూలంగా ఉంటుంది. దీనితో అందరినీ కలుపుకు వెళ్లాల్సిన ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. మరోపక్క ఫోన్ రికార్డింగులు ఇబ్బంది పెడుతున్నాయి. మాటల సందర్భంగా ఏదైనా నాయకుడి గురించి గాని, లేదా పార్టీలో ముఖ్యుడి గురించి కాని కాస్తంత వ్యతిరేకంగా మాట్లాడినా రికార్డింగ్ వారి వద్దకు చేరిపోతోంది. ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న సమయంలో కొంత ఆవేశంగా మాట్లాడే అవకాశం ఉంటుంది. అయితే అదే వారికి తలనొప్పిగా మారుతోంది. మరికొన్ని సందర్భాల్లో ఫేక్ కాల్ రికార్డింగ్ వాయిస్‌లు, తప్పుడు ప్రకటనలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హిందూ ఆలయాల ఆస్తుల విక్రయంలో ముస్లిం ప్రార్థనా లయాలను కాపాడుతానని, అభివృద్ధి చేస్తానని ఒక పార్టీ అధినేత చెప్పినట్లు విస్తృత ప్రచారం జరిగింది. ఫేస్‌బుక్, వాట్సప్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఈ అంశం వైరల్ అయ్యింది. అయితే తాను అలా అనలేదని, దీనిని నమ్మవద్దని సదరు నేత వివరణ ఇవ్వవలసి వచ్చింది. అయినా ఆయన అలా అనే ఉంటాడని కొందరు నమ్మే పరిస్థితి నెలకొంది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటిఆర్) సైతం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తప్పుడు సమాచారాలు వైరల్ అవుతున్నాయని. వాటిని ఖండించడమే కాకుండా వాస్తవాలు ప్రజలకు అందేలా చూడాలని ఆయన కోరారు. ఏదో ఒక మతం వారు ఫలానా పార్టీకి ఓట్లు వేయబోరని, ఒక ప్రాంతంలో వ్యతిరేకత నెలకొని ఉందని ప్రచారం జరుగుతోంది. ఇవన్నీ వాస్తవాలా కాదా అన్నది ధృవీకరించుకోవాల్సి వస్తోంది. ఇలాంటి ప్రచారాల్లో కోవర్టులు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. మొన్న మా అభ్యర్థి ప్రచారానికి వెళితే మహిళలు అడ్డుకున్నారని, అవమానించారని చెబుతారు. అయితే వాస్తవానికి అలాంటి ఘటన జరిగి ఉండదు. అభ్యర్థితో సన్నిహితంగా మెలుగుతూ సందడిగా ఉండే వ్యక్తి ఈ విషయం గురించి చెప్పడంతో కొంత ప్రాధాన్యత ఏర్పడుతుంది. ఇది క్రమంగా అభ్యర్థికి నియోజకవర్గంలో ఎదురుగాలి వీస్తోందని, ఓటర్లు అందరూ వ్యతిరేకిస్తున్నారని చాపకింద నీరులా ప్రచారం మొదలౌతోంది. ఇలాంటివి అభ్యర్థికి, ఆయా పార్టీలకు ఇబ్బందికర పరిణామాలను తీసుకు వస్తున్నాయి.

**ఎవరిని నమ్మాలో అర్థంకాక అభ్యర్థుల తిప్పలు**



# పసుపు రైతుల ఓటు ఎటువైపు?

**హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్**

రాష్ట్రంలో పసుపు బోర్డును ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చాలా కాలం నుంచి ఉంది. మన రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో పసుపు అత్యధికంగా సాగు జరుగుతోంది. అయితే ప్రత్యేక బోర్డు లేకపోవడంతో రైతులు పసుపు సాగులోను, ఉత్పత్తిలోను, మార్కెటింగ్‌లోను అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలోనే మన దేశం పసుపు ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉండగా మన రాష్ట్రంలో దేశంలోనే ముందు వరుసలో ఉంది. అయితే ప్రతిసారి ఎన్నికల సమయంలో పసుపు బోర్డు ప్రస్తావన రావడం, మళ్లీ మరుగున పడిపోవడం జరుగుతూ వస్తోంది. గత ఎన్నికల నుంచి పసుపు బోర్డు డిమాండ్ ఒక ఉద్యమంగా మారింది. గత ఎన్నికల్లో నిజామాబాద్‌లో కల్వకుంట్ల కవితకు వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో పసుపు రైతులు నామినేషన్లు వేశారు. ఇదే సమయంలో బిజెపి నుంచి పోటీ చేసిన ధర్మపురి అరవింద్ ఆరునూరైనా తాను పసుపు బోర్డు తీసుకువస్తానని, లేకపోతే మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయనని స్పష్టం చేశారు. ఈమేరకు ఆయన బాండ్ పేపర్ కూడా రాసిఇచ్చారు. దీనితో ఈ ఎన్నికల్లో అరవింద్ విజయం సాధించగా కవిత పరాజయం చవిచూశారు. ఈ దఫా తెలంగాణలో రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ పసుపుబోర్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతే కాకుండా కేవలం కొన్ని రోజుల వ్యవధిలోనే జరిగిన కేంద్ర మంత్రిమండలి సమావేశంలో ఆమోదం కూడా లభించింది. దీనితో రైతుల్లో ఆనందాన్ని కలిగించింది. దశాబ్దాల నుంచి ఎదురు చూస్తున్న పసుపు బోర్డు కల సాకారం అయ్యే క్షణాలు దగ్గరపడటంతో తమకు మంచి రోజులు వచ్చాయని భావిస్తున్నారు. ఈ తరుణంలో ప్రస్తుతం మళ్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. గతంలో నిజామాబాద్ నుంచి పోటీ చేసి విజయం సాధించిన అరవింద్ ఈసారి కోరుట్ల నుంచి రంగంలో ఉన్నారు. కవిత ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. నిజామాబాద్ రైతులు పసుపును పండిస్తూ దేశంలోనే ప్రత్యేకతను పొందారు. ప్రతి ఏటా నిజామాబాద్ మార్కెట్‌కు ఆరు నుంచి 8 లక్షల టన్నుల క్వింటాళ్ల పసుపు పంట విక్రయాలు జరుగుతుంటాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు జగిత్యాల, నిర్మల్, వరంగల్ జిల్లాల్లో సైతం పసుపు పంటను వేస్తుంటారు. పసుపు రైతులు కేవలం ఈ పంటను మాత్రమే వేస్తారు. ఇతర పంటలపై వీరికి అవగాహన ఉండదు. కేవలం నిజామాబాద్ జిల్లాలోనే సుమారు 40 నుంచి 45 వేల ఎకరాల్లో పసుపు పంట సాగు జరుగుతోంది. పసుపు బోర్డు ఏర్పాటుచేస్తే రైతులకు అనేక విధాలుగా ప్రయోజనాలు ఉంటాయి. ప్రస్తుతం ఉన్న సాగు కూడా రెట్టింపు అయ్యే అవకాశం ఉంటుంది. ఈ బోర్డు వల్ల పసుపు ఉత్పత్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపించే అవకాశం ఉంటుంది. తెలంగాణలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా పసుపు సాగుకు పెరిగే అవకాశం కలుగుతుంది. దీనితో పసుపు మార్కెట్ విస్తృతం అవుతుంది. జాతీయ పసుపు బోర్డు స్పైసెస్ బోర్డు, ఇతర ప్రభుత్వ సంస్థల సహకారంతో పని చేస్తుంది. పసుపు ఉత్పత్తులు సాంప్రదాయ పరిజ్ఞానంతో పాటు, పరిశోధన, అభివృద్ధి ద్వారా కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి, వాటికి కొత్త అంతర్జాతీయ మార్కెట్‌లకు అందించడానికి ప్రయత్నాలు జరుగుతాయి. పసుపు బోర్డు ఏర్పడిన తరువాత దీనిలో ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఔషధాల శాఖ, వ్యవసాయం, పరిశోధనా సంస్థల నిపుణులు సభ్యులుగా చేరుతారు. ఆదేవిధంగా పసుపు రైతుల ప్రతినిధులు, పసుపు ఎగుమతిదారులు, మూడు రాష్ట్రాల ప్రభుత్వ ప్రతినిధులు కూడా సభ్యులుగా ఉంటారు. రాష్ట్రాల ప్రాతినిధ్యం ప్రతి సంవత్సరం మారుతూ ఉంటుంది. ఈ బోర్డులో చైర్మన్, కార్యదర్శి ఉంటారు. ఈ బోర్డు సభ్యులను కేంద్ర వాణిజ్య బోర్డు ఏర్పాటు చేస్తుంది. భారతదేశం ప్రపంచంలోనే పసుపు ఎగుమతిదారులలో అతి పెద్ద ఎగుమతిదారుగా ఉంది. మన దేశంలో 11 లక్షల టన్నులకు పైగా పసుపు ను ఉత్పత్తి చేస్తున్నారు. ప్రపంచ పసుపు ఉత్పత్తి లో మన దేశం వాటా 75గా ఉంది. భారతదేశం లో మూడు లక్షల 24 వేల హెక్టార్లలో పసుపు సాగు జరుగుతోంది. పసుపులో సుమారు 30కి పైగా రకాలు ఉన్నాయి. ప్రస్తుతం కేంద్రమంత్రి మండలి ఆమోదం కూడా లభించడంతో రెండుమూడు నెలల్లో జాతీయ పసుపు బోర్డు ఏర్పడుతుంది. అప్పటి నుంచి పసుపు ఉత్పత్తి, ఎగుమతికి సంబంధించి మెరుగైన సేవలు ప్రభుత్వం నుంచి రైతులకు అందుతుంది. ఇన్ని ప్రయోజనాలు ఉన్న బోర్డు ఏర్పాటు కోసం తెలంగాణ రైతులు దశాబ్దాల నుంచి ఉద్యమాలు చేస్తున్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఈ బోర్డు తీసుకువస్తుండటంతో తమకు రైతులు అనుకూలంగా ఉంటారని పార్టీ నేతలు భావిస్తున్నారు. ఉత్తర తెలంగాణలో వాస్తవంగానే కొంత బిజెపికి అనుకూల పవనాలు వీస్తుంటాయి. దీనికి పసుపు బోర్డు ఏర్పాటు తోడైతే మెరుగైన ఫలితాలు సాధిస్తామని బిజెపి నేతలు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆ పార్టీ ప్రతినిధులు గ్రామాల్లో పర్యటించినప్పుడు పసుపు బోర్డు అంశాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ప్రధాని కేవలం ప్రకటనతో సరిపెట్టుకోకుండా మంత్రి మండలి అమోదం కూడా లభించేలా చర్యలు తీసుకోవడంతో ఈసారి ఉత్తర తెలంగాణలో బలం పెరుగుతుందని బిజెపి వర్గాలు భావిస్తున్నాయి.

**ప్రధాన పార్టీల్లో ఉత్కంఠ**

# రాష్ట్రంలోనే కల్వకుర్తి విలక్షణ తీర్పు

**హైదరాబాద్ - ప్రభాతవార్త**

తెలంగాణలోనే ఈ నియోజక వర్గంలో ఓటర్లు విలక్షణమైన తీర్పును ఇవ్వడంలో ముందుంటారు. తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు ను సైతం ఇక్కడ ఓటర్లు ఓటమి పాల్జేశారు. అంతే కాకుండా ఈ నియోజకవర్గంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల బరిలో ఉన్నా, వాటిని కాదని మూడు సార్లు ఇండిపెండెంట్లకు పట్టం కట్టారు. ఇదే తెలంగాణ లోని ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కల్వకుర్తి అసెంబ్లీనియోజకవర్గం. ఇక్కడ ఎన్టీఆర్‌ను ఓడించడంతోపాటు, ఇండిపెండెంట్లను కూడా గెలిపించి ప్రధాన రాజకీయ పార్టీలకు చుక్కలు చూపారు. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలు మూడు దఫాలు ఇండిపెండెంట్ అభ్యర్థులను గెలిపించారు. అంతేకాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలో రాష్ట్రం మొత్తం మీద ఎన్టీఆర్ నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ గాలి బలంగా వీస్తున్న సమయంలో నందమూరిని కూడా ఓడించడంతో అప్పట్లో కల్వకుర్తి నియోజకవర్గం విలక్షణ నియోజకవర్గంగా గుర్తింపు తెచ్చుకుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి 16 దఫాలుగా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మూడు సార్లు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. ఆయా పార్టీల తరపున ప్రముఖ నేతలు పోటీలో ఉన్నా కూడా తమకు నచ్చిన అభ్యర్థులు ఇండిపెండెంట్లుగా ఎన్నికల బరిలో నిలిచినా వారికే పట్టం కట్టారు కల్వకుర్తి నియోజకవర్గ ఓటర్లు. 1962, 1967, 1994 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులను ఇక్కడ ఓటర్లు గెలిపించారు. 1989లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావును కూడా ఓడించి సంచలనం సృష్టించారు. 1962లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా బరిలోకి తిగిన వెంకట్‌రెడ్డి విజయం సాధించారు. 1967లో జి రెడ్డి, 1994లో ఎడ్మ కిష్టారెడ్డి స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల బరిలో దిగి గెలుపొందారు. 1952లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ద్విసభ్య నియోజకవర్గంగా ఉండేది. ఈ నియోజకవర్గం నుండి 1952 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎంనర్సింగ్ రావు, కేఆర్ వీరాస్వామి విజయం సాధించారు. 1957లో కాంగ్రెస్ అభ్యర్థి శాంతాబాయి విజయం సాధించారు. 1962లో ఇండిపెండెంట్ అభ్యర్థి వెంకట్‌రెడ్డి, 1964లో శాంతాబాయి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. అయితే 1967లో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఇండిపెండెంట్‌కు మరల పట్టం కట్టారు. ఇక్కడ జి రెడ్డిని గెలిపించారు. 1972లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత జైపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబీలో అడుగుపెట్టారు. 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా జైపాల్‌రెడ్డి ఇదే స్థానం నుండి గెలుపొందారు. 1983లో జనతాపార్టీ అభ్యర్థిగా మరోసారి కల్వకుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేసి జయపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎంపికయ్యారు. 1985 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జె చిత్తరంజన్‌దాస్ కల్వకుర్తి నుండి విజయం సాధించారు. 1989లో కూడా చిత్తరంజన్ దాస్ ఈ నియోజకవర్గం నుండి రెండోసారి ఎన్నికలబరిలో నిలిచారు. అయితే ఈ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఎన్టీఆర్ ఈ స్థానంలో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ నేత ఎడ్మ కిష్టారెడ్డి 1994లో ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగి గెలుపొందారు. 1999లో జైపాల్‌యాదవ్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం తెచ్చుకున్నారు. 2004 ఎన్నికల్లో ఎడ్మ కిష్టారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2009 ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారు. 2014 ఎన్నికల్లో చల్లా వంశీచంద్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం పొందారు. 2018 ఎన్నికల్లో జైపాల్‌యాదవ్ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా పోటీలో దిగి గెలుపు సాధించారు. కాగా ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి తరపున జైపాల్‌యాదవ్, బిజెపి అభ్యర్థిగా ఆచారి, కాంగ్రెస్ పార్టీ పేరుతో కసిరెడ్డి నారాయణరెడ్డి ఎన్నికల బరిలో ఉన్నారు.

**ఎన్టీఆర్‌కు సైతం తప్పని ఓటమి మూడు సార్లు ఇండిపెండెంట్లకు పట్టం**

# ముషీరాబాద్‌లో వేడెక్కిన రాజకీయం

**ముషీరాబాద్ - ప్రభాతవార్త**

ముషీరాబాద్‌లో రాజకీయం వేడెక్కింది. మొన్న మొన్నటి వరకు ప్రచారం కాస్త నిధానంగా సాగినప్పటికీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎవరికి వారే ప్రచారంలో దూకుడు పెంచారు. ప్రధాన పార్టీల నేతలు హోరా హోరీగా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను సైతం ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు. చివరకు ఎవరికి ఓటు వేయాలో అర్థం కాని అయోమయంలో ఓటర్లు ఉన్నారంటే ప్రచారం ఎంత ఊపందుకుందో అర్థం చేసుకోవచ్చు. గత గ్రేటర్ ఎన్నికలలో గులాబీ కార్పోరేటర్లు ఓటమి పాలయినప్పటికీ కనీసం ఇప్పుడైనా గెలిచి తీరాలనే పట్టుదలతో గులాబీ నేత ముఠా గోపాల్ ప్రయత్నిస్తూ ఉంటే గత రెండు పర్యాయాలు హస్తంను ఓటర్లు ఆదరించకపోవటంతో ఈసారి ఎలాగైనా ముషీరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే పట్టుదలతో స్వయంగా అంజన్‌కుమార్ యాదవ్ బరిలో దిగారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజల ఆదరణకు నోచుకోని కమలం గ్రేటర్‌లో ఐదు డివిజన్లలో బీజేపీ కార్పోరేటర్లు విజయం సాధించారు కాబట్టి ఈసారి తప్పకుండా కమలందే విజయం అనే ధీమాతో స్థానికత అనే కోణంలో ఆలోచించి పూసరాజును బరిలో నిలిపి పోరాడుతున్నారు.

**ఎవరి ధీమా వారిదే**

ముషీరాబాద్ నియోజకవర్గంలో గెలుపుపై ప్రధాన పార్టీల నేతలు ముగ్గురూ మాదే గెలుపంటే మాదే గెలుపు అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నాం, అభివృద్ధి చేశాం, ప్రజలు మమ్మల్నే మళ్లీ ఆదరిస్తారనే నమ్మకంతో కారు జోరు మీద ఉండగా, మా పార్టీ మానిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారంటీలే మా బ్రహ్మాస్త్రాలు, ప్రజలు బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయి హస్తం వైపే చూస్తున్నారంటూ కాంగ్రెస్ ధీమాతో ఉంది. ఒకవైపు బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు మా ఇద్దరి మధ్యే పోటీ అంటూ బాహా బాహీగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ, ఒకరిపై ఒకరు పోటీగా ప్రచారాలు ముమ్మరం చేస్తూ ఉండగా బీజేపీ చాపకింద నీరులా మోడీ నామంతో ప్రజలతో ముఖా ముఖీ కలుస్తూ చివరకు బీజేపీ పై వ్యతిరేకత ఉండే మైనారిటీలను సైతం తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**వివిధ పార్టీల మద్దతు**

ప్రధానపార్టీలకు వివిధపార్టీల మద్దతు మరింత బలాన్నిఇస్తోందనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ జనసమితి, టీడీపీమద్దతు తెలిపి, ప్రచారాలలో సైతం పాల్గొంటూ, కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేస్తూ ఉండగా, మరోవైపు ముషీరా బాద్‌లో మంచి పట్టు ఉన్న ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ బీజేపీకి మద్దతు తెలపటం, ఎన్నికల ప్రచారంలోసైతం పాల్గొనటం ఆ పార్టీకి ఊతం ఇచ్చినట్లు అయింది. ఇప్పటికే జనసేన కూడా బీజేపీకి మద్దతు తెలిపినప్పటికీ ముషీరాబాద్‌లో జనసేన ప్రభావం పెద్దగా ఉండదనే చెప్పాలి. బీఆర్ఎస్ కు సైంతం ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉండే ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎంఐఎం మద్దతు ఇస్తూ ఉండటంతో కారు మరింతగా జోరందుకుంది.

**అగ్రనేతల ప్రచారం** ఎంతో రాజకీయ చరిత్ర ఉన్న ముషీరాబాద్ నియోజకవర్గం మీద అన్ని పార్టీల నాయకుల దృష్టి ఉంటుంది అనటంలో ఎటువంటి సందేహం లేదు. అందులో భాగంగానే వాడీవేడిగా సాగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక అభ్యర్థులకు మద్దతుగా అగ్రనేతలుసైతం ప్రచారం నిర్వహిస్తున్నారు. బీజేపీ నుండి కిషన్‌రెడ్డి, డాక్టర్ కే.లక్ష్మణ్‌లు ముషీరాబాద్ బాధ్యత తీసుకుని ముమ్మరంగా ప్రచారాలు నిర్వహిస్తూ ఉండగా మహారాష్ట్ర డిప్యూటి సీఎం దేవేందర్ ఫడ్నవీస్, జేపీ నడ్డా వంటి నేతల రోడ్‌షోలతో బీజేపీ శ్రేణులలో మరింత జోష్ పెంచింది. కాంగ్రెస్‌కు సైతం కర్ణాటక మంత్రులు, రేవంత్‌రెడ్డి వంటి ప్రముఖులతో రోడ్‌షో, కార్నర్ మీటింగ్ ఏర్పాటుచేయటం ఆ పార్టీ కార్యకర్తలలో మరింత ఉత్సాహాన్ని నిపింది. ఇదిలా ఉండగా మాకేం తక్కువ, మేము తగ్గేదేలే దన్నట్లు బీఆర్ఎస్ కు మద్దతుగా మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ వంటి వారు ప్రచారంలో పాల్గొంటూ ఉండగా, త్వరలో కేటీఆర్ సైతం ముషీరాబాద్‌లో రోడ్‌షో నిర్వహించనున్నట్లు సమాచారం.

**గెలుపుపై ఉత్కంఠ** పైకి ఎవరికి వారు మాదే గెలుపుఅంటూ ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ ఎవరు గెలుస్తారు అనే దానిపై అటు రాజకీయ నాయకులలోనే కాకుండా, ఓటర్లలో సైతం తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పోటీలో ఉన్న అభ్యర్థులు కూడా పైకి బింకంగా ఉన్నప్పటికీ ఎవరికి వారే టెన్షన్ పడుతున్నారనేది స్పష్టమవుతోంది. సర్వేలకు సైతం అంతుచిక్కని రీతిలో ముషీరాబాద్ ఓటర్లు ఈసారిఓటు వేస్తున్నారనేది మేథావులు సైతం వ్యాఖ్యానించటం విశేషం. ఈసారి ముషీరాబాద్ ఎన్నికల రణరంగంలో ముషీరాబాద్ ప్రజలు ఎవరిని ఆదరిస్తారు అనేది తెలియాలంటే డిసెంబర్ 3 వరకు వేచిచూడక తప్పదు.

**హోరా హోరీ ప్రచారం తగ్గేదేలేదంటున్న ప్రధాన పార్టీలు**



# జగిత్యాల జిల్లాలో బిజెపి అభ్యర్థుల ఒంటరి పోరాటం

**జగిత్యాల బ్యూరో -ప్రభాతవార్త**



జగిత్యాల జిల్లాలో బిజెపి పటిష్టానికి ఆధినాయకత్వం పెద్దగా దృష్టిసారించలేకపోవడంతో స్థానికంగా సమస్యలు నెలకొన్నాయి. జిల్లాలో ఉన్న మూడు నియోజకవర్గాలు కోరుట్ల, జగిత్యాల, ధర్మపురిల నుంచి బిజెపి అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఎవరికి వారు పార్టీలో సమన్వయానికి, అలకపూనిన వారిని మచ్చిక చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారే గాని అధిష్టానం నుంచి సరైన సహకారం లోపించిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారతీయా జనతా పార్టీ అధినాయకత్వం తెలంగాణలో అధికారం దక్కించుకోవాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికి కొందరి నిరాశపరులను సమన్వయం చేయడంలో రాష్ట్ర పార్టీ నాయకత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన చెందుతున్నారు. కొందరు ఆశావాహులకు టికెట్లు రాక, టికెట్లు పొందిన వారు పాత నాయకులను, కార్యకర్తలను విస్మరించడంతో వారిని సమన్వయం చేయడంలో పార్టీ విఫలం కావడంతో నాయకులు కార్యకర్తలు పార్టీపై ఉన్న అభిమానంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఆహ్వానించిన కొందరు ఏ పార్టీకి వెల్లలేక మదన పడుతూ, ఆవేదన చెందుతూ అయోమయంలో ఉండగా మరికొందరు కాంగ్రెస్‌కు,బిఆర్ఎస్‌ల వైపు వెళ్తున్నారు. అయిన రాష్ట్ర,జిల్లా బిజెపి నాయకత్వం ఏమాత్రం నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేయడంలో విఫలమవుతున్నారు. కాగా జగిత్యాల జిల్లాలో మూడు జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బిజెపి జగిత్యాల నియోజక అభ్యర్థి వైద్యురాలు బోగ శ్రావణి, కోరుట్ల అభ్యర్థి నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్, ఇద్దరు అభ్యర్థులు జగిత్యాల, కోరుట్ల, నియోజక వర్గాలకు కొత్తవారు, ధర్మపురి అభ్యర్థి ఎస్ కుమార్ మాత్రం ఇప్పటికి ధర్మపురి నుండి ఒకసారి అసెంబ్లీకి పోటి చేసి ఓడి పోయినాడు. తన ప్రచారాన్ని ముమ్మరంగా ధర్మపురి నియోజక వర్గంలో అందరిని సమన్వయం చేసుకుంటు ప్రచారాన్ని నిర్వహించుకుంటున్నాడు.ఇంక బూత్ లేవల్ కార్యకర్తలను, సీనియర్ కార్యకర్తలను గుర్తించి వారిని సమన్వయ పరిచి పూర్తిస్థాయిలో మద్దతు తెలిపే విదంగా ప్రయత్నాలు చేయాలని నియోజక వర్గంలోని కొందరు బిజెపి నాయకులు కొరుతున్నారు. కాగా జగిత్యాల నియోజకవర్గంలో 2,31,468. అందులో పురుషులు 1,11,720, మహిళలు 1,19,728. కోరుట్ల 2,40,855 ఇందులో పురుషులు 1,15,027, మహిళలు 1,25,824. ధర్మపురి 2,26,880 ఇందులో పురుషులు 1,11,172, మహిళలు 1,15,702 మంది ఓటర్లు ఉన్నారు.మూడు నియోజకవర్గాలలో బిఆర్ఎస్అభ్యర్థులు జగిత్యాల నియోజక వర్గా అభ్యర్థిగా వైద్యులు సంజయ్ కుమార్, ధర్మపరి నియోజక అభ్యర్థిగా కొప్పులఈశ్వర్, కోరుట్ల నియోజకవర్గా అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే విద్యసాగర్ రావు తనయుడు వైద్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా జగిత్యాల నియోజక వర్గ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి, ధర్మపురి నియోజక వర్గ అభ్యర్థిగా వడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజక వర్గ అభ్యర్థి జువ్వాడి నర్సింగ రావులు ముమ్మరంగా ప్రచారాలు నిర్వహించుకుంటున్నారు. బిజెపి పార్టీ నుండి టికెట్ ఆశించి బంగపడ్డ నాయకులు మాత్రం ఇప్పటికి మద్దతు తెలుపడం లేదు. జగిత్యాల టికెట్‌కై ఆశపడ్డ ముదుగంటి రవిందర్ రెడ్డి, వైద్యులు ఎడుమల శైలేందర్ రెడ్డిలు శ్రావణి నామినేషన్ రోజు పాల్గొన లేదు, ఇప్పటికి వారు ప్రచారాలలో పాల్గొనడం లేదు, మద్దతు తేలుపడం లేదు. పన్నాల తిరుపతి రెడ్డి, పడాల తిరుపతిలు మాత్రం శ్రావణికి మద్దతు తెలిపి ప్రచారాలలో పాల్గొంటున్నారు. అంతే కాకుండా కొరుట్ల నియోజక వర్గంలో టికెట్ ఆశించి బంగపడ్డ సాంబారి ప్రభాకర్ కొద్ది రోజులు అలకవీడగా బిజెపి నాయకత్వం సమన్వయం చేయడంలో విఫలం కాగా వారం రోజుల క్రితం బిఆర్ఎస్‌పార్టీలో చేరినారు. అంతే కాకుండా మరికొందరు అరవింద్‌కు మద్దతు తెలుపడం లేదు, ప్రచారాలలో పాల్గొనడం లేదు. అంతే కాకుండా జగిత్యాల నియోజక వర్గంలో జగిత్యాల, రాయికల్ మున్సిపాల్టిలలో వార్డుల ఇంచార్జీలను కాదని కొత్తవారితో పనులను చేయించుకోవడం, అలాగే మండలాల్లో, గ్రామాలలో ఇంచార్జీలుగా కొత్త వారితో ప్రచారాలు నిర్వహించుకొంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. అంతే కాకుండా అభ్యర్థుల వెంట కొందరు ఉండి ప్రచారం నిర్వహిస్తూ ఇతర సీనియర్ నాయకులు,కార్యకర్తలను అభ్యర్థులను కలువకుండా వారే ఇతర సీనియర్ కార్యకర్తలను దగ్గరకు రానీయకుండా దూరం చేస్తున్నారని,దీంతో సీనియర్ నాయకులు,కార్యకర్తలు నిరుత్సాహంగా ఉంటున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏమి జరుగుతుందనే విషయాన్ని అభ్యర్థుల తర్వాత బిజెపి నాయకులు నియోజకవర్గాలలో పరిస్థితి ఏమి జరుగుతుందనే విషయాలు పార్టీ అధిష్టానం నాయకులు పట్టించుకోవడం లేదని కొందరు బిజెపి నాయకులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 15నుంచి 30సంవత్సరాల నుండి బిజెపి పార్టీ కోసం పని చేసిన నాయకులను, కార్యకర్తలను ప్రచారాలకు, సమావేశాలకు, రావాలని సంప్రదించడంలేదని, కౌన్సిలర్లతో పాటు ఇతరులకు ఎలాంటి సమాచారం లేకుండా ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా కొందరు నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో చేరడానికి బిఆర్ఎస్ నాయకులు లక్షలలో ఆఫర్ ఇచ్చిన వెల్లడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిజెపి సిద్ధాంతాలను, ధర్మం, న్యాయం నమ్ముకోని పార్టీని ఎళ్ల తరబడి కాపాడి పని చేశామని నేడు బిజెపి కొత్త వారికి అవకాశాలు ఇవ్వడంతోనే పాత వారు పనికి రాకుండా పోయారా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు తెలియకుండానే వార్డులలో ఇంచార్జీలను నియమించి, ప్రచారాలు పనులు చేయించుకోవడం ఎమిటని ప్రశ్నిస్తున్నారు. నియోజక వర్గంలో శ్రావణి ప్రచారం కొత్తవారితోని చెయించుకోవడం పాత వారిని విస్మరించడం సరికాదని వాపోతున్నారు. కాని బిజెపి అధిష్టానం జగిత్యాల, కోరుట్ల,ధర్మపురి అభ్యర్థులకు కొందరు నాయకులు మద్దతు తెలుపడం లేదు అనే సమాచారం సేకరించి నిరుత్సహకంగా ఉన్న సీనియర్లును, నాయకులను, కౌన్సిలర్లును, కార్యకర్తలను గుర్తించి వారికి సముచిత స్థానంతోపాటు నామినేటెడ్ పదవులు కల్పిస్తామని హామీలు ఇచ్చి,మేము ఉన్నామని భరోసా ఇస్తే పార్టీలో కొనసాగే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి. కొందరు గ్రూపు రాజకీయాలతో పాత వారిని ఆహ్వానించవద్దని ఒత్తిడి తేవడం, దీంతో పాత వారిని పిలువడం లేదు. జగిత్యాల నియోజక వర్గంలో ఎక్కువగా సీనియర్లు, కార్యకర్తలను ప్రచారలకు పిలువడంలేదని, సమావేశాలకు, ర్యాలీలకు పిలువడం లేరని దీంతో మేము వార్డులలోనే ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో గ్రూపు రాజకీయాలతో కొందరిని దూరం పెట్టడం, కొందరు రాకపోవడం సమన్వయ లోపంతో పార్టీ కొంత నష్టం జరుగుతుందని పలువురు పెర్కొంటున్నారు. ఉద్యమాల గడ్డ అయిన జగిత్యాల జిల్లాలో గత 50యేళ్లుగా అనేకమంది ఎబివిపి, అర్ఎస్ఎస్, విశ్వహిందు పరిషత్‌తో పాటు బిజెపిలో పనిచేసిన వారు అనేక మంది ఉన్నారు. మరికొందరు హిందువాదంతో బిజెపికే మద్దతు తెలుపుతూ వారు భయటకు రాకుండా కనిపించకుండా పార్టీకి పని చేసే వాళ్లు కూడా ఉన్నారు. అలాంటి వారిని ఐక్యం చేసుకోవడంలో జగిత్యాల, కోరుట్ల,ధర్మపురి నియోజక ప్రాంతాలలో బిజెపి అధిష్టానం దృష్టి పెట్టడంలేదని కొందరు ఘటుగానే విమర్శిస్తున్నారు.ఇప్పటికైన బిజెపి అధి నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టి జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులను, కార్యకర్తలను, ప్రజా ప్రతినిధులను. మాజీ ప్రజా ప్రతినిధులను సమన్వయపరిచి వారి సమస్యలు తెలుసుకోని వారికి ఎవరితోని సమస్య ఉన్నదో తెలుసుకోని వారివారి సమస్యలు పరిష్కరించడం, వారికి మేము ఉన్నమని భరోసాఇవ్వడం, దైర్యంచెప్పడం, ఐఖ్యమత్యంతోని ఉండి అభ్యర్థులను గెలిపించాలని మీకు సముచిత స్థానం ఉంటుందని, అధిష్టానం మిమ్మలను గుర్తిస్తున్నదని అది మా బాధ్యత అని హామి ఇస్తే సీనియర్లు, నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో అభ్యర్థులకు మద్దతు ఇచ్చి వారి గెలుపుకు కృషి చేసే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి.





**నేతల సమన్వయంలో బిజెపి అధినాయకత్వం విఫలం అలక వీడని నాయకులు, కార్యకర్తలు**

# మళ్లీ ఐపిఎల్ సందడి మొదలు



## ప్లేయర్ల వేలానికి రెడీ

### ఆటగాళ్ల రిటెన్షన్‌కు నేడే డెడ్‌లైన్

### డిసెంబరు 19న ప్లేయర్ల వేలం

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** క్రికెట్ ప్రియులను ఉర్రూతలూగించిన వన్డే వరల్డ్ కప్ ముగిసిన నేపథ్యంలో తర్వాత మరో సీజనకు సన్నాహాలు ఇప్పుడే మొదలయ్యాయి. వన్డే వరల్డ్ కప్ టోర్నీ పూర్తి కావడంతో అందరి దృష్టి ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై నెలకొంది. దీంతో మళ్లీ క్రికెట్ సందడి ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా భారత్‌లో జరిగే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్-2024) వచ్చే సీజన్‌కు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటి వరకూ 16 ఐపీఎల్ సీజన్లు జరగ్గా, వచ్చే ఏడాది 17వ సీజన్ కోసం భారత్ క్రికెట్ బోర్డ్ కసరత్తు ప్రారంభించింది. గత ఏడాది కొచ్చి వేదికగా ఐపీఎల్ వేలం నిర్వహించిన భారత్ క్రికెట్ బోర్డ్ వచ్చే ఏడాదికి సంబంధించిన లీగ్ కోసం డిసెంబరు 190న దుబాయ్ వేదికగా వేలం నిర్వహించనుంది. దీంతో ఐపీఎల్ 2024 టోర్నీకి సంబంధించి ఆటగాళ్ల రిటెన్షన్, మెగా వేలానికి సమయం ఆసన్నమైంది. ప్రాంచైజీలు ఈ నెల 26వ తేదీ నాటికి తమ ఆటగాళ్ల రిటెన్షన్ (రిలీజ్) జాబితాను డెడ్‌లైన్‌లోగా సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రాంచైజీలు ప్లేయర్లను తమ వద్దే అట్టిపెట్టుకోవడం లేదా వదిలివేయడం అనేది తేల్చుకునేందుకు మరో ఒక రోజు సమయం మాత్రమే ఉంది. ఈ నెల 26వ తేదీ నాటికి ఆటగాళ్ల జాబితాను ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వాహకులకు ఆయా ప్రాంచైజీలు సమర్పించాల్సి ఉంటుంది. డిసెంబరు 19వ తేదీన ఆటగాళ్ల వేలం జరగనుంది. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని జట్లు స్టార్ ప్లేయర్లనే వదిలేయడం విశేషం. కాగా గతంలో ఇతర జట్లతో పోటీ పడి మరీ భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసిన పలువురు ఆటగాళ్లను సైతం కొన్ని ప్రాంఛైజీలు వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. ఇందులో హైదరాబాద్‌కు చెందిన సన్ రైజర్స్ కూడా ఉంది. ఐపీఎల్ 2023లో తెలుగు జట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ దారుణంగా ప్రదర్శన చేసింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో తేలిపోయిన సన్ రైజర్స్ పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. లీగ్ దశలో 14 మ్యాచ్‌లు ఆడి కేవలం 4 విజయాలను మాత్రమే అందుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే సన్ రైజర్స్ జట్టుకు ఇది అత్యంత చెత్త ప్రదర్శన. ఐపీఎల్ 2023కి కొత్త కెప్టెన్, మంచి ప్లేయర్స్, సూపర్ స్టార్స్ ఉన్నా, సన్ రైజర్స్ రాత మాత్రం మారలేదు. దాంతో మరోసారి ప్రక్షాళన చేసేందుకు నడుంకట్టింది. ఇందులో భాగంగా గత ఏడాది జరిగిన ఐపీఎల్ వేలంలో ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్‌ను 13.25 కోట్ల రూపాయలు పెట్టి మరీ సన్ రైజర్స్ సొంతం చేసుకుంది. అయితే ఐపీఎల్ ప్రదర్శన పేలంగా చేశాడు. 11 మ్యాచ్‌ల్లో కేవలం 190 పరుగులు మాత్రమే చేయగా, ఇందులో ఒక మ్యాచ్‌లో 100 పరుగులు చేసే మిగిలిన 10 మ్యాచ్‌ల్లో కేవలం 90 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో బ్రూక్‌ను ఉద్వాసన పలకాలని సన్ రైజర్స్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. అంతేకాకుండా గత ఏడాది జరిగిన మినీ వేలంలో మయాంక్ అగర్వాల్‌ను 8.25 కోట్ల రూపాయలకు కొనుగోలుచేసినా ఐపీఎల్ 2023లో 10 మ్యాచ్‌ల్లో 270 పరుగులు చేయడంతో ఈ సారి అతడిని వదులుకోనుంది. ఇక 8.75 కోట్ల రూపాయలు పెట్టి వేలం పాడుకున్న వా షింగ్టన్ సుందర్ రాణించ లేకపోవడంతో అతన్ని కూడా వదలించుకునేందుకు సన్ రైజ్ సిద్ధమైంది. కాగా చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్కార్) స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్‌తో పాటు మరో ముగ్గురిని కూడా వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు తెలియవచ్చింది. బెన్ స్టోక్స్ ధర 16.25 కోట్ల రూపాయలు గా ఉంది. ఈ నేపథ్యంలో చెన్నై కింగ్స్ మెగా వేలానికి కనీసం 30 కోట్ల రూపాయల మేర నిధులు సమకూర్చుకునే పనిలో పడింది. అలాగే ఇప్పటికే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన అంబటి రాయుడు (6.75 కోట్ల రూపాయలు) తోపాటు, ప్రిటోరియస్, సిసంద మగల, కేల్ జేమీసన్ కూడా వదిలేయాలని నిర్ణయించుకుంది. ఈ సారి వేలంలో కొత్త ఆటగాడు రచిన రవీంద్ర, మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్, డారిల్ మిచెల్ అందుబాటులోకి రానున్నారు. ఈ విధంగా అన్ని ప్రాంఛైజీలు కలిపి 50 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దానికి బదులుగా రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన ఫాస్ట్ బౌలరన అవేశ్ ఖాన్‌ను కొనుగోలు చేయనుంది. కాగా లక్నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి) అనే ప్రాంఛైజ్ యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌ను తీసుకుంది. అలాగే ఎల్ఎస్‌జి ప్రాంఛైజ్ గౌతమ్ గంభీర్‌ను మెంటార్‌గా ఇప్పటికే వదిలేసింది. ఈ సందర్భంగా దేవదత్ ప్రత్యక్షంగా మాట్లాడిన వీడియోను లఖ్‌నవూ షేర్ చేయడం గమనార్హం.



## ప్రొ కబడ్డీ మెగా లీగ్‌కు జట్ల ఎంపిక

### తొలి రోజు గుజరాత్, తెలుగు టైటాన్స్ మధ్య మ్యాచ్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** ప్రొ కబడ్డీ మెగా లీగ్‌కు సంబంధించి జట్ల ఎంపిక పూర్తి అయింది. డిసెంబరు 2 నుండి ప్రొ కబడ్డీ లీగ్ 10వ సీజన్ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి ఇప్పటికే వేలం కూడా పూర్తి కాగా, ఈ సీజనులో దాదాపు అన్ని జట్ల ఆటగాళ్లు తారుమారయ్యారు. ముఖ్యంగా యువ సంచలనంగా పేరుగాంచిన పవన్ శెరావత్‌ను తెలుగు టైటాన్స్ జట్టు కైవసం చేసుకుంది. డిసెంబరు నుండి ప్రారంభం కానున్న పూర్తి షెడ్యూల్ ప్రొ కబడ్డీ లీగ్‌ను శనివారం అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసింది. దాదాపు మూడు నెలల పాటు జరగనున్న ఈ లాంగ్ సీజన్ మొదటి మ్యాచ్ డిసెంబరు 2వ తేదీన గుజరాత్, తెలుగు టైటాన్స్ మధ్య జరిగే మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. మొత్తం 12 జట్లు లీగ్ స్టేజిలో 132 మ్యాచ్‌లు ఆడనున్నాయి. అలాగే సీజన్ 10లో బెంగాల్ వారియర్స్, బెంగుళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ, గుజరాత్ జెయింట్స్, హర్యానా స్టీలర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, పాట్నా పైరేట్స్, తెలుగు టైటాన్స్, యూపీ యోదా, యూ ముంబా, తమిళ్ తలైవాస్ జట్టు పోటీ పడుతున్నాయి. డిసెంబరు 2న అహ్మదాబాద్‌లోని ఎరీనా బై ట్రాన్స్‌స్టాడియాలో గుజరాత్ జెయింట్స్‌కు తెలుగు టైటాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. 6వ తేదీన తెలుగు టైటాన్స్‌కు, పాట్నా పైరేట్స్‌కు మధ్య అహ్మదాబాద్‌లోని ఇదే స్టేడియంలోను, 9వ తేదీన బెంగుళూరులోని కంఠీరవ ఇండోర్ స్టేడియంలో యుపి యోధాస్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య, 13వ తేదీన తమిళ్ తలైవాస్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య బెంగుళూరులో అదే స్లేడియంలోను, 16న తెలుగు టైటాన్స్‌కు దబాంగ్ ఢిల్లీకి మధ్య పూణేలో, 22న హార్యానా స్టీలర్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య చెన్నైలో, 24న బెంగుళూరు బుల్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య చెన్నైలో, 30న తెలుగు టైటాన్స్‌కు పుణెరి పల్టాన్‌కు మధ్య నోయిడాలోను, జనవరి 1న తెలుగు టైటాన్స్‌కు పుణెర పల్టాన్‌కు మధ్య నోయిడాలోను, 6వ తేదీన తెలుగు టైటాన్స్‌కు గుజరాత్ జెయింట్స్‌కు మధ్య ముంబైలో, 9న తెలుగు టైటాన్స్‌కు బెంగాల్ వారియర్స్‌కు మధ్య ముంబైలో, 12న జైపూర్ పింక్ పాంథర్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య జైపూర్‌లో, 19న తెలుగు టైటాన్స్‌కు బెంగుళూరు బుల్స్‌కు మధ్య హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో, 20న తెలుగు టైటాన్స్‌కు యుపి యోధాన్‌కు మధ్య హైదరాబాద్ లోను, 22న తెలుగు టైటాన్స్‌కు, హర్యానా స్టీలర్స్‌కు మధ్య హైదరాబాద్‌లో, 24న తెలుగు టైటాన్స్‌కు తమిళ తలైవాస్‌కు మధ్య హైదరాబాద్‌లోను, 30న పుణెరి పల్టన్‌కు తెలుగు టైటాన్‌సకు మధ్య పాట్నాలో, ఫిబ్రవరి 3న దబాంగ్ ఢిల్లీకి తెలుగు టైటాన్స్‌కు మధ్య ఢిల్లీలో, 10న బెంగాల్ వారియర్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య కోల్‌కతాలో, 13న పాట్నా పైరేట్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య కోల్‌కతాలో, 16న తెలుగు టైటాన్స్‌కు జైపూర్ పింక్ పాంథర్‌సకు మధ్య పంచకులలోను, ఫిబ్రవరి 20వ తేదీన ముంబాకు తెలుగు టైటాన్స్‌కు మధ్య పంచకులలోని దేవీలాల్ ఇండోర్ స్లేడియంలో మ్యాచ్‌లు జరగనున్నాయి.

# ఐపిఎల్‌లోకి ద్రవిడ్

## జట్టుకు మెంటార్‌గా కీలక బాధ్యతలు



**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** టీమిండియాను వీడి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోకి (ఐపీఎల్) రాహుల్ ద్రవిడ్ రాబోతున్నాడు. ఆ జట్టుకు మెంటార్‌గా కీలక బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సమాచారం. టీమిండియాతో రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్ట్ వన్డే వరల్డ్ కప్ టోర్నీతో ముగిసింది. దీని తర్వాత రాహుల్ భారత్ జట్టుకు కోచ్‌గా కొనసాగుతారా లేదా అనేదానిపై ఇంకా ఎలాంటి స్పష్టతా రాలేదు. అయితే ద్రావిడ్ టీమ్ ఇండియాతో కొనసాగకపోతే, కొన్ని ఐపీఎల్ ప్రాంచైజ్‌లు అతనిని చేర్చుకోవాలని భావిస్తున్నాయి. ద్రవిడ్ గతంలో కూడా ప్రీమియర్ లీగ్‌కు కోచ్‌గా పనిచేశాడు. రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్)లకు మెంటార్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్ అనే ప్రాంచైజీ ద్రవిడ్‌ను తమ జట్టులోకి చేర్చుకోవాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. లక్నో 2022 నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోకి అడుగు పెట్టింది. ఈ ప్రాంచైజీ రెండు సంవత్సరాలుగా ఉంది. ఈ ప్రాంచైజీ రెండు సీజన్లలో ప్లే ఆఫ్‌లకు చేరుకుంది. ఈ సమయంలో గౌతమ్ గంభీర్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే ఇటీవల గంభీర్ లక్నోను వదిలి తన పాత జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్‌కు వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో ద్రవిడ్ పదవీ కాలాన్ని పొడిగించడం లేదా కోచ్ పదవికి మళ్లీ దరఖాస్తు చేసుకోవడంపై భారత్ క్రికెట్ బోర్డ్ ఏమీ చెప్పలేదు. ఈ విషయమై ఇరు వర్గాల నుండి ఏమీ తేల లేదు. ద్రవిడ్ 2021 నుండి టీమ్ ఇండియా కోచ్‌గా కొనసాగుతున్నాడు. అతను ఈ పదవిని స్వీకరించాలని అనుకోవడం లేదని తెలుస్తోంది. అయితే అప్పటి భారత్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ అతనిని ఒప్పించాడు. మరి ఈ సారి ద్రవిడ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో అనేది సందిగ్ధంగా ఉంది. టీమ్ ఇండియాతో కలిసి ఉన్నప్పుడు ద్రవిడ్ బిజీ బిజీగా ఉన్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు వస్తే మాత్రం రెండు మూడు నెలలుమాత్రమే పనిచేయాల్సి ఉంటుంది. రాజస్థాన్ రాయల్స్ కూడా ద్రవిడ్‌ను మెంటార్‌గా మార్చడానికి ఆఫర్ ఇచ్చినట్లు వెల్లడవుతోంది.

# నేటి రెండో టీ20కి వర్షం ఎఫెక్ట్!

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** కేరళలోని తిరువనంతపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా రెండో టీ20 మ్యాచ్ జరగనుంది. ఆదివారం జరుగుతున్న ఈ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ రెండు జట్లు తిరవనంతపురం చేరుకున్నాయి. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తిరువనంతపురంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ నెల 26వ తేదీన తిరువనంతపురంలో 25 శాతం మేర వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీనికి తగినట్లుగా గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో వికెట్ చాలా నెమ్మదిగా ఉంటుంది. గతంలో ఇక్కడ జరిగిన నాలుగు టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల్లోనూ తక్కువ స్కోరే నమోదయ్యాయి. పిచ్ బౌలర్లకు, ముఖ్యంగా స్పిన బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది.సాధారణంగా బౌలర్లకు అనుకూలంగా ఉండే ఈ పిచ్‌లోని గణాంకాలను పరిశీలిస్తే టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంటుంది.

# ఉద్యోగులకు ఎల్అండ్‌టి ఉద్వాసన



**న్యూఢిల్లీ, నవంబరు 25:** ప్రపంచవ్యాప్తంగా కొన్ని కంపెనీలు మరోసారి లేఆఫ్‌లను ప్రకటిస్తుండగా, ఈ సారి భారతీయ కంపెనీల వంతు వచ్చేసింది. ఈ క్రమంలో దేశీయ ప్రముఖ టెక్ కంపెనీ ఉద్యోగుల తొలగింపు గురించి సడెన్ ప్రకటన విడుదల చేసింది. దేశంలోని ప్రముఖ ఇంజినీరింగ్, నిర్మాణసంస్థ ఎల్అండ్‌టి గ్రూప్‌లోని ఎల్అండ్‌టి టెక్నాలజీ దాదాపు 200 మంది ఉద్యోగులను తొలగించింది. తొలగించబడిన 200 మంది ఉద్యోగుల మధ్య, సీనియర్ స్థానాల్లో ఉన్న వారేనని వెల్లడైంది. కంపెనీ ఇటీవల ఉద్యోగుల పనితీరుపై సమీక్ష నిర్వహించింది. రోల్ ఓవర్‌లాప్‌ల సమస్యను పరిష్కరించే క్రమంలో తాజా చర్య వచ్చినట్లు తేలింది. వాస్తవానికి ఎల్అండ్‌టి గ్రూప్‌లో రెండు టెక్ విభాగాలు ఉన్నాయి. మొదటిది ఇంజినీరింగ్ విభాగానికి సాంకేతిక సేవలను అందించే ఎల్అండ్‌టి టెక్నాలజీ కంపెనీ. ఇది ఇంజినీరింగ్, తయారీ, లాజిస్టిక్స్ వంటి వివిధ రంగాలకు డిజైన్, సాంకేతిక సేవలను అందిస్తుంది. అలాగే కంపెనీలోని రెండవ భాగం ఎల్అండ్‌టి ఇన్ఫర్మేషన్ టెక్. కంపెనీ 2019లో మైండ్‌ట్రీ నిర్వహణను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించింది. ఆ తర్వాత 2022లో మొత్తంగా ఎల్‌టి మైండ్‌ట్రీగా మారింది. ఇందులో ఎల్అండ్‌టి టెక్నాలజీ లేఆఫ్ ప్రకటించింది. ఇప్పటికే ఐటి సర్వీసుల రంగం కుదేలవుతున్న తరుణంలో ఏ కంపెనీ ఎప్పుడే లేఆఫ్ ప్రకటిస్తుందో తాజా తరుణంలో ఎల్అండ్‌టి టెక్నాలజీ ప్రకటన భూకంపంలా వచ్చింది. ఎల్అండ్‌టి టెక్నాలజీ దాదాపు 24 వేల మంది ఉద్యోగులతో దాదాపు ఒకశాతం ఉద్యోగులను తొలగించింది. కస్టమర్లకు మెరుగైన నాణ్యమైన సేవలను అందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ప్రతినిధి తెలిపారు. జనవరిలో మరో రౌండ్ తొలగింపులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా కంపెనీ ప్లాంట్ ఇంజినీరింగ్, డిజిటల్ అండ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, ఏఐ, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వెహికల్స్ విభాగాల్లో దాదాపు 2500 మంది ఉద్యోగులను నియమించు కోనున్నట్లు వెల్లడైంది.

# అప్పుల్లో అగ్రగామి రిలయన్స్!



**న్యూఢిల్లీ, నవంబరు 25:** భారతదేశంలో అత్యంత సంపన్నుడు ఎవరంటే ముఖేష్ అంబానీ అని చెబుతారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ నడుపుతూ లక్షల కోట్లు ఆర్జిస్తున్న ఈయన, అప్పుల్లో కూడా అగ్రగామిగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఏస్ ఈక్విటీ డేటా ప్రకారం, ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏకంగా రూ.3.13 లక్షల కోట్లు అప్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎక్కువ అప్పుచేసిన కంపెనీల జాబితాలో రిలయన్స్ ప్రథమ స్థానంలో ఉన్నట్లు తెలిసింది. దేశంలోని పెద్ద విద్యుత్ రంగ కంపెనీలలో ఒకటైన 'నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్' రూ.2.20 లక్షల కోట్ల అప్పుతో ఈ జాబితాలో రెండవ స్థానంలో చేరింది. వొడాఫోన్ ఐడియా అప్పుల గురించి గత కొంతకాలంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే ఇది అప్పుడు రిలయన్స్ కంటే తక్కువని తెలుస్తోంది. ఈ కంపెనీ ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నప్పటికీ అప్పు మానరతం రూ.2.01 లక్షల కోట్లని తెలిసింది. భారతీ ఎయిర్‌టెల్ కూడా దేశంలో ఎక్కువ అప్పు తీసుకున్న కంపెనీలలో ఒకటిగా ఉంది. ఈ సంస్థ మొత్తం అప్పు రూ.1.65 లక్షల కోట్లని తెలుస్తోంది. దేశంలోని అతిపెద్ద చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ.1.40 లక్షల కోట్ల అప్పులను, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ రూ.1.29 లక్షల కోట్ల అప్పుతో ఈ జాబితాలో చేరారు. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ అప్పు రూ.1.26 లక్షల కోట్లు కాగా, దేశీయ దిగ్గజం టాటా మోటార్స్ అప్పుడు రూ.1.25 లక్షల కోట్ల వరకు ఉందని స్పష్టమవుతోంది. చంద్రయాన్ మిషన్‌లో కీలక పాత్ర పోషించిన లార్సెన్ అండ్ టూబ్రో సంస్థ మొత్తం అప్పు రూ.1.18లక్షల కోట్లు. లక్ష కోట్ల కంటే ఎక్కువ అప్పు చేసిన కంపెనీల జాబితాలో గ్రాసిమ్‌ఇండస్ట్రీస్ కూడా ఉంది. ఈ కంపెనీ ప్రస్తుత అప్పు రూ.1.01 లక్షల కోట్లు. అయితే ఎక్కువ అప్పుచేసిన కంపెనీల జాబితాలో అదానీ గ్రూప్ లేకపోవడం విశేషం.

# ఐపిఓతో మూడు రోజుల్లో 2.5 లక్షల కోట్లు




**ముంబై, నవంబరు 25:** ఈ వారం మొత్తం కూడా స్టాక్ మార్కెట్లో ఇనిషియల్‌పబ్లిక్ ఆఫరింగ్ సందడి కనిపించింది. ఏకంగా అయిదు ఐపిఓలు ఒకే తేదీన మార్కెట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. లక్షల కోట్ల రూపాయలను కొట్టగొట్టాయి. ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఐపిఓను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య ఆరుకు చేరుకుంది. టాటా టెక్నాలజీస్, గాంధార్ ఆయిల్ రిఫైనరీ, ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీ, ఫెడ్ బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎస్ఎంఇ సెగ్మెంట్‌లో రాకింగ్ డీల్స్ సర్క్యులర్ ఎకానమీ లిమిటెడ్, తమ పబ్లిక్ ఇష్యూలను జారీచేశాయి. అవన్నీ కూడా ఈ నెల 22వ తేదీన ఓపెన్ అయినవే. ఈ మూడు రోజుల వ్యవధిలో ఈ అయిదు ఐపిఓలు రాబట్టుకున్న ఇన్వెస్ట్‌మెంట్ విలువ, 2.5 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే. ఇదో రికార్డు. పబ్లిక్ ఇష్యూలను జారీచేయడం ద్వారా ఇంత భారీ మొత్తంలో పెట్టుబడులను సమీకరించిన మరో ఐపిఓలు ఈ మధ్యకాలంలో లేవు. రాకింగ్ డీల్స్ సర్క్యులర్‌ను పక్కనపెడితే మిగిలిన మూడు రెగ్యులర్ పబ్లిక్ ఇష్యూల్లో టాటా టెక్నాలజీస్ టాప్‌లో నిలిచింది. ఇష్యూ చేసిన వెల్యూ కంటే 69.43 రెట్లు ఎక్కువగా సబ్‌స్క్రిప్షన్‌ను సాధించింది సంస్థ. దీని విలువ 1.56 లక్షల కోట్ల రూపాయలు. 4.5 కోట్ల పబ్లిక్ ఇష్యూలను జారీ చేయగా 312 కోట్ల షేర్లకు బిడ్స్ దాఖలయ్యాయి. టాటా టెక్‌పై ప్రజల్లో ఉన్న బలమైన విశ్వాసం, 19 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఐపిఓను జారీచేయడం ద్వారా కారణాలుగా మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. టాటా టెక్నాలజీస్‌తో పోటీపడింది గాంధార్ ఆయిల్ రిఫైనరీ ఐపిఓ. ఇష్యూ చేసిన మొత్తం కంటే 64.07 రెట్లు అధికంగా సబ్‌స్క్రైబ్‌ను రికార్డు చేసింది. 2.12 కోట్ల షేర్లను జారీచేయగా, 136.1 కోట్లకు బిడ్డింగులు దాఖలయ్యాయి. వీటి విలువ 23వేల కోట్ల రూపాయలు. ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ మూడో స్థానంలో నిలిచింది. 1.44 కోట్ల షేర్లను ఈ సంస్థ జారీచేయగా, 67.28 కోట్ల షేర్లు బుక్ అయ్యాయి. వీటి విలువ 20,400 కోట్ల రూపాయలు. ఫెడ్ బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ 1,720 కోట్ల రూపాయల విలువ చేసే సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది.

# డిసెంబరులో బ్యాంకు హాలీడేస్ ఇవే..

**ముంబై, నవంబరు 25:** ప్రజల రోజువారీ కార్యకలాపాల్లో బ్యాంకులు ఓ భాగం అయ్యాయి. బ్యాంకులు, ఎటిఎంలను సందర్శించని వారు బహుశా ఎవరూ ఉండకపోవచ్చు. 95శాతం మంది ప్రజలు ఏదో ఒక సందర్భంలో బ్యాంకులు, ఎటిఎం సేవలను వినియోగించుకుని ఉంటారంటూ కొన్ని సర్వేలు స్పష్టం చేస్తోన్నాయి. డిసెంబరు నెల మొత్తానికీ దేశవ్యాప్తంగా బ్యాంకుల సెలవు రోజులను పొందు పరిచిన కంప్లీట్ లిస్ట్‌ను విడుదల చేసింది. సాధారణంగా మూడు కేటగిరీల్లో బ్యాంకుల హాలీడేలను ప్రకటిస్తుంటుంది రిజర్వ్ బ్యాంకు. నెగోషియేబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్, రెండు నెగోషియేబుల్ ఇన్‌స్ట్రు మెంట్స్ యాక్ట్ అండ్ రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ హాలీడే, మూడు బ్యాంకులు క్లోసింగ్ ఆఫ్ అకౌంట్స్. ఈ మూడింట్లో మొదటి కేటగిరీ కిందసాధారణ సెలవులు వర్తింపచేస్తుంటుంది. నెగోషియేబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ కింద డిసెంబర్ నెల మొత్తంగా ఏడు సెవలు ఉంటాయి బ్యాంకులకు. ఇవి పోను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో అక్కడి నరపజల సంప్రదాయాలు, పండుగలు, తిథులను అనుసరించి జారీచేసే సెలవులు అదనం. రెండు, నాలుగో శనివారాలు, ఆదివారాల్లో బ్యాంకులకు యధాతథంగా సెలవులు అమల్లో ఉంటాయి. ఆదివారం కూడా పనిచేసే శాఖా కార్యాలయాలకు మినహాయింపు ఉంటుంది. రాష్ట్రాలు, పండుగలు, తిథుల వారీగా రిజర్వ్ బ్యాంకు విడుదల చేసిన జాబితా ప్రకారం, డిసెంబర్‌లో మొత్తంగా 18 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. డిసెంబరు 1వ తేదీన రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్‌లల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. 3వ తేదీన ఆదివారం, 4వ తేదీన ఫీస్ట్ ఆఫ్ సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ వేడుకల సందర్భంగా గోవాలో బ్యాంకులకుహాలిడే, 9.10 తేదీల్లో శని, ఆదివారాలు సెలవు ఉంటుంది. డిసెంబరు 12న మేఘాలయాలు, 13, 14 తేదీల్లో లోసంగ్/నమ్సంగ్ పురస్కరించుకుని సిక్కింలో బ్యాంకులు పనిచేయవు. 17వ తేదీన ఆదివారం సెలవు ఉంటుంది. 18వ తేదీన యు సోసాథమ్ వర్థంతి సందర్భంగా మేఘాలయాలో బ్యాంకులకు సెలవు ప్రకటించారు. లిబరేషన్‌డే సందర్భంగా 19న గోవాలో బ్యాంకులకు సెలవు ఉంటుంది. డిసెంబరు 23వ తేదీన నాలుగో శనివారం, 24వ తేదీన ఆదివారం, 25వ తేదీన క్రిస్మస్‌వల్ల దేశవాప్తంగా బ్యాంకులు మూతపడతాయి. క్రిస్మస్ వేడుకల కొనసాగింపుగా 26న మిజోరం, నాగాలాండ్, మేఘాలయాల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. 27వ తేదీన నాగాలాండ్‌లో బ్యాంకులకు హాలీడే. 30న మేఘాలయాల్లో బ్యాంకులు మూతపడతాయి. 31వతేదీన ఆదివారం సెలవు.


# వాణిజ్యం

## సరికొత్త గరిష్టాలకు విమాన ప్రయాణాలు



**న్యూఢిల్లీ, నవంబరు 25:** దేశీయంగా విమాన ప్రయాణాలు చేసే వారి సంఖ్య సరికొత్త గరిష్టానికి చేరింది. గతంలో ఎన్నడూ లేనంతగా గురువారం రోజున దేశీయంగా 4,63,417 మంది విమానంలో ప్రయాణించారు. ఈ విషయాన్ని కేంద్ర విమానయాన శాఖ తన 'ఎక్స్' ఖాతా ద్వారా పంచుకుంది. ఈ యేడాది నవంబరులో వీరి సంఖ్య నాలుగు రెట్లు పెరిగిందని పేర్కొంది. 'కొవిడ్ తర్వాత దేశీయ విమాన రంగం తిరిగి పుంజు కోవడం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. సానుకూల వైఖరి, ప్రగతిశీల విధానాలు, ప్రయాణికుల్లో పెరిగి విశ్వాసం వంటివి దేశీయవిమాన సర్వీసులను ఇలా రికార్డు స్థాయి చేరేందుకు సహకరించాయి' అని విమానయానశాఖ ట్వీట్ చేసింది. ఈ విషయంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా 'ఎక్స్' వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఇదిలాఉండగా, ఈయేడాది నవంబరులో ఇప్పటివరకు 5,998 విమాన సర్వీసుల ద్వారా 4,63,417 వంది ప్రయాణించారు. అయితే ముఖ్యంగా నవంబరు 18, 19, 20వ తేదీల్లో ఎక్కువ సంఖ్యలో ప్రయాణిం చారని విమాన యాన శాఖ వెల్లడించింది.

## పేటిఎంను దెబ్బకొట్టిన వారెన్ బఫెట్



**ముంబై, నవంబరు 25:** ప్రముఖ డిజిటల్ పేమెంట్, ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ వన్97 కమ్యూనికేషన్స్‌కు చెందిన పేటిఎం షేర్ల ధరలు ధమాల్ అయ్యాయి. ఒక్కరోజే గరిష్టంగా రూ.43లను కోల్పోయింది. దీనికి కారణం లేకపోలేదు. ప్రఖ్యాత పారిశ్రామికవేత్త వారెన్ బఫెటన ఈ కంపెనీలో ఉన్న తన షేర్లను అమ్ముకోవడమే. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో బల్క్ డీల్ కింద 1.56 కోట్ల షేర్లను అమ్ముకున్నారాయన. దీని విలువ 1,370 కోట్ల రూపాయలు. ఎన్ఎస్ఇలో పేటిఎం షేర్ ధర రూ.877 వద్ద ఉన్నపునడు వాటిని విక్రయించారు. దీని ఫలితం-పేటిఎం షేర్ల ట్రేడింగ్‌ను ప్రభావితం చేసింది. వాటి మార్కెట్ విలువను దెబ్బ కొట్టింది. పేటిఎం పబ్లిక్ ఇష్యూ వచ్చిన సమయంలో వారెన్ బఫెట్‌కు చెందిన కంపెనీ బెర్క్ షైర్ హాథ్‌వే ఈ షేర్లను కొనుగోలు చేసింది. అప్పట్లో ఒక్కో షేర్ విలువ కటాఫ్ ప్రైస్ 2.150 రూపాయలు. స్టాక్ ఎక్ఛేంజీలో లిస్టింగ్ సమయంలో భారీగా నష్టాలను పంచింది పేటీఎం. ఒక్కరోజు కూడా కటాఫ్ మార్క్‌ను అందుకోలేదు. ఒకదశలో కనిష్టంగా రూ.438.35 పైసలకు దిగజారింది. ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ గరిష్టంగా రూ.998.30 పైసలకు చేరింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.